

వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

శనివారం 25, మే 2024 16 పేజీలు


# మహిళలు ఆర్థిక ప్రగతి సాధించాలి

**- జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ భాషా**



*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :* మహిళలు ఆర్థిక ప్రగతి సాధించాలన్నదే ప్రభుత్వ ధ్యేయమని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ భాషా అన్నారు. శుక్రవారం జనగామ మండలం పెంబర్తి గ్రామంలోని మహిళా మండల భవనంలో స్కూల్‌యూనిఫామ్

9 పేజీలో

# గెలుపే లక్ష్యంగా..

2 లో..






- హోరెత్తిన ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం
- అభ్యర్థుల గెలుపు కోసం రంగంలోకి కీలక నేతలు
- పక్కా ప్రణాళికతో దూసుకెళ్తున్న ప్రధాన పార్టీలు
- వాయిస్ ఫోన్‌కాల్స్‌తో ఓట్లడుగుతున్న అభ్యర్థులు
- సిట్టింగ్ స్థానం నిలబెట్టుకోవాలని చూస్తున్న బీఆర్ఎస్
- బోణీ కొట్టేందుకు బీజేపీ వ్యూహం
- 'హస్త'గతం కోసం కాంగ్రెస్ ప్రయత్నం
- నేటితో ప్రచారానికి తెర
- పట్టభద్రుల్లో పట్టు దక్కేదెవరికో ?

*వరంగల్ ప్రతినిధి, ప్రభాతవార్త :* పోటాపోటీ ప్రచారంతో ఎమ్మెల్సీ ఎన్నిక హీటెక్కింది. మరో మూడు రోజుల్లోనే ఎన్నికల పోలింగ్ ఉండడంతో అభ్యర్థుల తరుఫున కీలకనేతలు రంగంలోకి దిగారు. శనివారం సాయంత్రం ప్రచారం ముగియనుంది. ఈ ఎన్నికలో మొత్తం 52 మంది అభ్యర్థులు బరిలో ఉండగా, బీఆర్ఎస్ నుంచి ఏనుగుల రాకేష్‌రెడ్డి, కాంగ్రెస్ తరఫున తీన్మార్ మల్లన్న, బీజేపీ నుంచి గుజ్జుల ప్రేమేందర్‌రెడ్డి పోటీ చేస్తున్నారు. అభ్యర్థులతో పాటు వారి తరుఫున కీలకనేతలు చివరి రోజుల్లో ఉమ్మడి జిల్లాలో ప్రచారం ఉధృతం ప్రచారం చేశారు. మార్నింగ్ వాక్‌లు, సోషల్ మీడియాతో వాట్సప్ గ్రూపుల ద్వారా ప్రచా రాన్ని ముమ్మరం చేశారు. మరోవైపు తెరవెనక తమ బలం, బలగాన్ని ఉప యోగించి పట్టభద్రుల ఓట్లు సాధించేందుకు ప్రయ త్నాలు మొదలు పెట్టారు. ఉద్యోగ నోటిఫికేషన్లు, బదిలీలు, పదోన్న తులు వంటి అంశాలతో పాటు ప్రధానంగా బలమైన గొంతుకగా శాసన మండలిలో వాణి వినిపిస్తామని ప్రచారాన్ని అభ్యర్థులు కొనసాగించారు.

**రికార్డెడ్ వాయిస్‌తో..**

కొందరు అభ్యర్థులు పట్టభద్రులను ప్రసన్న చేసుకునేందుకు రికార్డెడ్ వాయిస్‌తో కూడిన ఫోన్‌కాల్స్ చేస్తూ తమకు ఓటు వేయాలని ఓటర్లను అభ్యర్థిస్తున్నారు. ఓటర్లకు రోజూ ఐదు నుంచి పది కాల్స్ చేసేలా ఏర్పాట్లు చేశారు. మరికొందరు తమ పార్టీ అభ్యర్థుల తరఫున పట్టభద్రులు ఓటర్లకు

# గత ప్రభుత్వంలో గొలుసుకట్టు చెరువులు ధ్వంసం



వివరాలు 2 లో..

- నేడు కాంగ్రెస్ ప్రభుత్వంలో సైతం అదే దుస్థితి
- దీనికి కారకులెవరు
- ఓరుగల్లులో విధ్వంసం
- రావుల రాజ్యం ఆశాలపల్లి అడ్డాగా రేగడి మట్టి రాశులే రాశులు
- సంగెం చెరువులు క్లీన్ స్వీప్

*ప్రభాతవార్తప్రతినిధి-వరంగల్ / హన్మకొండ / సంగెం:* తెలంగాణ రాష్ట్రంలో నాటి గులాభి ప్రభుత్వ హయాంలో గులాబి లీడర్లు గొలుసుకట్టు చెరువులను, గుట్టలను, ప్రభుత్వ దేవాదాయ శాఖ అసైన్డ్‌భూములను గుటుక్కున మింగేసిన సంఘటనలు ఓరుగల్లు జిల్లాలో కోకొల్లలు. సహజ వనరులైన ప్రభుత్వ గుట్టలను సైతం వదలని గులాభి గనులు రాష్ట్రంలో మార్పు వచ్చాక హస్తం పార్టీ అధికారంలో ఉన్నప్పటికి నాడు రావులదే రాజ్యం, నేడు సైతం వారిదే గ్రామాల్లో ఆజమాయిషి నడుస్తుందనే విమర్శలు బాహాటంగా వినిపిస్తున్నాయి. ప్రభుత్వ నిబంధనల ప్రకారం రెవిన్యూ, మైనింగ్ అనుమతులు తప్పనిసరిగా ఉన్నప్పటికి రాజకీయ అండదండలతో గ్రామాల్లో మట్టిమాఫియా గ్యాంగ్ స్టార్స్ గత పది సంవత్సరాలుగా కాకతీయుల నిర్మించిన గొలుసుకట్టు చెరువులను విద్వంసం చేశారు. నాటి ఎమ్మెల్యేల అండదండలతో మండల లీడర్లు,గ్రామ లీడర్లు తలాయింత పలారం పంచుకున్నట్లు ముడుపులను తీసుకొని అటు పోలీసు, రెవిన్యూ మైనింగ్ అధికారులు సైతం భారీ మొత్తంలో మట్టి మాఫియా, ఇసుక మాఫియా నుండి ముడుపులు తీసుకొని నిమ్మకు నీరెత్తినట్లు ఉన్నరన్న విమర్శలు లేకపోలేదు. తాజాగా వరంగల్ జిల్లాలోని సంగెం

# అక్రమంగా తరలుతున్న గ్రానైట్



8 లో..

*మరిపెడ, ప్రభాతవార్త :* లారీలల్లో గ్రానైట్‌ను అక్రమంగా తరలిస్తూ వ్యాపారస్థులు అక్రమ గ్రానైట్




# గెలుపే లక్ష్యంగా..

**మొదటి పేజీ తరువాయి :**

ఓటర్లకు స్వయంగా ఫోన్ చేసి మరీ ఓట్లు వేయాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

**సిట్టింగ్ సీటు కోసం..**

పట్టభద్రుల నియోజకవర్గం ఏర్పాటైనప్పటి నుంచి వరుసగా గెలుస్తూ వచ్చిన బీఆర్ఎస్ ఈ ఎన్నికలోనూ సీటును నిలబెట్టుకునేందుకు తీవ్రంగా ప్రయత్నిస్తోంది. పార్టీ అభ్యర్థి రాకేష్‌రెడ్డి గెలుపు కోసం పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ రంగంలోకి దిగారు. ఉమ్మడి వరంగల్ జిల్లాకు చెందిన




పార్టీ నేతలందరికీ ఇప్పటికే రాకేష్‌రెడ్డి విజయం కోసం పనిచేయాలని సూచించిన కేటీఆర్, ప్రచార పర్వంలోకి తానే స్వయంగా దిగారు. రెండు రోజుల క్రితం ఉమ్మడి వరంగల్ జిల్లాలో సుడిగాలి పర్యటన చేసి నియోజకవర్గ స్థాయి మీటింగ్‌లు నిర్వహించి బీఆర్ఎస్ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. దీంతో పాటు గురువారం మాజీ మంత్రి హరిష్‌రావు కూడా ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. విద్యావంతులు, మేధా వులు, ఉపాధ్యాయ, ఉద్యోగులు బీఆర్ఎస్‌తో కలిసిరావాలని విజ్ఞప్తి చేశారు. అలాగే



జిల్లాకు చెందిన ఉన్నత విద్యావంతుడు రాకేష్‌రెడ్డి గెలిస్తే ప్రశ్నించే ప్రతిపక్షంగా తాము పనిచేస్తామని మాజీ మంత్రి దయాకర్‌రావుతో పాటు సీనియర్ నేతలు పిలుపునిచ్చారు.

**ప్రత్యేక కార్యచరణతో రంగంలోకి బీజేపీ..**

పట్టభద్రుల ఎమ్మెల్సీ సీటును గెలవాలనే లక్ష్యంతో బీజేపీ అధినాయకత్వం ప్రచార పర్వంలోకి దిగారు. బీజేపీ అభ్యర్థి గుజ్జుల ప్రేమేందర్‌రెడ్డి గెలుపునకు ప్రత్యేక వ్యూహం అమలు చేస్తున్నారు. రాష్ట్రంలో బీజేపీ బలపడిందని, పట్టుభద్రుల ఎమ్మెల్సీని గెలిపిస్తే శాసనసభలో ప్రశ్నించే



గొంతుక అవుతామని పిలుపునిస్తున్నారు. శుక్రవారం మాజీ మంత్రి ఈటల రాజేందర్, రాజ్యసభ సభ్యుడు డాక్టర్ కె.లక్ష్మణ్ జిల్లాలో విస్తృత ప్రచారం చేశారు. నిరుద్యోగులంతా ప్రధాని మోదీ వైపే ఉన్నారు. కాబట్టీ పట్టుభద్రుల



ఎన్నికల్లో తమ అభ్యర్థి ప్రేమేందర్‌రెడ్డి గెలుపు ఖాయమనే ధీమాతో ఉన్నారు.



**గెలుపు ధీమాలో కాంగ్రెస్..**

పట్టభద్రుల ఎన్నికల స్థానం నుంచి 2021 ఎన్నికలో స్వతంత్ర అభ్యర్థిగా పోటీచేసి గట్టిపోటీ ఇచ్చిన తీన్మార్ మల్లన్న ఈ దఫా కాంగ్రెస్ అభ్యర్థిగా బరిలో నిలిచారు. అతడిని గెలిపించేందుకు కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, కీలక నేతలు ప్రచారం సాగించారు. అసెంబ్లీ ఎన్నికలో గెలిచి మంచి ఊపు మీద ఉన్న కాంగ్రెస్ ఎమ్మెల్సీ సీటు కూడా దక్కించుకునేందుకు వ్యూహాలు రచిస్తున్నారు. మొత్తానికి ప్రచారం జోరుగా సాగుతున్న ఈ ఎన్నికల్లో పట్టభద్రులు ఎవరివైపు మొగ్గుచూపుతారో తేలాలంటే కొద్ది రోజులు ఆగాల్సిందే.

# నాటి గులాభి ప్రభుత్వంలో గొలుసుకట్టు చెరువులు ధ్వంసం

**మొదటి పేజీ తరువాయి :**

మండలంలో ఉన్న సుమారు 15 గొలుసు కట్టు చెరువులను సహజంగా లభించే రేగడి మట్టిని కాజేసి విద్వంసం చేశారు. సంగెం మండలం తీగరాజుపల్లి అడ్డాగా ఎస్సారెస్పీ కెనాల్ మొరంను సైతం వదలకుండా ప్రైవేటు వ్యక్తుల భూముల్లో సైతం మట్టితవ్వకాలు జరిపి గ్రామాలలో విద్వంసం చేశారు. సంగెం మండలానికి చెందిన అగ్రవర్ణాల వారు నాటి మాజీ ఎమ్మెల్యే, శాడో ఎమ్మెల్యేగా పిలువబడిన సంగెం మండల బిఆర్ఎస్ నేత అండదండలతో సంగెం మండలం ఆశాలపల్లికి చెందిన బావులు, చెరువులను గంప గుత్తగా విద్వంసం చేసి గ్రామ, మండల జిల్లా స్థాయి లీడర్లకు ముడుపులు చెల్లించి కోట్లు కొల్లగొట్టారు. తాజాగా అదే రావులు, ఒక దళిత దొరగా పేరున్న మట్టి మాఫియా వ్యక్తులు మళ్లి అనుమతులు



పొందామని పరకాల నియోజక వర్గమే కాకుండా వర్దన్నపేట నర్సంపేట, నియోజకవర్గాల్లో గ్రామాల్లోని గొలుసు కట్టు చెరువులకు ప్రభుత్వానికి పన్ను చెల్లించి అనుమతులు పొందా మని పదుల సంఖ్యలో లారీలను టిప్పర్లను రాత్రిబగళ్లు, జేసీబీ ప్రొక్లేయిన్స్‌తో అనుమతి పొందిన దానికంటే పదింతలు మట్టిని తవ్వుతూ రాత్రి బగళ్లు సంగెం మండలం ఆశాలపల్లిని అడ్డాగా చేసుకొని రాశులుగా నిల్వచేస్తున్నప్పటికి రెవిన్యూ అధికారులు, పోలీస్



అధికారులు, మైనింగ్ అధికారులు చూసి చూడనట్లు వ్యవహరించడం పట్ల ఓరుగల్లు జిల్లాలో విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇటుకబట్టీల యజమానులకు అక్రమంగా మట్టిని తరలిస్తూ రైతులు పంట చేళ్లలో పోసుకోవాల్సిన నల్లరేగడి మట్టిని విచ్చలవిడిగా అమ్మకాలు చేస్తూ మట్టిమాపియా కోట్లు గడిస్తున్నారు. గృహంలో రైతులు పంట పొలాల్లో సహజంగా లభించే నల్ల రేగడి మట్టిని ఎరువుగా ఉపయోగించి అధిక దిగుబడి పొందేవారు. పల్లెలు పచ్చని పంట పొలాలతో ఆహ్లాదంగా ఉండేవి. కానీ గ్రామాల్లో చొరబడ్డ ఈ మట్టిమాఫియా వలన రోజు తిరుగుతున్న టిప్పర్లతో సెంటర్లలో రోడ్లపై యాక్సిడెంట్లు రోడ్ల విద్వంసంతో పాటు గ్రామ ఊర చెరువుల మట్టిని కాజేస్తూ బొందలు తీయడంతో అట్టి బొందలలో వేసవిలో ఈతకు వెళ్లి అనేక మంది పిల్లలు మృత్యువాత పడ్డారు. అంతేగాకుండా గ్రామాల్లో ఉన్న పశువులు, పాడిగేదెలు నీరు త్రాగడానికి వెళ్లి ఇటీవలనే గావిచర్ల, తీగరాజుపల్లి తదితర గ్రామాలలో అన్నదాతలకు సంబందించిన పాడిగేదెలు పశువులు మృత్యువాత పడ్డాయి. ఇప్పటికైనా అనుమతులు లేకుండా ప్రభుత్వానికి పరిమితంగా రుసుము చెల్లించి అపరిమితంగా మట్టిని తవ్వి కోట్లు గడిస్తున్న మట్టిమాఫియాపై చర్యలు తీసుకోవాలని ఓరుగల్లు ప్రజలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు.

# రైతులు సకాలంలో నాణ్యమైన విత్తనాలను సమకూర్చుకోవాలి

గ్రామ భారతి జిల్లా అధ్యక్షులు గాలిపెల్లి నాగేశ్వర్

*రామడుగు ప్రభాతవార్త:*



మండలంలోని అన్ని గ్రామాల ఎఫ్‌పిఒ సన్నకారు చిన్న కారు రైతులు వానాకాలంలో వేసే పంటలకు నాణ్యమైన విత్తనాలను ముందస్తుగానే సమకూర్చుకోవాలని అందుకోసం దానికి కావాల్సినటువంటి ఏర్పాట్లను రైతు ఉత్పత్తిదారుల సంఘం (ఎఫ్‌టిఒ) చేస్తుందనిగ్రామ భారతి జిల్లా అద్యక్షులు గాలిపెల్లి నాగేశ్వర్‌రావు తెలిపారు. ప్రతి గ్రామంలోని వారికి కావల్సి నటువంటి విత్తనాల రకాలను ఉత్పత్తిదారుల సంఘం కార్యాలయంలో తెలియజేస్తే రైతులకు అందుబాటులో ఉంచవచ్చని అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని తిరుమలాపూర్ రైతు ఉత్పత్తిదారుల సంఘం (ఎఫ్‌పిఒ) ఫార్మర్స్ ప్రోడ్యూసర్ ఆర్గనైజేషన్ నిర్వహించిన రైతుల సమావేశంలో ముఖ్య అథితిగా పాల్గొన్నారు. రామడుగు తిరుమలాపూర్ ఫార్మర్స్ ప్రోడ్యూసర్స్ ఆర్గనైజేషన్‌లో సభ్యత్వాన్ని ప్రతి గ్రామంలో పెంచాలని తద్వారా రైతే వ్యవసాయ పారిశ్రామిక వేత్త అవ్వడానికి అవకాశం ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో తిరుమలాపూర్ ఎస్‌పిఒ నామినేటెడ్ డైరెక్టర్లు రవీందర్ రెడ్డి, కిషన్‌చంద్ర, శ్రీనివాస్, గంగాధర్, మహేందర్, అనిల్‌కుమార్, రాజ మల్లయ్య, సిఎస్‌పి ప్రతినిధులు సత్యపాల్, రమేష్, సీఈఒ రాజు, కృషి విజ్ఞాన కేంద్రం ప్రతినిధి వనిత తదితరులు పాల్గొన్నారు.

# రెండు మేకల పిల్లలను ఎత్తుకెళ్లడానికి ప్రయత్నించిన గుర్తు తెలియని దుండగులు

*తంగళ్ళపల్లి, ప్రభాతవార్త.*

తంగళ్ళపల్లి మండలం దేశాయ్‌పల్లెలో గుర్తు తెలియని దుండగులు రెండు మేకల పిల్లలను ఎత్తుకెళ్లడానికి ప్రయత్నం చేశారని మేకల కాపరి బత్తుల ఆంజనేయులు తెలిపారు. బాధితుడు తెలిపిన వివరాల ప్రకారం గురువారం అర్ధరాత్రి సుమారు 12గంటల సమయంలో ఇద్దరు గుర్తు తెలియని వ్యక్తులు తమకు సంబంధించిన మేకల దొడ్లోకి ప్రవేశించచి రెండింటిని ఎత్తుకెళ్లడానికి ప్రయత్నం చేయగా, మేకలు అరవడంతో తాము నిద్ర లేచి దొంగ దొంగ అని అరవడంతో దుండగులు ఒక మేకను విడిచి, ఒక మేకను పట్టుకొని వెళ్లారని తెలిపాడు. మేకల దొడ్డిలో ఉన్న మేకలను ఎత్తుకెళ్లిన దొంగలను పోలీసులు గుర్తించి చట్ట రిత్యా చర్యలు తీసుకోవాలని బాధితులు కోరారు.

# బిఎస్పీ నియోజకవర్గ ఇంచార్జీగా ఆరెపల్లి వినోద్

**రామడుగు ప్రభాతవార్త:** బిఎస్పీ చొప్పదండి నియోజకవర్గ ఇంచార్జీగా మండలంలోని వెదిర గ్రామానికి చెందిన ఆరెపల్లి వినోద్ కుమార్‌ను బిఎస్పీ కరీంనగర్ జిల్లా అద్యక్షులు దొడ్డెశ్రీనివాస్ నియమిస్తూ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా ఆరెపల్లి వినోద్‌కుమార్ మాట్లాడుతూ బిఎస్పీ పార్టీ బలోపేతం కోసం కృషి చేస్తానని రానున్న రోజుల్లో నియోజకవర్గంలోని అన్ని గ్రామాలు పర్యటించి ప్రజా సమస్యలను తెలుసుకుని ప్రజలకు అందుబాటులో ఉంటానని తెలిపారు.



# గుండెపోటుతో ఎక్సైజ్‌కానిస్టేబుల్ మృతి

*మంథని - ప్రభాతవార్త*

మంథని ఎక్సైజ్ కార్యాలయంలో కానిస్టేబుల్‌గా విదులు నిర్వహిస్తున్న జంగ సతీష్ (38) గురువారం రాత్రి గుండెపోటుతో మృతిచెందాడు. ఉదయం విదులు నిర్వహించుకుని ఇంటికి చేరుకున్న కానిస్టేబుల్ ఒక్కసారిగి గుండెనొప్పితో కుప్ప కూలిపోయాడు. అసుపత్రికి తరలించే లోపు మృతి చెందాడు. సతీష్‌కు బార్య ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. సతీష్ మృతిపట్ల ఎక్సైజ్ సిఐ, ఎస్సైలతో పాటు సిబ్బంది సంతాపం వ్యక్తం చేశారు.

# మహిళపై దాడిపట్ల పోలీసులకు ఫిర్యాదు

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ : అకారణంగా తనపై దాడిచేసి కొట్టడమే కాకుండా కులబహిష్కరణ చేస్తామని, తన కొడుకును చంపుతామని బెదిరించడంపట్ల ఓ మహిళ జనగామ పోలీసులను ఆశ్రయించిన సంఘటన శుక్రవారం సాయంత్రం జరిగింది. సంఘటనకు సంబంధించి పోలీసులకు బాధితురాలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు వివరాలు ఇలా ఉన్నాయి... జనగామ పట్టణం సంజయ్‌నగర్‌కు చెందిన ఉల్లెంగుల లలిత మాట్లాడుతూ తన భర్త ప్రభాకర్ రజక కుల పరపతి సంఘం పెద్దమనిషిగా లావాదేవీలు చూసేవాడని, అందులో కొంత ఆర్థిక ఇబ్బందులు రాగా అందులోని కొందరు తమ కులస్తులు తన భర్తను ఇబ్బందులకు గురిచేయగా మనస్తాపంతో ఈనెల 19వ తేదీన మా ఇంట్లోనే ఉరివేసుకొని మృతిచెందాడని తెలిపారు. కాగా, మూడవ రోజు కులస్తులు భోజనానికి వచ్చి అకారణంగా గొడవచేసి మహిళ అని కూడా చూడకుండా తనపై దాడిచేసి కొట్టారని, ఆ గొడవలో ఉల్లెంగుల సందీప్‌కు



చెందిన మూడు తులాల గొలుసు పోయిందని ఆరోపిస్తూ ఈనెల 23వ తేదీ(గురువారం) రోజుల కులపంచాయతీ పెట్టి గొలుసు, డబ్బులు ఇవ్వాలని లేనియెడల కులబహిష్కరణ చేస్తామని, అదేవిధంగా తన కొడుకును ఉల్లెంగుల నర్సింహులు చంపుతానని బెదిరించారని ఆరోపిస్తూ జనగామ పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.

## కుటుంబ కలహాలతో మహిళా ఆత్మహత్య

చిట్యాల, మే 24, ప్రభాతవార్త

కుటుంబ కలహాలతో మానసిక వేదనకు గురై బండి మమత అనే వివాహిత క్రిమి సంహారక మందు తాగి ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన మండలంలోని బావుసింగ్ పల్లి లో శుక్రవారం జరిగింది. ఎస్సై శ్రావణ్ కుమార్ తెలిపిన ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి గ్రామానికి చెందిన మమతకు గత పదేళ్ల క్రితం బావుసింగ్ పల్లి గ్రామానికి చెందిన బండిగ రాజ్ కుమార్ కు వివాహం జరిగింది. వారి దాంపత్య జీవితానికి కుమారుడు, కుమార్తె ఉన్నారు. గత కొంతకాలంగా వారి మధ్య తరచూ గొడవలు జరుగుతూ ఉండేవని తెలిపారు. గతంలో పలుమార్లు పంచాయితీ నిర్వహించినప్పటికి అతనిలో మార్పు రాలేదని, ఈ క్రమంలో శుక్రవారం జరిగిన గొడవకు మానసిక వేదనకు గురైన మమత ఇంట్లో ఉన్న పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడినట్లు చెప్పారు. చికిత్స నిమిత్తం తరలిస్తుండగా మృతి చెందినట్లు చెప్పారు. మృతురాలు తల్లి లలిత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి శవాన్ని పోస్టుమార్టం నిర్వహించినట్లు ఎస్సై శ్రావణ్ కుమార్ తెలిపారు.

## మనస్తాపంతో యువకుడి ఆత్మహత్య

గూడూరు, మే 24, ప్రభాతవార్త

మండలంలోని మచ్చర్ల శివారు కొమురంభీంనగర్ ప్రాంతంలో వరంగల్ జిల్లా ఖానాపురం మండలంలోని నాజీతండాకు చెందిన బాదావత్ నవీన్ (25) అనే యువకుడు పురుగులమందు తాగి ఆత్మహత్య చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. ప్రేమ విఫలమై మనస్తాపానికి గురైన నవీన్ కొవరంభీం సమీపంలోని అటవీ ప్రాంతానికి చేరుకొని పురుగుల మందు తాగి ఆ వీడియోలు అప్‌లోడ్ చేసాడని, ఆ



వీడియోలను చూసిన యువకుడి బావ సుమన్ వెంటనే ఆ ప్రాంతానికి వెళ్లి నవీన్‌కు చికిత్సకై ఎంజీఎంకు తరలిస్తుండగానే మార్గమధ్యంలో మృతి చెందాడని, కుటుంబ సభ్యులు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేయడం

# ప్రియుడి ఇంటి ముందు ప్రియురాలి నిరసన

**ప్రియుడి ఇంటి ముందు ప్రియురాలి నిరసన**

**- వెలుగులోకి టెక్స్టైల్ షాప్ యజమాని కుమారుడు బాగోతం**

**- పెళ్లి చేసుకునేవరకు కదిలేది లేదంటూ ప్రియుడు ఇంటి ముందే తిష్ట వేసుకుని కూర్చున్న ప్రియురాలు**

వరంగల్ కలెక్టరేట్, మే 24, ప్రభాతవార్త :

తనను ప్రేమించి మోసం చేశాడంటూ ప్రియుడు ఇంటిముందు ప్రియురాలు నిరసన తెలిపింది. వరంగల్ నగరంలోని పట్టణ బజార్‌లో ఓ టెక్స్టైల్ షాప్ యజమాని కుమారుడు బాగోతం తెలుగులోకి వచ్చింది. తనను పెళ్లి చేసుకుంటానని నమ్మించి మోసం చేశారంటూ మహిళ శుక్రవారం ప్రియుడు ఇంటిముందు తిష్ట వేసుకుని కూర్చుంది. వివరాల్లోకి వెళ్తగా వరంగల్ నగరానికి చెందిన బట్టల బజార్‌లోని టెక్స్టైల్ షాప్ యజమాని కుమారుడు పుల్లూరి గోవిందరాజ్ కొడకండ్లకు చెందిన నర్లాపురం ఉమా అను మహిళను మూడు సంవత్సరాల నుంచి ఆమెతో కలిసి సహజీవనం చేసి పెళ్లి చేసుకుంటానని నమ్మించి మోసం చేశాడని మహిళా ఆవేదన వ్యక్తం చేసింది. ఈ మూడు సంవత్సరాల కాలంలో రెండు సార్లు అబార్షన్ కూడా చేయించాడని తెలిపింది. అయినా కూడా ఇంతవరకు పెళ్లి చేసుకోలేదని ఎప్పుడు అడిగినా మాటా దాట వేస్తూ ఏదో ఒక సాకుతో తప్పించుకుంటూ వస్తుండగా గతంలో పోలీస్ స్టేషన్లో కూడా ఫిర్యాదు చేశానని, అప్పుడు కూడా పోలీసు వారి ముందు కలిసి ఉంటానని చెప్పాడని, ఆ రోజు నుండి ఇప్పటి వరకు కూడా ఏనాడు ఫోన్ చేసిన సరిగ్గా మాట్లాడకపోవడం తప్పించుకుని తిరగడం లాంటివి చేస్తూ వస్తున్నాడని మహిళా ఆరోపించింది. ఫోన్ చేసిన స్పందించకపోవడంతో నిన్న రాత్రి నుంచి మహిళా, ప్రియుడు ఇంటి ముందు రాగా గోవిందరాజు కుటుంబ సభ్యులు ఇంటికి తాళం వేసుకొని బయటికి రాయించారు. తనకు న్యాయం జరిగే వరకూ ఇంటి ముందు నుండి కదిలేది లేదంటూ...మహిళా ప్రియుడి ఇంటిముందు బైఠాయించి తిష్ట వేసుకుని కూర్చుంది. మీడియా సమక్షంలో మహిళ ఆవేదన వ్యక్తం చేస్తూ తనకు న్యాయం చేయాలని వేడుకుంది.

# ఆటవిడుపుతో అనంత లోకాలకు

**-ట్రాక్టర్ కిందపడి బాలిక మృతి**

**-శోకసముద్రంలో కుటుంబ సభ్యులు**

చిట్యాల, మే 24, ప్రభాతవార్త

ఆటవిడుపు బాలిక ప్రాణాన్ని బలితీసుకుంది. ట్రాక్టర్ ఫ్లవ్ కిందపడి రియాన్వి (4) అనే బాలిక మృతి చెందిన సంఘటన మండలంలోని గిద్ద ముత్తారం తండలో శుక్రవారం జరిగింది. హృదయ విదారకమైన సంఘటన వివరాలు ఇలా ఉన్నాయి. గిద్దె ముత్తారం తండాకు చెందిన సీలోతు రాధిక, రాజు నాయక్ దంపతులకు ఏకైక కుమార్తె రియాన్వి(4) అనే బాలిక ఉంది. శుక్రవారం మధ్యాహ్నం ఆటవిడుపు కోసం వెళ్లిన రియాన్వి ట్రాక్టర్ ఫ్లవ్ పైకి ఎక్కి కూర్చుంది. అదే గ్రామానికి చెందిన ఓ అబ్బాయి ట్రాక్టర్ ను స్టార్ట్ చేశాడు. ప్రమాదవశాత్తు ట్రాక్టర్ కదలడంతో బాలిక రియాన్వి ఫ్లవ్ మధ్యలో పడి తీవ్రంగా గాయపడింది. చికిత్స నిమిత్తం భూపాలపల్లి వంద పడకల ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో మృతి చెందినట్లు గ్రామస్తులు తెలిపారు. బాధితులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసుల తెలిపారు. బాలిక రియాన్వి మృతితో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. ఏకైక కుమార్తె మృతి చెందడంతో తల్లిదండ్రులు దుఃఖ సాగరంలో మునిగిపోయారు.



# నేరాలు-దారుణాలు

## విషపు పురుగు కుట్టి బాలుడు మృతి

ప్రభాతవార్త ఎల్కతుర్తి:

ఎల్కతుర్తి మండలం ధామేర గ్రామంలో శుక్రవారం సంఘటన చోటు చేసుకుంది. టాకూరి శ్యామ్ సింగ్ కుమారుడైన కిషన్ సింగ్ మృతి చెందిన సంఘటన గ్రామస్తులు జీర్ణించు చుకోలేక పోతున్నారు. వివరాలకు వెళితే దగ్గర్లో ఉన్న బొడగుట్ట సమీపములో బండ మీద వద్దు అరాటోయాగ వర్షం వస్తుందని తండ్రి కుమారుడు పర్దా కప్పి ఇంటికి వెళ్లి పోయి శుక్రవారం ఉదయం వడ్లమీద కప్పిన పర్దాను శ్యామ్ సింగ్ కుమారుడు కిషన్ సింగ్(15) విషపు పురుగు కుట్టినట్లు మృతుడు తెలుపగా హుటాహుటిన



ఎంజీఎంకు తరలించి వైద్య పరీక్షలు చేస్తున్న సమయంలో మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. విషయం తెలుసుకున్న ధామేర గ్రామస్తులు తండోప తండాగాలు చేరుకొని కన్నీరు మున్నీరుగా విలపించారు... ఠాకూర్ శ్యాం సింగ్ పెద్ద కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్తులు ప్రభుత్వాన్ని వేడుకుంటున్నారు.

## విషం తాగి వ్యక్తి ఆత్మహత్య

**కుటుంబంలో కలహాలు**

**ఆసుపత్రికి తరలిస్తుండగా మృతి**

మల్హర్‌రావు, మే 24, ప్రభాతవార్త

మండలంలోని రుద్రారం గ్రామపంచాయితీ పరిధిలో గల పాత రుద్రారం గ్రామంలో నివాసం ఉంటున్న కటుకు సంజీవ్ (55) అనే వ్యక్తి పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. గమనించిన కుటుంబ సభ్యులు హుటాహుటిన భూపాలపల్లి వంద పడకల ఆసుపత్రికి తరలించగా పరిశీలించిన వైద్యులు మెరుగైన చికిత్స కోసం వరంగల్ ఎంజీఎంకు వెళ్లాలని సూచించారు. దీంతో



ఎంజీఎం కు తరలిస్తుండగా మార్గమధ్యలో మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. మృతుడి భార్య ఫిర్యాదుతో కేసు నమోదు చేసిన కొయ్యూరు పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మహాదేవపూర్ సామాజిక ఆసుపత్రికి తరలించారు. ఇది ఇలా ఉండగా కుటుంబ కలహాలే ఆత్మహత్యకు కారణంగా తెలుస్తుంది.

## గేదెను ఢీకొని వ్యక్తికి తీవ్ర గాయాలు

చిన్నగూడూరు,మే 24,ప్రభాతవార్త



మండలంలోని సబ్‌స్టేషన్ నందు రాత్రి సమయంలో ఫకీర తండాకు చెందిన బానోత్ నెహ్రూ తన భార్య, కుమారిడితో ద్విచక్ర వాహనంపై కురవిలోని బంధువుల ఇంటికి వెళ్లి తిరిగి వస్తున్న క్రమంలో రోడ్డుమీద పడుకున్న గేదెను ప్రమాధవశాత్తు ఢీకొనడంతో అతనితో పాటు కుటుంబ సభ్యులకు తీవ్ర గాయాలయ్యాయి. చికిత్స నిమిత్తం వారిని మహబూబాబాద్‌లోని ఒక ప్రైవేట్ ఆసుపత్రికి తరలించడం జరిగిందన్నారు. కాగా నెహ్రూ భార్య బానోత్ పద్మ పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం.

# గ్రామస్థాయి పర్యటన ఉద్యోగి జీవితానికి ఎంతో ఉపయోగపడుతుంది

## -జయశంకర్ భూపాలపల్లి

## జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా



ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి

అసిస్టెంట్ సెక్షన్ అధికారులు గ్రామస్థాయి పర్యటన ఉద్యోగి జీవితానికి ఎంతో ఉపయోగపడుతుందని జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా తెలిపారు. జిల్లాలో ఐదు రోజుల పర్యటనకు విచ్చేసిన కేంద్ర అసిస్టెంట్ సెక్షన్ అధికారుల బృందంతో శుక్రవారం ఐడిఓసి కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 20వ తేది నుండి 24వ తేది వరక 27 మంది అధికారులు జిల్లాలోని భూపాలపల్లి, కాటారం, మహాదేవపూర్, ఘన్‌పూర్, రేగొండ, మండలాల్లోని గొర్లవీడు, గంగారం కాళేశ్వరం, చెల్పూర్, కొడవటంచ గ్రామాల్లో పర్యటించి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న పథకాలు క్షేత్రస్థాయిలో పరిశీలించారని పృటన ఎలా ఉంది, ఏమేమి అంశాలు గమనించారని అడిగి తెలుసుకున్నారు. మారుమూల గ్రామాలున్న జిల్లాలో పర్యటించి ప్రజల జీవన స్థితిగతులు, ఆర్థిక అంశాలు, ప్రభుత్వ పథకలపై అవగాహన పెంపోందించుకోవడం చాలా సంతోషమని అన్నారు. 72 శాతం అటవీ భూములున్న ఈ జిల్లాలో పంటల సాగు పరిశీలనపై అవగాహన పొందడం మీ భావి ఉద్యోగ జీవితానికి చాలా ఉపయోగపడుతుందని అన్నారు. వివిధ రాష్ట్రాల నుండి మారుముఆల జిల్లాకు పర్యటనకు విచ్చేసినందుకు ఆయన అధికారులనరు అభినందించారు. గ్రామస్థాయిలో పరిపాలన గ్రామ పంచాయితీ కార్యదర్శులు పర్యవేక్షణ చేస్తారని, జిల్లాలో 241 గ్రామ పంచాయితీలుండగా 236 మంది కార్యదర్శులు పని చేస్తున్నారని, 5 పోస్టులు ఖాళీగా ఉన్నట్లు తెలిపారు. 2023 సంవత్సరం జులై వచ్చిన భారీ వర్షాల వల్ల మెరంచపల్లి, వెంకటేశ్వర్లుపల్లి గ్రామాల్లో చెరువులు దెబ్బతిన్నాయని మరమ్మతులకు 69 కోట్లు మంజూరు అయ్యాయని, త్వరలో పనులు చేపట్టనున్నట్లు ఆయన పేర్కొన్నారు. 420 ప్రభుత్వ పాఠశాలల్లో అమ్మ ఆదర్శ కమిటీల ద్వారా మౌలిక సదుపాయాలు కల్పన పనులు చేపట్టినట్లు ఆయన తెలిపారు. జిల్లాకు సరిహద్దున. మహారాష్ట్ర, చత్తీష్ ఘడ్ జిల్లాలున్నాయని వివరించారు. చిన్న కాళేశ్వరం ప్రాజేక్టు నుండి మహాదేవపూర్, కాటారం, మహాముత్తారం మండలాలకు గోదావరి నది నుండి నీటిని తరలించి వ్యవసాయానికి సమృద్ధిగా నీరు అందించేందుకు చెరువులను నింపనున్నామని తెలిపారు. ఈ ప్రాంతం విభిన్న వర్గాల ప్రజలతో మమేకమై ఉన్నదని ఆయన పేర్కొన్నారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందుబాటులో తెచ్చేందుకు 2 కోట్ల రూపాయల తో పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నిర్మించనున్నట్లు ఆయన తెలిపారు. అనంతరం ఉద్యోగ జీవితంలో మంచిగా రాణించి ప్రజల మన్ననలు పొందాలని శుభాకాంక్షలు తెలిపారు. జిల్లాలో ఐదు రోజులు పర్యటన ఎంతో సంతృప్తినిచ్చిందని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న పథకాలను క్షేత్రస్థాయిలో తెలుసుకునే అవకాశం కలిగిందని, జిల్లా కలెక్టర్ ఆదేశాలతో అధికారులు పర్యటనకు మంచి ఏర్పాట్లు చేసారని, తమ పర్యటనలో ప్రజలు చక్కటి సహకారం అందించి లబ్దిపొందిన పథకాల గురించి తెలిపారని అధికారుల బృందం తెలిపారు. ఈ సమావేశంలో డిపిఓ నారాయణ రావు, డా. మర్రి చెన్నరెడ్డి మానవ వనరుల విభాగం ప్రోగ్రాం మేనేజర్ కుమార స్వామి తదితరులు పాల్గొన్నారు.

# కాటారం వార్త

కాటారం,కాళేశ్వరం, మల్హర్‌రావు, మహముత్తారం

## ఆదికృత డీలర్ల దగ్గర మాత్రమే విత్తనాలు కొనుగోలు చేయాలి

### -రైతు సోదరులకు మండల

### వ్యవసాయ అధికారి అత్తే సుధాకర్ సూచన

మల్హర్‌రావు, మే 24, ప్రభాతవార్త



వర్షాకాల సమయం సమీపిస్తున్న ప్రస్తుత తరుణంలో మండలంలో అనేక పంటలు సాగు చేసే రైతు సోదరలు విత్తనాల కొనుగోలు విషయంలో చాలా జాగ్రత్త వహించాలని మండల వ్యవసాయ అధికారి అత్తే సుధాకర్ రైతు సోదరులకు సూచించారు. రైతులు వ్యవసాయ శాఖ ద్వారా అనుమతి పొందిన ఆధికృత డీలర్ల దగ్గర మాత్రమే విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు కొనుగోలు చేయాలని, కొనుగోలు చేసిన ప్రతి వస్తువుకు డీలర్ నుండి రసీదు తీసుకోవాలని ఆయన తెలిపారు. విత్తన నాణ్యత విషయంలో భవిష్యత్తులో ఏదైనా సమస్య వచ్చినప్పుడు రసీదు ఉపయోగపడుతుందని దానికోసం పంట కాలం పూర్తయ్యే వరకు విత్తన బిల్లును మరియు విత్తన ప్యాకెట్ను జాగ్రత్తగా భద్రపరుచుకోవాలని ఏవో తెలిపారు. అదేవిధంగా ప్రభుత్వ నిషేదిత బిజీ 3 పత్తి విత్తనాలు ఎట్టి పరిస్థితుల్లో సాగు చేయకూడదని, గ్రామాల్లో రాత్రికి రిత్రి వచ్చి విక్రయించే నకిలీ విక్రయదారుల నుండి ఎట్టి పరిస్థితుల్లో కొనుగోలు చేయరాదని ఏవో తెలిపారు.

## ఎండి ప్రమాదకరంగా మారిన భారీ వృక్షం తొలగింపు

### -హర్షం వ్యక్తం చేసిన గ్రామస్తులు

మల్హర్‌రావు, మే 24, ప్రభాతవార్త



మండల కేంద్రమైన తాడిచర్ల లోని బీసి కాలనీ ప్రధాన రహాదారి కి ఆనుకొని ఉన్న ఎండిపోయి ప్రమాదకరంగా మారిన భారీ వృక్షాన్ని మండల స్పెషల్ ఆఫీసర్ అవినాష్ మరియు ఎంపిడిఓ శ్యాంసుందర్ ఆదేశాలతో గ్రామ కార్యదర్శి మల్లికార్జున్ శుక్రవారం తొలగించారు. దీంతో ఎండాకాలంలో వచ్చే ఈదురు గాలులతో ఎప్పుడు ఎవరి మీద పడుతుందో అని ఆందోళన పడిన ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు.

## ఎంఎల్‌సి ఎన్నికల్లో తీన్మార్ మల్లన్నను గెలిపించాలి

భూపాలపల్లి, మే24, ప్రభాతవార్త



ఎంఎల్‌సి పట్టభద్రుల ఎన్నికల్లో తీన్మార్ మల్లన్నను మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని సీపీఐ జిల్లా కార్యదర్శి కొరిమి రాజ్‌కుమార్ కోరారు. భూపాలపల్లి పట్టణంలోని రావినారాయణరెడ్డి భవన్‌లో శుక్రవారం పట్టణ కార్యదర్శి సోతుకు ప్రవీణ్‌కుమార్ అద్యక్షతన జరిగిన సమావేశంలో రాజ్‌కుమార్ మాట్లాడారు. ఈనెల 27న జరగనున్న ఎంఎల్‌సి ఎన్నికల్లో కాంగ్రేస్ పార్టీ అభ్యర్థి తీన్మార్ మల్లన్నను గెలిపించాలని కోరారు. తీన్మార్ మల్లన్నకు సీపీఐ పార్టీ మద్దతు ఇస్తుందని, తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించి, మీడియా రంగంలో కూడా తనకంటూ ఒక ముద్ర వేసుకున్నారని అన్నారు. నిరంతరం ప్రజల సమస్యల పట్ల పోరాటం చేసే తీన్మార్ మల్లన్నకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ సమావేశంలో నాయకులు రాంచందర్, సుగుణ, జోసఫ్, రవికాంత్, సురేష్, కమలాకర్, సుజాత, వీరలక్ష్మి తదితరులు పాల్గోన్నారు.

## ముగిసిన ఏఎస్ఓ ల గ్రామీణ పర్యటన

గణపురం, మే 24, ప్రభాతవార్త

ఐదు రోజుల గ్రామీణ స్థాయి స్టడీ కోసం విచ్చేసిన ఆరుగురు ఏఎస్ఓ లు పాయల్, మేఘా భారతి, రిషి రాజ్, పూజా సింగ్, శివం కందేల్వాల్, జై ప్రకాష్ ల పర్యటన శుక్రవారం తో ముగిసింది. శుక్రవారం రోజున వారు పశువర్ధక శాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వెటర్నీరీ డాక్టర్ పవన్ వారికి పశువర్ధక శాఖ లో పనితీరు విధానం, ప్రభుత్వ పథకాలు, వాటి ఉపయోగాల గురించి వివరించరు. అనంరతం గ్రామపంచాయితీలో వారిని ఘనంగా శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా ఏఎస్ఓలు మాట్లాడుతూ ఐదు రోజుల పర్యటన విజయవంతంగా పూర్తి చేశామని, గ్రామపంచాయితీ సిబ్బంది చాలా సహాయం చేశారని, మంచి భోజన సదుపాయం కల్పించారని సంతోషం వ్యక్తం చేశారు. గ్రామస్థాయి స్టడీలో చాలా విషయాలు తెలుసుకున్నామని, గ్రామీణ స్థాయి వాతావరణాన్ని పరిశీలించామని ఈ అవగాహనను తమ ఉద్యోగ సమయంలో ఉపయోగించేస్తామని తెలిపారు. వారి వెంట పంచాయితీ కార్యదర్శులు హరిచెంద్ర రెడ్డి, ముక్కెర హేమంత్, కరోబార్ రఘు, వేణు, గ్రామ పంచాయితీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గోవా ఇంటర్నేషనల్ మార్షల్ ఆర్ట్స్ ఛాంపియన్షిప్ 2024 ఎండి ఇర్ఫాన్‌కు గోల్డ్ సిల్వర్ మెడల్స్

ప్రభాతవార్త- సుబేదారి:



యూనివర్సల్ 369 షాటోకాన్ కరాటే అసోసియేషన్ ఆఫ్ ఇండియా గోవా ఆధ్వర్యంలో జరిగిన ఇంటర్నేషనల్ మార్షల్ ఆర్ట్స్ ఛాంపియన్షిప్ కరాటే పోటీలు రెండు రోజుల పాటు ఘనంగా అట్టహాసంగా జరిగాయి. ముఖ్య అతిథులుగా సినీ హీరో సుమన్ తల్వార్ పాల్గొని విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ పోటీలలో నేపాల్, కువైట్, సౌత్ ఆఫ్రికా, జపాన్, శ్రీలంక, బంగ్లాదేశ్, కెనడా, ఇరాక్, ఫ్రాన్స్, ఇండోనేషియా, యుగాండా, యూఏఈ తదితర సుమారు 16 దేశాల నుండి 3000 మంది క్రీడాకరులు పాల్గొన్నారు. ఈ పోటీలలో వరంగల్ బిఎంఆర్ అకాడమీ విద్యార్థి ఎండి ఇర్ఫాన్ కుమిటి విభాగంలో బంగారు పతకం వ్యక్తిగత కటా పోటీలో సిల్వర్ మెడల్ సాధించి తన సత్తా చాట్టారు. గోల్డ్ సిల్వర్ మెడల్స్ సాధించిన ఇర్ఫాన్‌కు అకాడమీ ప్రెసిడెంట్ బండారి సంతోష్ కార్యదర్శి కర్ర వెంకటేష్, కుంగ్‌పు మార్షల్ ఆర్ట్స్ ఫౌండర్ గ్రాండ్ మాస్టర్ సదానందం, గోల్డెన్ కిడ్స్ స్కూల్ కరస్పాండెంట్ సుజాత, ప్రిన్సిపాల్ మాధవి, సిబ్బంది అభినందనలు తెలిపారు.



## మనువాద రాజకీయాలతోనే రాజ్యాంగానికి ప్రమాదం

ప్రభాతవార్తప్రతినిధి- హన్మకొండ:

దేశంలో మనువాద రాజకీయలతోనే ప్రమాదంముందని పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం హనుమకొండ ప్రెస్‌క్లబ్‌లో ఇంటలెక్చుబల్ ఫోరం ఉమ్మడి వరంగల్ జిల్లా ఆధ్వర్యంలో రాజ్యాంగ పరిరక్షణ సదస్సు ఫోరమ్ కన్వీనర్ ప్రొఫేసర్ ఎం.ఎర్రగట్టు స్వామి అధ్యఓతన జరిగింది. సభ రాజ్యాంగ పఠనంతో ప్రారంభమైంది. ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే నాయిని, తీన్మార్ మల్లన్నను గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఒక దేశం, ఒకే మతం, ఒకే సంస్కృతి అన్న నినాదమే మోసపూరిత నినాదమని, ఈ దేశంలో బౌద్ధ స్రవంతికి మనువాద స్రవంతికి ఘర్షణఎన్నో ఏళ్ళుగా జరుగుతూనే ఉందని మనువాద బ్రాహ్మణీయ బావాజాలము నుండి పుట్టుకొన్చిన ప్రజా ప్రతినిధుల వల్లనే భారత రాజ్యంగానికి ప్రమాదం సంభవించనుందని వాళ్లకు సోషలిజం, సెక్యూలరిజం, ప్రజాస్వామ్యం అంటే అసలే గిట్టదని అందుకే ఆ పదాలను తొలగించాలని సూద్ర అతి సూద్రులకు వెనుకబడిన మైనార్టీలకు రిజర్వేషన్లు ఉండవద్దని కుట్ర పన్నుతున్నారని దీని కోసం మతోన్మాద రాజకీయాలు చేస్తున్నారని దీన్ని ప్రజలంతా గమనించాలని, మార్క్స్ వాద, అంబేద్కర్ వాద మైత్రితోనే ఈ దేశంలో భారత రాజ్యాంగం పరిరక్షించబడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో వక్తలు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సంతృప్తి లేని పాలనలో ప్రజలు

## -మాజీ మంత్రి ఈటల రాజేందర్

పరకాల, మే 24, ప్రభాతవార్త



గత బిఆర్ఎస్ పాలనలో, ప్రస్తుత కాంగ్రెస్ పాలనలో అన్ని వర్గాల ప్రజలు సంతృప్తికరంగా లేరని మాజీ మంత్రి ఈటెల రాజేందర్ అన్నారు. శుక్రవారం పరకాల పట్టణంలోని మహాదేవ ఫంక్షన్‌హాల్‌లో వరంగల్, ఖమ్మం,నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి బిజెపి పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఈటెల రాజేందర్ మాట్లాడుతూ గతంలో అధికారంలో ఉన్న బిఆర్ఎస్ ప్రభుత్వం ఉద్యోగుల డీఏలు చెల్లించకుండా మోసగించిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం గత శాసనసభ ఎన్నికల ముందు ఓటేయండి అధికారంలోకి వస్తే డీఏ చెల్లిస్తామంటూ ఉద్యోగులకు హామి ఇచ్చి తీరా అధికారంలోకి వచ్చాక డీఏ ఊసే ఎత్తడం లేదన్నారు. ఇలా అమలు సాధ్యం కానీ అనేక హామీలు ఇచ్చిన ఏ ఒక్కటి నెరవేర్చకుండా కాంగ్రెస్ ప్రభుత్వం కాలయాపన చేస్తుందన్నారు. కేవలం ఐదు నెలల్లోనే ప్రజల్లో విశ్వాసం కోల్పోయిన పార్టీ ఏదైనా ఉంటే అది కాంగ్రెస్ పార్టీ మాత్రమేనని వాఖ్యానించారు. రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీ అధికారాన్ని కొనసాగిస్తుందనే నమ్మకం లేదన్నారు. మోడి అమిత్ నాయకత్వంలో భవిష్యత్‌లో తెలంగాణలో అధికారంలోకి రావడం ఖాయం అంటూ జోష్యం చెప్పారు. ప్రభుత్వ ప్రైవేటు రంగాలలో పనిచేసే అన్ని వర్గాల ఉద్యోగస్తులకు నిరుద్యోగుల సమస్యలకు సంబంధించిన పరిష్కార వేదిక శాసనమండలి అలాంటి శాసన మండలిలో ప్రవేశానికి గుజ్జుల ప్రేమేందర్‌రెడ్డికి పట్టభద్రులు అవకాశం కల్పించాలని పిలుపునిచ్చారు. 40 సంవత్సరాలుగా రాజకీయాలలో ఉంటూ ఎలాంటి అవినీతి ఆరోపణలు లేకుండా ఒకే పార్టీని నమ్ముకొని పనిచేస్తున్న ప్రేమేందర్‌రెడ్డి లాంటి ప్రజాదారణ కలిగిన నాయకుడు శాసనమండలిలో ఉంటే 34 నియోజక వర్గాలలోని ప్రజల సమస్యలపై రాష్ట్ర ప్రభుత్వాన్ని నిలదీయడమే కాకుండా కేంద్రం జిల్లాల పరిధిలో అభివృద్ధికి ముఖ్య భూమికి పోషించే అవకాశం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో అదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్‌శంకర్, జాతీయ అధికార ప్రతినిధి మురళీధర్‌రావు, బిజెపి జిల్లా అధ్యక్షురాలు రావు పద్మ, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ పెసరు విజయచందర్‌రెడ్డి, పరకాల నియోజకవర్గ ఇంచార్జి పగడాల కాళీప్రసాద్, పరకాల పట్టణ అధ్యక్షులు మార్త బిక్షపతి, రాష్ట్ర నాయకులు సిరంగి సంతోష్కుమార్, జయంత్‌లాల్, దేవునూరి మేఘనాథ్, మార్త రాజభద్రయ్య, పరకాల నియోజకవర్గ కన్వీనర్ ముల్క ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.




# గ్రామాన్ని అభివృద్ధి దశలో తీసుకెళ్తా

## -అంబాలా రాజుకుమార్

ప్రభాతవార్త ఎల్కతుర్తి:



మండలంలోని ఇంద్ర నగర్ గ్రామపంచాయతీ కొత్తగా ఏర్పడిన గ్రామపంచాయతీకాగా అభివృద్ధి అంతగా జరగలేదని సర్పంచి పదవినీ కల్పిస్తే ప్రజలు గెలిపిస్తే అభివృద్ధి దశలో తీసుకువెళ్తానని ఈ సందర్భంగా అంబాల రాజుకుమార్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామము సిద్ధిపేట హైవే రోడ్డు మీద ఉన్నందున ఇరువైపుల మురికి కాలువలు మరుగుదొడ్లు విశాలమైన రోడ్లను ఏర్పాటు చేసి విద్య వైద్యం ఇతర సౌకర్యాలు ప్రజలకు ఏర్పాటు చేసి ప్రజలకు అందుబాటులో ఉంటానని ఈ సందర్భంగా అన్నారు. ఏలాంటి పదవులు లేకున్నా స్వయంకృషితో ఇంద్రనగర్ గ్రామాన్ని సొంత ఖర్చులతో కొంతవరకు అభివృద్ధి చేసానని, సేవాభావంతో మీ ముందు ఉండి ప్రజలకు సేవా చేసే భాగ్యం కోపించి సర్పంచ్ పదవికి ఒక అవకాశాన్ని కల్పించి నాకు న్యాయం చేయాలని మీ కుమారునిగా, తమ్మునిగా, అన్నగా సేవలు అందించే భాగ్యం నాకు కల్పించాలని ఇంద్రనగర్ ప్రజలను కోరుకుంటూ అభివృద్ధి దశలో గ్రామాన్ని తీసుకువెళ్తానని ఈ సందర్భంగా పత్రికకు తెలియజేశారు.

# స్థానికంపైన నేతల గురి

## -ప్రతిభను గుర్తించండి

## -అభ్యర్థిగా ప్రకటించండి

పరకాల- ప్రభాతవార్త:

స్థానిక సంస్థల ఎన్నికలపై ఆశావాహులు ఎందరో గురిపెట్టారు. గత అసెంబ్లీ, లోక్‌సభ ఎన్నికల సమయంలో ప్రచారంలో భాగస్వాములైన నేతలు ప్రస్తుతం లోక్‌సభ ఫలితాల అనంతరం ఆయా పార్టీల అధిష్టాన నేతల చెంతకు వెళ్లేందుకు సిద్దమవుతున్నారు. జూన్4న లోక్‌సభ ఫలితాలు వెలువడటమే తరువాయి అన్నట్లుగా ఆశావాహులు ఉత్సాహకతతో ఉన్నారు. ఇప్పటికే శాసనసభ, లోక్‌సభ ఎన్నికల సందర్భంగా తమ పార్టీ అభ్యర్థుల వియజానికి బాటలు వేసిన గ్రామీణ ప్రాంత నాయకులు స్థానిక సంస్థలతో పాటు జులై నాటికి గడువు ముగియనున్న ప్రాదేశిక, పురపాలక ఎన్నికలలో పోటీ చేయడానికి మార్గ సుగమం చేసుకునే చర్యల్లో నిమగ్నమై పోయారు. ఆ ఎన్నికల సమయంలోనే ప్రధాన పార్టీలు తమ అభ్యర్థి విజయానికి కారకులయ్యే వారికే స్థానికంలో ప్రాధాన్యత ఇస్తామని ఆదేశించడం గమనార్హం. దాంతో గ్రామీణ ప్రాంత నాయకులు ప్రతి ఇంటికి వెళ్లి సమాచారం నిర్వహించి తమ పార్టీకి ఓటు వేయాలని అభ్యర్థించడం గమనార్హం. ఈ క్రమంలో తమ ప్రతిభను గుర్తించాలని లోపాయికారిగా అధినేతలను అబ్యర్థిస్తున్నట్లు సమాచారం. మూడు ప్రధాన పార్టీలకు చెందిన గ్రామీణ స్థాయి నేతలు ఆయా గ్రామాల్లో తమను అభ్యర్థులుగా ప్రకటించాలన కోరుతున్నారు. కాగా పరకాల సెగ్మెంట్ పరిధిలో స్థానిక ఎన్నికలు ప్రతిష్టాత్మకగా మారే పరిస్థితులు మెండుగా కనిపిస్తున్నాయి. ఇదిలా ఉండగా 2024 సంవత్సరం ఎన్నికల సంవత్సరంగా మారింది. తొలుత అసెంబ్లీ తదనంతరం పార్లమెర్ ఎన్నికలు జరిగాయి. ఇదే క్రమంలో ఇప్పటికే ఎన్నికల సంఘం స్థానిక ఎన్నికల సమరానికి సంకేతాలు జారి చేయడంతో స్థానిక సందడి నెలకొంది. తదనంతరం ప్రాదేశిక పురపాలక ఎన్నికలు నిర్వహించనున్నట్లు తెలుస్తోంది. అలాగే ఇప్పటికే నామినేటెడ్ పదవుల ఎంపిక జరుగలేదు. దాంతో 2024 సంవత్సరం అంతా ఎన్నికల సందడితో సంబరాలు జరుపుకునే పరిస్థితులు నెలకొన్నాయి.

# ప్రశ్నించే గొంతుకను గెలిపించాలి

## -మాజీ మార్కెట్ చైర్మన్ బండి సారంగపాణి

పరకాల, మే 24, ప్రభాతవార్త



నల్లగొండ, ఖమ్మం, వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీగా ప్రశ్నించే గొంతుక బిఆర్ఎస్ అభ్యర్థి ఏనుగుల రాకేష్‌రెడ్డిని గెలిపించాలని పరకాల మాజీ మార్కెట్ చైర్మన్ బండి సారంగపాణి కోరారు. గురువారం పట్టణంలోని ఇన్జార్జిల ఆధ్వర్యంలో పట్టభద్రులను కలిసి రాకేష్‌రెడ్డికి తొలి ప్రాధాన్యత ఓటు వేయాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువకుడు, ఉన్నత విద్యావంతుడు ప్రశ్నించే తత్వంలో లోతైన విషయ పరిజ్ఞానం ఉన్న రాకేష్‌రెడ్డిని పట్టభద్రుల ఎమ్మెల్సీగా గెలిపిస్తే యువత గొంతుకగా ఆయన నిలుస్తారని నిరుద్యోగుల పక్షాన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తారని తెలిపారు. బిఆర్ఎస్ అధికారంలో ఉన్న తొమ్మిదిన్నర ఏళ్లలో రెండు లక్షల ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేశామన్నారు. ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తర్వాత పట్టభద్రుల ఎన్నికల్లో రెండు సార్లు బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి గెలిచారని మళ్లీ ఈ ఉప ఎన్నికల్లో కూడా సమర్ధవంతంగా పనిచేసే రాకేష్‌రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ రేగూరి విజయపాల్‌రెడ్డి, కుంకుమేశ్వ ఆలయ కమిటీ మాజీ చైర్మన్ గందె వెంకటేశ్వర్లు, పట్టణ మహిళా అధ్యక్షురాలు గంట కళావతి, నాయకులు బాబురావు,బండి రమేష్‌గౌడ్, హమీద్, కోటి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# తీన్మార్ మల్లన్నకు జీటీఏ మద్దతు

కాజీపేట, ప్రభాతవార్త :



వరంగల్, నల్గొండ, ఖమ్మం పట్టబద్రుల ఎమ్మెల్సీ పదవికి పోటీ చేస్తున్న తీన్మార్ మల్లన్నకు ప్రభుత్వ ఉపాధ్యాయ సంఘం మద్దతు తెలుపుతున్నట్లు ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కాసం ప్రభాకర్ తెలిపారు. ఈ మేరకు హనుమకొండలోని హరితహోటల్‌లో తీన్మార్ మల్లన్నను ప్రభాకర్ శుక్రవారం కలుసుకున్నారు. ప్రభుత్వ ఉపాధ్యాయ సంఘం మద్దతు తెలుపుతున్నట్లు పేర్కొన్న పత్రాన్ని తీన్మార్ మల్లన్నకు అందించారు. ఈ సందర్భంగా ప్రభాకర్ మాట్లాడుతూ..ప్రభుత్వ ఉపాధ్యాయుల హక్కుల సాధనకై తమవంతు సహాయసహాకారాలను అందించాలని తీన్మార్ మల్లన్నను కోరగా ఆయన సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు.

# బిజెపికి పుట్టినిల్లు పరకాల

## -ఎమ్మెల్సీ అభ్యర్థి గుజ్జుల ప్రేమేందర్‌రెడ్డి

పరకాల, మే 24, ప్రభాతవార్త

బిజెపి సిద్ధాంతానికి పరకాల పుట్టినిల్లు లాంటిదని బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి గుజ్జుల ప్రేమేందర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం పట్టణంలోని ఓ ప్రైవేటు ఫంక్షన్‌హాల్‌లో బిజెపి కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశంలో పాల్గొని ఆయన మాట్లాడుతూ సిద్ధాంతం కోసం కట్టుబడి పని చేసిన అనేకమంది నక్సలైట్ల దాడులకు గురై కొందరు మరణించగా అనేక మంది ఇబ్బందులు పడ్డ చరిత్ర ఉందన్నారు. అనేక సంవత్సరాలు పదవులు ఉన్నా లేకపోయినా అనేక కష్టనష్టాలను భరిస్తూ కార్యకర్తలు బిజెపి కోసం పని చేస్తుంద న్నారు. అలాంటి అనేక మందితో నాకు సత్సంబంధాలు ఉన్నాయన్నారు. డాక్టర్ సొందరయ్య లాంటి ఎందరో నాయకుల స్పూర్తితో నేను పార్టీ కోసం కట్టుబడి పనిచేస్తున్నానన్నారు. 40 సంవత్స రాలుగా ఒకే పార్టీలో ఉంటూ పనిచేస్తున్న తనకు పరకాల ప్రాంతానికి చెందిన పట్టభద్రులు ఆదరిస్తారని ఆశాభావం వ్యక్తం చేశాడు. మూడు జిల్లాలు 34 సెగ్మెంట్లలో అతి తక్కువ సమయంలో తిరగడం సాధ్యం కాలేకపోతు న్నాందున పరకాల ప్రాంతంలో ఆదరిస్తారని ఆశిస్తున్నానన్నారు. దేశంలో రాష్ట్రంలో మోడి గాలి వీస్తుందని అది ఎమ్మెల్సీ ఎన్నికలకు సైతం అనుకూలంగా ఉందంటూ ధీమా వ్యక్తం చేశారు. రాష్ట్రంలో అనేక జాతీయ రహదారులు, రింగ్‌రోడ్డు, రామప్ప గుడి యునెస్కో గుర్తింపు తేవడం ములుగులో గిరిజన విశ్వవిద్యాలయం, వేయిస్థంబాలు గుడి పునర్నిర్మాణం, రైల్వే నిర్మాణ పనులు, బిబీనగర్,లో ఇంటర్నేషనల్ మెడికల్ ఇన్స్టిట్యూట్ తదితర అనేక అభివృద్ధి కార్యక్రమాలు నరేంద్రమోడి హయాంలో రాష్ట్రంలో చేపట్టడం జరిగిందన్నారు. మరోసారి కేంద్రంలో అధికారంలోకి బిజెపి ప్రభుత్వం రానుందన్నారు. తనను ఎమ్మెల్సీ ఎన్నికల్లో మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపిస్తే మూడు జిల్లాలకు సంబంధించిన నిరుద్యోగ యువత లక్ష మందికి ఉపాధి అవకాశాలు కల్పించనున్నట్లు హామి తెలిపారు.

# పట్టభద్రుల ఉప ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థిని గెలిపించాలి

ప్రభాతవార్త- బాలసముద్రం:



తెలంగాణలో ఉమ్మడి నల్గొండ-వరంగల్-ఖమ్మం జిల్లాల పట్టభద్రుల ఉప ఎన్నికల్లో బిఆర్ఎస్ అభ్యర్థి ఏనుగుల రాకేష్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని ఎన్నారై బిఆర్ఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు అనిల్ కూర్మాచలం పట్టభద్రులను కోరారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో మాత్రమే కాకుండా రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలు ఆకాంక్షలను అనుగుణంగా పనిచేస్తున్న ఏకైక పార్టీ బిఆర్ఎస్ మాత్రమేనని, కేసిఆర్ నాయకత్వంలో తెలంగాణ దేశంలోనే మొదటి స్థానంలో నిలిచిందని గుర్తు చేశారు. నేడు ఉమ్మడి నల్గొండ, ఖమ్మం, వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికల్లో ఓటర్లంతా విజ్ఞతతో ఆలోచించి ప్రజలపక్షాన ప్రశ్నించే బిఆర్ఎస్ గొంతుకు మద్దతుగా నిలిస్తే కేవలం పట్టభద్రుల సమస్యలే కాకుండా యావత్ తెలంగాణ ప్రజలకు అండగా ఉండి పోరాడుతారని కాబట్టి ఎమ్మెల్సీ ఎన్నికల్లో రాకేష్‌రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటువేసి గెలిపించాలని కోరారు. ప్రపంచ వ్యాప్త ఎన్నారైలంతా బిఆర్ఎస్ అభ్యర్థి ఏనుగుల రాకేష్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని ఉమ్మడి నల్గొండ-ఖమ్మం-వరంగల్ పట్టభద్రులను కోరారు.

# ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో సుధీర్ యాదవ్ సుడిగాలి పర్యటన

**ఊరూర విస్తృత పర్యటనలు, ప్రచారాలు**

**బిఆర్ఎస్ తోనే తెలంగాణ రాష్ట్రాభివృద్ధి**

**రాకేశ్ రెడ్డి గెలుపుకై పట్టభద్రులతో సమావేశం**

**ఎమ్మెల్సీ అభ్యర్థి రాకేశ్ రెడ్డికి ఓటు వేసి గెలిపించుకోవాలి**

**బిఆర్ఎస్ సీనియర్ నాయకులు గంద్రకోట సుధీర్ యాదవ్**



**ములుగు, మే 24, ప్రభాతవార్త :** ఖమ్మం, వరంగల్, నల్గొండ జిల్లాల ఎమ్మెల్సీ ఉప ఎన్నికల బిఆర్ఎస్ అభ్యర్థి ఏనుగు రాకేష్ రెడ్డి గెలుపుకై ములుగు జిల్లా బిఆర్ఎస్ సీనియర్ నాయకులు, ములుగు ఎంపీపీ భర్త, ములుగు మండల ఎమ్మెల్సీ ఎన్నికల ఇంచార్జ్ గంద్రకోట సుధీర్ యాదవ్ గత వారం రోజులుగా ములుగు మండలంలోని రామచంద్రాపురం, మల్లంపల్లి, శ్రీనగర్, దేవనగర్, ఎండీ గౌస్ పల్లె తదితర గ్రామాలలో విస్తృత పర్యటన చేస్తూ ఊరూర ప్రచారం నిర్వహిస్తున్నారు. బిఆర్ఎస్ ఎమ్మెల్సీ అభ్యర్థి ఏనుగు రాకేశ్ రెడ్డిని ఎలాగైన గెలిపించాలనే తపనతో రేయనక పగలనక పట్టభద్రులను కలుస్తూ రాకేష్ రెడ్డికి ఓటు వేయాలని అభ్యర్థిస్తున్నారు. ఈ సందర్భంగా పట్టభద్రులను కలుస్తూ బారాసా పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి ఏనుగు రాకేష్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించుకొకి అభివృద్ధి పథంలో ముందుకు పోవాలని కోరారు. ఉన్నత విద్యావంతుడు, ప్రధానంగా సాఫ్ట్వేర్ రంగంలో ఎన్నో దేశాల్లో ఉద్యోగాలు చేసి ప్రజా సేవకే తన జీవితం అంకితమని రాజకీయ రంగప్రవేశం చేశారని సుధీర్ యాదవ్ అన్నారు. రాకేష్ అన్న గెలుపు విద్యావంతుల జీవితాల్లో వెలుగులు నింపుతాయని, ప్రశ్నించే గొంతుక మన రాకేశన్న అని ఆయన పేర్కొన్నారు. అలాంటి వ్యక్తిని మనం గెలిపించుకొని మన తరపున ప్రభుత్వంపై సమస్యల గురించి ప్రశ్నించి పరిష్కారం చేసేలా చూడాలని ఆయన తెలిపారు. ఉన్నత విద్యావంతుడు, ప్రశ్నించడంలో ఉద్ధండుడు, ప్రజా సేవలో మంచి పేరు ప్రతిష్టలు సంపాధించిన భారాసా పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి ఏనుగు రాకేశ్ రెడ్డి ములుగు జిల్లా గ్రంథాలయంలో విద్యార్థులతో ఉన్నత విద్యావంతులతో కళాశాల లెక్చరర్స్ తో బిఆర్ఎస్ నాయకులతో కలిసి మొదటి ప్రాధాన్యత ఓటును బిఆర్ఎస్ పార్టీకి వేయాలని ఈ సందర్భంగా ఆయన కోరారు. ఈ సందర్భంగా గంద్రకోట సుధీర్ యాదవ్ మాట్లాడుతూ పదవులు ఉన్నా లేకున్నా ప్రజల కోసం పరితపించి, మన కోసం అలుపెరగని పోరాటం చేయడానికి కంకణబద్ధుడైన ప్రశ్నించే గొంతుకగా పనిచేసే వ్యక్తిగా పట్టభద్రుల ప్రతినిధిగా వారి సమస్యల కోసం పనిచేస్తాడన ఆయన తెలిపారు. ప్రభుత్వ కళాశాలల్లో, ప్రభుత్వ ఇన్సిట్యూషన్‌లలో యూనివర్సిటీ విద్యార్థుల సమస్యల పట్ల నిరుద్యోగుల సమస్యల పట్ల కొట్లాడే ప్రశ్నించే వ్యక్తిత్వం ఉన్న మన బిఆర్ఎస్ అభ్యర్థి ఏనుగు రాకేశ్ రెడ్డి అని ఆయన వివరించారు. బిట్స్ ఫిలాని లాంటి ప్రతిష్టాత్మకమైన యూనివర్సిటీలో ఉన్నత చదువులు చదవిన అరుదైన విద్యావేత్త ను ప్రజలు తప్పకుండా శాసన మండలికి పంపాల్సిన బాధ్యత మనందరిపై ఉందని బిఆర్ఎస్ ములుగు జిల్లా సీనియర్ నాయకులు భూక్య జంపన్న నాయక్ తెలిపారు. ఏనుగు రాకేష్ రెడ్డి సీరియల్ నెంబర్ 3 పై మీ అమూల్యమైన మొదటి (1) ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని ములుగు పట్టభద్రులను ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు రాజ మొగిలి, రవీందర్, రమేష్, దేవెందర్, సంతోష్, మాచర్ల ప్రభాకర్, ద్రోణాచారి, మోరే రాజు, యువరాజు, జన్నారపు శ్రీను, రాజు, లింగమూర్తి తదితరులు పాల్గొన్నారు.





# ఎస్టీ బోగస్ కులపత్రాలపై విచారణ జరపాలి

**జిఎస్‌పి కార్యనిర్వాహక అద్యక్షుడు పూనెం ప్రతాప్**

**వెంకటాపురం(నూగూరు), మే24, ప్రభాతవార్త:** మండల కేంద్రంలో గోండ్వానా సంక్షేమ పరిషత్(జిఎస్‌పి) ముఖ్యకార్యకర్తల సమావేశం శుక్రవారం నాడు నిర్వహించారు ఈకార్యక్రమానికి ముఖ్యఅతిధిగా జిఎస్‌పి జిల్లా కార్యనిర్వహణ అద్యక్షుడు పూనెం ప్రతాప్ హాజరైయ్యారు. ఈసందర్భంగా అయన మాట్లాడుతూ ఏజేన్సీలో అర్హులు అయిన ఎస్టీలకు కాకుండా బోగస్ కులపత్రాలు కొందరు పొందుతున్నారు అని అటువంటి వాటిపై విచారణ జరిపించాలని అర్హులు అయినవారికి అన్యాయం జరగకుండా అధికారులు కులపత్రాలు జారీచేసే సమయంలో వంశవృక్షంతోపాటు లోతైన విచారణ జరిపిన తరువాతే కులపత్రాలు అందజేయాలన్నారు. ఇలా చేయడం వలన అసలైన అర్హులు అయిన వారికి న్యాయం జరగడంతోపాటు అర్హులు అయునవారు రిజర్వేషన్ పోంది ప్రయోజనం పోందుతారు అన్నారు కోందరు రెవెన్యూ ఉద్యోగులు కాసులకి కక్కుర్తిపడి బోగస్ కులపత్రాలు జారీ చేస్తున్నట్లు అరోపణలు వస్తున్నాయి అని అటువంటివి వాటిపై గోండ్వానా సంక్షేమ పరిషత్ పోరాటం చేస్తుందన్నారు రాబోయే స్దానిక ఎన్నికల్లో రాష్ట్రపతి గెజిట్ 1950 ప్రకారంగానే ఏజేన్సీలో రిజర్వేషన్‌లు కోనసాగించాలని అయన డిమాండ్ చేశారు ఈకార్యక్రమంలో నాయకులు బోదెబోయిన సురేష్, పద్దం సుధకర్, ఎట్టి చంద్రశేఖర్, పర్శిక అనిల్, జనార్దన్, కారం అరుణ్, రజనికాంత్, రాధకృష్ణ తదితరులు పాల్గోన్నారు.



# గోవా ఇంటర్నేషనల్ మార్షల్ ఆర్ట్స్ చాంపియన్షిప్ 2024 ఎండి ఇర్ఫాన్ గోల్డ్...సిల్వర్ మెడల్స్

**వరంగల్ కలెక్టరేట్, మే 24, ప్రభాతవార్త :** యూనివర్సల్ 369 షోటో కాన్ కరాటే అసోసియేషన్ ఆఫ్ ఇండియా గోవా ఆధ్వర్యంలో జరిగిన ఇంటర్నేషనల్ మార్షల్ ఆర్ట్స్ చాంపియన్షిప్ కరాటే పోటీలు రెండు రోజులపాటు ఘనంగా అట్టహాసంగా జరిగాయి.



ముఖ్య అతిథులుగా సినీ హీరో సుమన్ తల్వార్ పాల్గొని విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ పోటీలలో నేపాల్, కువైట్, సౌత్ ఆఫ్రికా, జపాన్, శ్రీలంక బాంగ్లాదేశ్, కెనడా, ఇరాక్, ఫ్రాన్స్, ఇండోనేషియా, యుగాండా యూఏఈ తదితర సుమారు 16 దేశాల నుండి 3,000 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. ఈ పోటీలలో వరంగల్ బిఎంఆర్ అకాడమీ వరంగల్ నగరానికి చెందిన విద్యార్థి ఎండి ఇర్ఫాన్ కుమితి విభాగంలో బంగారు పతకం, వ్యక్తిగత కటా పోటీలో సిల్వర్ మెడల్ సాధించి తన సత్తా చాటాడు. గోల్డ్ సిల్వర్ మోడల్స్ సాధించిన ఇర్ఫాన్‌కు అకాడమీ ప్రెసిడెంట్ బండారి పతకం, వ్యక్తిగత కటా పోటీలో సిల్వర్ మెడల్ సాధించి తన సత్తా చాటాడు. గోల్డ్ సిల్వర్ మెడల్స్ సాధించిన ఇర్ఫాన్‌కు అకాడమీ ప్రెసిడెంటన బండారి సంతోష్, కార్యదర్శి కర్ర వెంకటేష్, కుంగ్ ఫు మార్షల్ ఆర్ట్స్ ఫౌండర్ గ్రాండ్ మాస్టర్ సదానందం, గోల్డెన్ కిడ్స్ స్కూల్ కరస్పాండెంట్ సుజాత, ప్రిన్సిపాల్ మాధవి, సిబ్బంది అభినందనలు తెలిపారు.






# నకీలి విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు

**సిఐ బండారి కుమార్**



**వెంకటాపురం(నూగూరు), మే24, ప్రభాతవార్త:** నకీలి విత్తనాలు విక్రయిస్తే చట్టపరంగా కఠినచర్యలు తీసుకుంటాం అని అమ్మకందారులు విత్తనాల విషయంలో అప్రమత్తంగా ఉండి మేలైనా విత్తనాలు అమ్మకాలు జరపాలని సిఐ బండారి కుమార్ అన్నారు. శుక్రవారనాడు స్దానిక పోలీస్‌స్టేషన్‌లో మండలవ్యాప్తంగా ఉన్న విత్తనాల అమ్మకందారులతో అయన సమావేశం నిర్వహించారు. ఎవరైతే విత్తనాల అమ్మకందారులు ఉన్నారో వారి షాపులకి సంబందించిన పత్రాలతోపాటు లైసెన్స్‌లు వాటి గడువుతేదిలు సరిచూచుకోని దుకాణాల వద్ద ఉంచుకోవాలని ప్రతి కోనుగోలు రైతులకి బిల్లులు అందజేయాలన్నారు నకీలి విత్తనాలు అమ్మిన, కోనుగోలు చేసిన దుకాణాల యాజమానులపై చర్యలు ఉంటాయి అన్నారు ఈసమావేశంలో అయతోపాటు ఎస్సై రేఖ అశోక్, స్దానిక పోలీస్‌సిబ్బంది పాల్గోన్నారు.

# శాసనమండలి విలువలో రెట్టింపు చేద్దాం

**శాసనమండలి సభకి అర్హులైన పట్టభద్రులనే ఎన్నుకోండి**

**జాతీయ మానవ హక్కుల కమిటీ అభ్యర్థి పూజారి సత్యనారాయణను అధిక మెజార్టీతో గెలిపిద్దాం**


**జాతీయ మానవ హక్కుల కమిటీ జిల్లా అధ్యక్షుడు నల్ల రవి కిరణ్**

**వరంగల్ కలెక్టరేట్, మే 24, ప్రభాతవార్త :** రాష్ట్ర వ్యాప్తంగా జరగబోయే వరంగల్, ఖమ్మం, నల్లగొండ పట్టభద్రుల శాసనమండలి ఎన్నికలలో శాసనమండలి సభకు అర్హులైన పట్టభద్రులను ఎన్నుకోవాలని, శాసనమండలి విలువలను రెట్టింపు చేయాలని జాతీయ మానవ హక్కుల కమిటీ వరంగల్ జిల్లా అధ్యక్షుడు నల్ల రవి కిరణ్ అన్నారు. శుక్రవారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేఇస ఆయన మాట్లాడుతూ...తెలంగాణ రాష్ట్ర రాజకీయ చరిత్రలో మొట్టమొదటిసారిగా రాజకీయాలకు, రాజకీయ నాయకులకు అతీతంగా ఓటు, నోటు, బీర్లు బిర్యానిలకు అతీతంగా మొట్టమొదటిసారిగా జాతీయ మానవ హక్కుల కమిటీ బలపర్చిన అభ్యర్థి రిటైర్డ్ ఏంఈఓ పూజారి సత్యనారాయణను ఖమ్మం, నల్లగొండ, వరంగల్ ఎమ్మెల్సీ ఎన్నికల కోసం బరిలోకి దించడం జరిగిందని అన్నారు. ఎంతో కాలం నుండి మన రాజకీయ పార్టీలకు చెందిన నాయకుల గారడి మాటలకు, మోసపూరిత వాగ్దానాలకు, తలొగ్గి అమూల్యమైన ఓటు హక్కును దుర్వినియోగం చేసుకున్నామని, కానీ ఇప్పుడు మనకి ఒక బలమైన లీగల్ ప్రొసీజర్‌తో ఫోటో కాల్స సిస్టంతో ఏర్పడిన జాతీయ మానవ హక్కుల కమిటీ సంస్థ మనకి ఒక బలమైన వేదికగా నిలబడుతున్నదని, కావున పట్టభద్రులు అందరూ సరైన ఆలోచన చేసి అర్హత గల ఎమ్మెల్సీ అభ్యర్థిని ఎన్నుకోవాలని సూచించారు. ఈ ఎమ్మెల్సీ ఎన్నికల కోసం జాతీయ మానవ హక్కుల కమిటీ పూజారి సత్యనారాయణను బరిలోకి దించిందని అందుకు నిరుద్యోగులకు సరియైన న్యాయం జరగాలంటే అనుభవాజ్ఞులైన పూజారి సత్యనారాయణ సీరియల్ నెంబర్ 38 పై మీ అమూల్యమైన ఓటు వేసి అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జాతీయ మానవ హక్కుల కమిటీ వరంగల్ జిల్లా ఉపాధ్యక్షులు కోమండ్ల శ్రీనివాస్, సంయుక్త కార్యదర్శి యశోద, ప్రధాన కార్యదర్శి సంఘం రమేష్, జాతీయ మానవ హక్కుల కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రజా గొంతుక రాకేష్‌రెడ్డిని గెలిపించాలి

## మంగపేట మండలంలో ఎమ్మెల్సీ ఎన్నిక ప్రచారం



**మంగపేట మే24, ప్రభాతవార్త**

ఈనెల 27వ తేదిన జరగనున్న వరంగల్-ఖమ్మం-నల్లగొండ ఎమ్మెల్సీ ఉప ఎన్నికలో బాగంగా బీఆర్ ఎస్ పార్టీ పట్ట భద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి ఏనుగుల రాకేష్‌రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని మంగపేట మండలంలోని రాజుపేట, కమలాపురం, తిమ్మంపేటలో ఎన్నికల సన్నాహక సమావేశానికి మండల పార్టీ అధ్యక్షులు కుడుముల లక్ష్మీనారాయణ ఆధ్వర్య ంలో ఎమ్మెల్సీ ములుగు ఇంచార్జి ఆసీఫాబాద్ ఎమ్మెల్యే కోవా లక్ష్మీ, జిల్లా అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్‌బాబు, జెడ్పీ చైర్మెన్ బడే నాగజ్యోతి హాజరై మాట్లాడారు. ఈసందర్బంగా వారు మాట్లాడుతూ పట్టభద్రుల సమస్యపై ప్రశ్నించే గొంతుకగా బీఆర్‌ఎస్ పార్టీ అభ్యర్థి రాకేష్‌రెడ్డి ని అధిక మెజారిటీతో గెలిపించాలని పోరాటాల పురిటిగడ్డ ఒరుగల్లు జిల్లాకు చెందిన ఉన్నత విధ్యావంతుడు, మేధావిని బీఆర్‌ఎస్ పార్టీ తరుపున నిలబెట్టడం జరిగిందని వారు పేర్కొన్నారు. విధ్యార్థులు, మేధావులు, ఉధ్యోగులు, న్యాయవాధులు, అన్ని కుల సంఘాలు మద్దతు ఇవ్వాలని వారు కోరారు. ఈకార్యక్రమంలో పీఏసిఎస్ చైర్మెన్ తోట రమేష్, జిల్లా నాయకులు కాకులమర్రి ప్రదీప్‌రావు, తాటి క్రిష్ణయ్య, చిలకమర్రి లక్ష్మయ్య, రాజేందర్, చిట్టిమల్ల సమ్మయ్య, యడ్లపల్లి నర్సింహారావు, కర్రి శ్యాంబాబు, జిల్లా, మండల, గ్రామ నాయకులు తదితరులు పాల్గోన్నారు.

# గుజ్జుల ప్రేమేందర్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలి

## పార్లమెంట్ బోర్డు సభ్యులు డాక్టర్ కోవా లక్ష్మణ్

**పోచమ్మ మైదాన్, మే 24, ప్రభాతవార్త**

ఈనెల 27న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉపఎన్నిక సందర్భంగా వరంగల్ తూర్పు నియోజకవర్గం పరిధిలోని దేశాయిపేట రోడ్డు కెఆర్ గార్డెన్‌లో ఏర్పాటు చేసిన వరంగల్ తూర్పు నియోజకవర్గ పట్టభద్రుల ఆత్మీయ సమ్మెళనం బిజెపి జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్ అధ్యక్షతన శుక్రవారం జరిగింది. ఈ సందర్భంగా పార్లమెంట్ బోర్డు సభ్యులు, రాజ్యసభ సభ్యులు డాక్టర్ కోవా లక్ష్మణ్ మాట్లాడుతూ ప్రేమేందర్‌రెడ్డి 40 సంవత్సరాలుగా నీతి, నిజాయితీతో ప్రజల కోసం నిస్వార్థంగా ప్రజాసేవ చేస్తున్నారని అన్నారు. కేంద్ర ప్రభుత్వ సహకారంతో నిరుద్యోగ సమస్యలపై శాసన మండలిలో ప్రశ్నించే గొంతుక నిరుద్యోగ విద్యార్థుల సమస్యలపై శాసన మండలిలో పోరాడుతారని అన్నారు. ఈ ఎన్నిక అధికార పార్టీ పదవి వ్యామోహంతో జరుగుతున్న ఎన్నిక కాబట్టి అధికార, ప్రతిపక్షం పార్టీలకు చెంప పెట్టుగా పట్టభద్రులు ఒక్కసారి ప్రేమేందర్‌రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని పట్టభద్రులను కోరారు. ఈ కార్యక్రమంలో పొలిటికల్ ఇన్‌ఛార్జి రాజ్యసభ మాజీ సభ్యులు గరికపాటి మోహన్‌రావు, వరంగల్ ఉమ్మడి జిల్లా ఎమ్మెల్సీ ఎన్నికల ఇన్‌ఛార్జి కామారెడ్డి శాసన సభ్యులుకాటేపల్లి వెంకట రమణారెడ్డి, పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి, వరంగల్ లోక్‌సభ అభ్యర్థి ఆరూరి రమేష్, ఎమ్మెలీనస ఎన్నికల ఇన్‌ఛార్జి పిఎల్.శ్రీనివాస్, జి.కృష్ణారెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎర్రబెల్లి ప్రదీప్‌రావు, రత్నం సతీష్‌షా, వన్నాల వెంకటరమణ, మాజీ ఎమ్మెల్యేలు టి. రాజేశ్వరరావు, వన్నాల శ్రీరాములు, పార్లమెంట్ కో కన్వీనర్ అల్లం నాగరాజు, కార్పొరేటర్లు గందె కల్పన, చాడ స్వాతి, బాకం హరిశంకర్, రఘునాధ రెడ్డి, కనకుంట్ల రంజిత్, గడల కుమార్, సుమన్ కత్రి, బైరి శ్యామ్, గోక వెంకట్, కుచన క్రాంతి, మార్టిన్ లూథర్ జిల్లా పదాధికారులు, పట్టభద్రులు తదితరులు పాల్గొన్నారు.






# నకిలీ విత్తనాలు, పురుగు మందుల పట్ల అప్రమత్తంగా ఉండాలి



మన అగ్రిటెక్ ఎండి. పాశికంటి రమేష్

**పోచమ్మ మైదాన్, మే 24, ప్రభాతవార్త**

భూసారంతో పాటు పండే పంట పొలాలు, చెలక భూములు రియల్ ఎస్టేట్ మాయలో కొట్టుకు పోయింది. దుక్కి దున్ని నారు పోసి నీరు పెట్టి పంట చేతికి వచ్చే వరకు కష్టపడ్డ రైతుకు చివరికి ప్రభుత్వాలు పట్టించుకోక దళారుల చేతుల్లో గిట్టుబాటు ధర లేక మోసపోవడం ఇటీవల కాలంలో పరిపాటిగా మారిందని మన అగ్రిటెక్ ఎండి.పాశికంటి రమేష్ ఒక ప్రకటనలో తెలిపారు. చీ

విత్తనాల నుంచి పురుగుమందుల వరకు నకిలీ మోసాలతో రైతన్నకు కంటనీరు తప్ప ఏదీ మిగలడం లేదన్నారు. ప్రస్తుత కాలంలో చదువుకున్న యువత కూడా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లేక కొంతమంది వారసత్వంగా వచ్చిన వ్యవసాయన్నే నమ్ముకుని ఆధునిక పద్ధతులపై దృష్టి సారించారు.

వ్యవసాయ సీజన్ ప్రారంభం కావడంతో రైతులు నకిలీ విత్తనాలు, ఎరువుల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. విత్తనాలు, ఎరువులు కొనేపుడు వ్యవసాయ శాఖ ద్వారా లైసెన్సు పొందిన షాపుల వద్ద మాత్రమే విత్తనాలు కొనుగోలు చేయాలని, షాప్‌లో విత్తనాలు కొనేపుడు తప్పని సరిగా రసీదు తీసుకోవాలని, నమూనా విత్తన బిల్లు రసీదును చూపించి ఆ బిల్లులో ఏమి ఉండాలో రైతులకు అవగాహన కలిగి ఉండాలన్నారు. రసీదులో రైతు సంతకంతో పాటు విత్తన దుకాణదారు లేదా డిస్ట్రిబ్యూటర్ సంతకం తప్పక ఉండాలని, బిల్లులో లైసెన్సు నెంబర్, విత్తనాల కంపెనీ పేరు, లాట్ నెంబర్, చివరి గడువు తదితర వివరాలు ఉండాలన్నారు.

అవన్నీ ఉన్నాయో లేదో రైతులు చూసుకోవాలన్నారు. బిల్లు, రసీదును విత్తన సంచులను పంట కాలం అయ్యేంత వరకు రైతులు జాగ్రత్తగా ఉంచుకోవాలని, వీలైంత వరకు మన రాష్ట్రానికి సంబంధించిన విత్తన షాపుల్లోనే కొనుగోలు చేయాలని సూచించారు. అలాగే కంపెనీ పేరు తెలియకుండా లూజ్ విత్తనాలు, గుడ్డ సంచుల్లో ఊర్లోకి తీసుకొచ్చే బిల్లు లేకుండా అమ్మే వారి దగ్గర విత్తనాలు కొన కూడదని, అలా ఎవరైనా అమ్మితే వారి వివరాలు అధికారులు అందజేయాలని తెలిపారు.

# ఛత్తీస్‌ఘడ్‌లో బలగాలకు, మావోల మధ్య ఎదురుకాల్పులు

## -బలగాల యూనిఫాంలో మావోయిస్టు మృతదేహం లభ్యం

**చర్ల, ప్రభాతవార్త :**

ఛత్తీస్‌ఘడ్‌లోని నక్సల్స్ ప్రభావిత నారాయణపూర్ జిల్లాలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో యూనిఫాంలో ఉన్న నక్సలైట్ మరోసారి మరణించిన సంఘటన చోటుచేసుకుంది. వివరాలలోకి వెళితే నారాయణపూర్, బీజాపూర్ జిల్లాల సరిహద్దులోని పల్లెవాయి హందవాడ ప్రాంతంలో ప్లాటూన్ నెంబర్ 16, ఇంద్రావతి ఏరియా కమిటీకు చెందిన సీనియర్ నక్సలైట్లు గుమిగూడి సమావేశం నిర్వహించడం ద్వారా పెద్ద సంఘటనకు ప్రణాళికలు రచిస్తున్నారనే సమాచారం మేరకు నారాయణపూర్, దంతెవాడ, బస్తర్ జిల్లాల డీఆర్‌జీ, బస్తర్ ఫైటర్స్, ఎస్‌టీఎఫ్ బృందాలు జాయింట్ నక్సల్ పెట్రోలింగ్ సెర్చ్ ఆపరేషన్‌కు నిర్వహించారు. ఈ ఆపరేషన్‌లో నక్సలైట్లు తారస పడడంతో ఇరువురి మధ్య కాల్పులు ప్రారంభమయ్యాయి. ఈ ఎన్‌కౌంటర్ మధ్యలో నక్సలైట్లు బ్యాక్‌ఫుట్‌పై వచ్చి పారిపోవడం జరిగింది. కాల్పుల అనంతరం సైనికులు సోదాలు నిర్వహించగా .. సైనికుల యూనిఫాం ధరించిన నక్సలైట్ మృతదేహాన్ని కొనుగోన్నారు. చుట్టూ చెల్లాచెదురుగా ఉన్న రక్తంను బట్టి సైనికులు తీవ్రంగా గాయపడినట్లు భావిస్తున్నారు.




# గుట్టపై ద్వైత అమ్మవారికి అభిషేకం

## భక్తులకు అన్నధానం... సాయంత్రం గుట్టపై రథోత్సవం

**మంగపేట మే24, ప్రభాతవార్త**



మంగపేట మండలంలోని మల్లూరు శ్రీహేమాచల లక్ష్మీనృసింహా స్వామి బ్రహ్మోత్సవాల్లో బాగంగా శుక్రవారం గుట్ట క్రింద ఉన్న ద్వైత అమ్మవారికి పూజారులు అభిషేకం నిర్వహించారు. అనంతరం స్వామి వారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. స్వామి వారికి తిరు కళ్యాణం అయిన మరుసటి రోజు ద్వైత అమ్మవారికి అభిషేకం చేయడం ఆనవాయితీ అందులో బాగంగానే శుక్రవారం అభిషేకం



నిర్వహించారు. అనంతరం గుట్టపై స్వామి వారికి పూజా కార్యక్రమాలను నిర్వహించారు. సాయంత్రం ఉత్సవ విగ్రహాలను అలంకరించి పల్లకిలో ఊరేగించారు. మల్లూరు గుట్టపై అన్నధాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**పోచమ్మ మైదాన్, మే 24, ప్రభాతవార్త**

వేసవి సెలవులు రావడంతో ప్రభుత్వ గర్ల్స్ హైస్కూల్ లష్కర్ బజార్ 1996-97 బ్యాచ్‌కు చెందిన 30 మంది పూర్వ విద్యార్థులు తమ పిల్లలతో కలిసి చిన్ననాటి స్నేహితులతో ఆత్మీయ సమ్మెళనంలో కలిశారు. శుక్రవారం ఓ ప్రయివేటు హాల్లో జరిగిన ఈ కార్యక్రమం తమను తాము మళ్లీ వృత్తిపరంగా, కుటుంబ పరంగా పరిచయాలు చేసుకుంటూ చిన్ననాటి జ్ఞాపకాలు నెమరు వేసుకున్నారు. ఆ మధుర క్షణాలు తిరిగి రావని, స్నేహ బంధాన్ని ఎవరూ మరవ కూడదని, ఒకరి గురించి ఒకరు తెలుసుకుంటూ కుటుంబ విషయాలు పంచుకున్నారు. పాఠశాల నుండి, కాలేజీ దశ వరకు ఎంతోమంది మంచి స్నేహితులుగా మిగిలి పోతారని, అటువంటి వారి స్నేహబంధాన్ని ఎవరూ మరువ కూడదని ఆత్మీయతను పంచుకున్నారు. ఆటపాటలతో సరదాగా గడిపారు.

# ఎమ్మెల్సీ ఎన్నికలపై కాంగ్రెస్ పార్టీ సన్నాహక సమావేశం

**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :**

రానున్న ఖమ్మం, వరంగల్, నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహంపై దుమ్ముగూడెం మండలం లక్ష్మీనగరం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు శుక్రవారం సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు లంకా శ్రీనివాసరావు మాట్లాడుతూ .. ప్రతి గ్రామంలో పట్టభద్రుల ఓటర్లను గుర్తించి కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి అయిన తీన్మార్ మల్లన్నకు ఓటు వేసే విధంగా కృషి చేయాలని ఆయన పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో తీన్మార్ మల్లన్న గెలుపుకు సైనికుల్లా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ సీనియర్ నాయకులు కుంజా శ్రీనివాసరావు, తెల్లం హరికృష్ణ, దర్శి సాంబశివరావు, మట్టా వెంకటేశ్వరరావు, సరియం వీర్రాజు, అన్నెం నారాయణమూర్తి, కెల్లా శేఖర్, గడ్డం బాలాజీ, తోటమళ్ల సంగీతరావు, లంకా రాంప్రసాద్, పిలకా వెంకటరమణారెడ్డి, లంకా శివకుమార్, కణితి సమ్మయ్య, జిలకర్ర వెంకటేశ్వరరావు, తోటమళ్ళ సుధాకర్, తదితర నాయకులు పాల్గొన్నారు.

# సాధారణ ప్రసవాల్లో జిల్లాను మొదటిస్థానం ఉంచాలి

**-జిల్లా వైద్యాధికారి కళావతిబాయి**

*మహబూబాబాద్,మే24,(ప్రభాతవార్త*

జిల్లాలో సాధారణ ప్రసవాలు పెంచేందుకు వైద్యసిబ్బంది కృషిచేస్తూ మహబూబాబాద్ జిల్లాను రాష్ట్రంలో మొదటిస్థానంలో ఉంచాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కళావతిబాయి తెలిపారు. శుక్రవారం ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో సూపరింటెండెంట్ శ్రీనివాస్‌తో కలిసి ఆమె మాట్లాడుతూ అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి జిల్లాలో సాధారణ ప్రసవాలు పెంచా లన్నారు. క్షేత్రస్థాయిలో సిబ్బంది మహిళ గర్భం ధరించినప్పటి నుండి ప్రసవం జరిగే వరకు సాధారణ ప్రసవాల కొరకు అవగాహన కల్పించాల్సిన అవశ్యకత ఉందన్నారు. గర్భిణీ స్త్రీలను తీసుకొచ్చే ఆశా కార్యకర్తలు ప్రభుత్వ ఆసుపత్రిలో నదుపాయాలు కల్పించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో



డిప్యూటీ డియంహెచ్‌వో అంబరీష, డాక్టర్ వెంకటరాములు, డాక్టర్ శ్రీవిద్య, ప్రోగ్రాం అధికారి బిందుశ్రీ, డాక్టర్ వీరన్న, డాక్టర్ చింతా రమేష్, సుదీర్‌రెడ్డి, డాక్టర్ మురళీధర్, డాక్టర్ దీప్తి, డాక్టర్ కరుణాకర్, ప్రసాద్, శ్రీనివాస్ తది తరులు పాల్గొన్నారు.

# అక్రమంగా తరలుతున్న గ్రానైట్

**మొదటి పేజీ తరువాయి :**



లారీలల్లో గ్రానైట్‌ను అక్రమంగా తరలిస్తూ వ్యాపా రస్తులు అక్రమ గ్రానైట్ దందాను దర్జాగా కొనసాగిస్తూ మూడుపువ్వులు, ఆరు కాయలు అన్నచందంగా కోట్లలో ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్నారు. దొడ్డిదారిన అనుమతులు లేకుండా పర్మిట్‌లు, వే బిల్లులు లేకుండానే తమ వ్యాపారాన్ని యధ్దేచ్ఛగా కొనసాగిస్తున్నారు. లారీలల్లో సామర్ధ్యానికి మించి సుమారు 15నుండి 20టన్నుల బరువును లారీలపై వేస్తూ పబ్లిక్ సంపద అయిన రోడ్లను ధ్వంసం చేస్తున్నారన్నారు. దీంతో ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్న సంఘటనలు కోకొల్లలుగా దర్శన మిస్తున్నాయి. అంతేగాకుండా గుంతలలో వాహ నాలు పడిపోయి అనేకమంది ప్రాణాలు కోల్పోయిన సంఘటనలు ఉన్నాయి. వాస్తవానికి ప్రభుత్వానికి పన్నుల రూపంలో డబ్బులు చెల్లించినా దాఖలాలు లేవు. మరిపెడ మున్సిపాలిటి కేంద్రం నుండి ప్రతి రోజు వందలాది లారీలు గ్రానైట్ లారీలు లోడుతో నిత్యం వెళ్తున్నా అధికారులు చూసి చూడనట్లు వ్యవహరించడంతో మండల ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గ్రానైట్ లారీలను అప్పుడప్పుడు అధికారులు పట్టుకొని నామమాత్రపు కేసులు పెడుతున్నారు. గట్టి చర్యలు తీసుకున్న దాఖలాలు ఇప్పటి వరకు ఏనాడు కనిపించలేదు. గ్రానైట్ లారీలను పూర్తిస్థాయిలో తనిఖీలు చేయడంలో సంబందిత మైనింగ్, ఆర్టీఏ, పోలీస్, రెవెన్యూ అధికారులు పూర్తిగా విఫలమయ్యాయరని మున్సిపల్ ప్రజలతో పాటు మండలంలోని వివిధ గ్రామాల ప్రజల నుండి జోరుగా వాదనలు వినిపిస్తున్నాయి. అధికారులు అమ్యమ్యాలకు అలవాటు పడకుండా ప్రభుత్వానికి ఆదాయం వచ్చే విధంగా చర్యలు తీసుకోవడంతో పాటు రోడ్లు ధ్వంసం కాకుండా ప్రమాదాల బారి నుండి వాహనదారులను కాపాడాలని ప్రజలు వేడుకుంటున్నారు.

## అధిక ధరలకు అమ్ముతున్న విత్తన షాపు యజమానులపై చర్యలు తీసుకోవాలి

**- డిఆర్ఓ శ్రీనివాసులుకి వినతిపత్రం**

**- తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కన్వీనర్ సోమిడి శ్రీనివాస్**

*వరంగల్ కలెక్టరేట్, మే 24, (ప్రభాతవార్త :*



రైతులు విత్తనాలు సీజన్ ప్రారంభం అవుతున్నందున విత్తనాల కోసం రైతులు షాప్‌ల వద్ద బార్లు తీరుతున్నారు. ఇదే అదునుగా చేసుకొని షాప్ యజమానులు ఇష్టం వచ్చిన రీతిలో ధరలకు విత్తనాలు విక్రయిస్తుంటే చూడనట్లు వ్యవహరిస్తూన్నారని, వ్యవసాయ అధికారుల పర్యవేక్షణ కరువైందని ఆవేదన వ్యక్తం చేశారు. అంతకు శుక్రవారం వరంగల్ జిల్లా డిఆర్‌ఓ శ్రీనివాసులుని కలిసి అగ్రికల్చర్ వాళ్ల పర్యవేక్షణ చేయడం లేదని వినతిపత్రం అందించడం జరిగింది. ఈ సందర్భంగా సంఘ రాష్ట్ర కన్వీనర్ సోమిడి శ్రీనివాస్, సోమ రామ్మూర్తి సంఘ సలహాదారులు మాట్లాడుతూ...1993 సంవత్సర కాలంలో డాంకెల్ ప్రతిపాదన అనే పేరుతో బౌల జాతి కంపెనీల విత్తనాలను దిగుమతి చేస్తూ రైతులకు దిగుబడులు పెరుగుతాయని పాలకులు చెబుతూ వస్తున్నారు. ఈ కాలంలో విత్తనాలు ఎలాంటి కల్తీవి లేకుండా తమ విత్తనాన్ని తామే తయారు చేసుకునే విధంగా ఉండేవని. రైతులు బౌల జాతి కంపెనీల విత్తనాలను భారతదేశంలో దిగుమతి చేయడం వలన రైతులు అట్టి కంపెనీల విత్తనాలను కొనవలసి పరిస్థితి ఏర్పడిందని అన్నారు. దీనితో కొంతమంతి షాపులో యజమానులు నకిలీ విత్తనాలు తయారు. దీనితో కొంతమంది షాపులో యజమానులు నకిలీ విత్తనాలు తయారు చేస్తూ రైతులకు విక్రయిస్తున్నారని, దీనిపై ప్రభుత్వం దృష్టి పెట్టడం లేదని, ఇందులో ఏది మంచివో. ఏవి నకిలీవో...తెలియని అయోమయ పరిస్థితిలో రైతులు ఉంటున్నారని సూచించారు. ఈ విత్తనాలు సుమారుగా 4 నుంచి 6 నెలల దాక అట్టి విత్తనం పూత...కాత...లేకుండా ఉంటుందని, అప్పటికే రైతు అనేక రకాలుగా వేల రూపాయలు భూమి చదును నుండి పంట వచ్చేవరకు లక్షల రూపాయలు పెట్టుబడి పెడుతున్నారని, ఆ తర్వాత నకిలీవి అని తెలియడానికి పంట సరిగా రాకపోవడమే కారణం అవుతుంది. కాపు రావడంలేదని షాపు యజమానులను అడగగా మాకు ఎలాంటి సంబంధం లేదు మేము మీకు ఎలాంటి గ్యారెంటీ ఇవ్వలేము అనే విధంగా ప్రైవేట్ వ్యాపారస్తులు కంపెనీలు చేతులు ఎత్తేస్తున్నాయి. దీనివలన మన వ్యవసాయ రంగం వెనుకబడి పోవడానికి ఇదో కారణం రైతు అప్పులతో కూరుకుపోవడం ఇది బలమైన కారణం అవుతుంది. బౌల జాతి విత్తనాల కంపెనీలు ఒక 10 గ్రాముల ప్యాకెట్ ధర వేల రూపాయల్లో ఉంటుంది. అధిక దిగుబడులు వస్తాయని రైతులను నమ్మించి అధిక ధరలకు విక్రయిస్తే రైతుల నుండి వేల రూపాయలు వసూలు చేస్తున్నారని. ఇలాంటి పరిస్థితుల్లో నష్టపోయే పరిస్థితి వస్తుంది. రైతుకు మొదటగా విత్తనమే నకిలీవి లేకుండా నాణ్యమైన విత్తనాలు సరసమైన ధరలకు అందిస్తే రైతుకు నష్టం అనేది 50 శాతం మాత్రమే నష్టపోతాడు దీనివలన రైతుకు ఆదాయం పెరిగే అవకాశాలు ఏర్పడతాయని సూచించారు. వరంగల్ జిల్లాలోని అనేక విత్తనాల షాపు యజమానులు విత్తనాలు దొరకవు అని నేపంతో అడ్వాన్సునలు రైతు దగ్గర కట్టించుకునే విధంగా షాపు యజమానులు ప్రయత్నిస్తున్నారు. మార్కెట్లో విత్తనం రైతు అడిగిన విత్తనము లేదని పేరుతో ఎక్కువ దరకు అమ్ముకునే ప్రయత్నాలు కొనసాగిస్తున్నాయి. వ్యవసాయ శాఖ పర్యవేక్షణ షాపులపై కరువైంది నకిలీ విత్తనాలు, ఎక్కువ ధరకు అమ్ముతున్న వ్యాపారస్తులపై చట్టపరమైన చర్యలు తీసుకొని రైతులకు న్యాయం చేయవలసిందిగా ప్రభుత్వ అధికారులను ఈ సందర్భంగా తెలంగాణ రైతు సంఘం కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఓదెల రాజయ్య జిల్లా ప్రధాన కార్యదర్శి, ఊరటి హంసల్ రెడ్డి, నల్ల విజేందర్ రెడ్డి, సిరుల రవీందర్, మొకిడే పేరయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రం తనిఖీ చేసిన డిఏఓ

**దళారులను నమ్మి రైతులు మోసపోవద్దు**

**జిల్లా వ్యవసాయాధికారి విజయ చంద్ర**

*వెంకటాపూర్, మే 24, (ప్రభాతవార్త :*



ములుగు జిల్లా వెంకటాపూర్ మండలంలోని వెళ్తుర్లపల్లి, నర్సాపూర్ గ్రామాలలో మండల వ్యవసాయాధికారి ఎం. కళ్యాణి ఆధ్వర్యంలో జిల్లా వ్యవసాయాధికారి విజయ చంద్ర ధాన్యం కొనుగోలు కేంద్రాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన రైతులతో మాట్లాడుతూ వరికోతల సమయంలో వర్షాలు పడ్డప్పుడు మొలకెత్తకుండా ఉప్పునీరు ద్రావణం పిచికారి చేయాలని ఆయన సూచించారు. ప్రభుత్వ నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ ధాన్యం కొనుగోలు కేంద్రాల వారికి సహకరించాలని, ధాన్యం కొనుగోలు కేంద్రాలలోనే విక్రయించాలని, దళారులను నమ్మి మోసపోవద్దని తెలిపారు. రైతులకు గిట్టుబాటు ధర కల్పించేందుకు వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రభుత్వం ఏర్పాటు చేసిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈఓలు, ధాన్యం కొనుగోలు కేంద్రం నిర్వాహకులు, పాల్గొన్నారు.

## విత్తన ఎరువుల దుకాణాలను తనిఖీ చేసిన వ్యవసాయాధికారులు

*వెంకటాపూర్, (ప్రభాతవార్త :*



ములుగు జిల్లా వెంకటాపూర్ మండలం లోని పలు విత్తన ఎరువుల దుకాణాలను మండల వ్యవసాయాధికారిణి ఎం. కళ్యాణి ఆధ్వర్యంలో ఏడి కె. శ్రీపాల్ శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విత్తన డీలర్లు విత్తన ప్యాకెట్లను రాగానే వ్యవసాయాధికారులకు తెలియజేయాలని, ప్రతి రైతుకు రశీదు ఇవ్వాలని, రోజు వారీగా రిజిష్టర్‌లో నమోదు చేయాలని తెలిపారు. దుకాణం ఎదుట ఆయా విత్తనాల నిల్వలు, స్టాక్ వివరాలు రికార్డులు. ఎమ్మార్పీ ధరల పట్టిక రైతులకు అర్థమయ్యే విధంగా ప్రదర్శించాలని ఆయన పేర్కొన్నారు. ఈ సంద ర్భంగా మండల వ్యవసాయాధికారిణి ఎం. కళ్యాణి మాట్లాడుతూ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం వెంకటాపూర్‌లో జీలుగ విత్తనాలు సబ్సిడీపై ఉన్నాయని, ఒక బస్తా 30 కిలోలు సబ్సిడీ ధర రూ. 1,116 లు అని, అవసరమైన వారు వ్యవసాయాధికారి కార్యాలయంలో సంప్రదించ వచ్చునని తెలిపారు.

## ప్రశాంతంగా ముగిసిన

# పాలిటెక్నిక్ ప్రవేశ పరీక్ష

*మహబూబాబాద్ నెహ్రూసెంటర్,మే24,(ప్రభాతవార్త*



పాలిటెక్నిక్ ప్రవేశపరీక్ష శుక్రవారం ప్రశాంతంగా ముగిసింది. ఉదయం 11గంటల నుండి మధ్యాహ్నం 1.30గంటల వరకు నిర్వహించిన పాలిసెట్ ప్రవేశ పరీక్ష కొనసాగింది. మహబూబాబాద్‌లోని ఆరు సెంటర్‌లలో మొత్తం 1609మంది విద్యార్థులకు గాను బాలురు 784, బాలికలు 645మంది విద్యార్థులు హాజరయ్యారు. ఈ పర్యవేక్షణలో సాంకేతిక విద్యాశాఖ జిల్లా కోఆర్డినేటర్ డి.శోభారాణి, ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డి.రాజు, ప్రత్యేక పరిశీలకులు ఎం.చంద్రప్రకాష్, శ్రీరాములు, నర్సయ్య, యాకుబ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# దేశం మెచ్చిన నాయకుడు మోదీ



*నర్సంపేట, మే 24, ప్రభాతవార్త*

–దేశ ప్రధాని మోడి భారత దేశాన్ని ప్రపంచ స్థాయిలో పేరు తెచ్చాడని దేశం మెచ్చిన నాయకుడిగా పేరుగాంచాడని బిజెపి నాయకుడు, మాజీ మంత్రి ఈటెల రాజేందర్ అన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా శుక్రవారం పట్టణంలోని పద్మశాలి భవన్‌లో పట్టభద్రుల ఆత్మీయ సమ్మేళనం జరిగింది. ఈ సందర్భంగా ఈటెల రాజేందర్ మాట్లాడుతూ ఒకప్పుడు దేశ రక్షణ కోసం సరిహద్దుల్లో ఉండి పోరా డాలంటే బయపడే సైనికులు నేడు ధైర్యంగా సరిహద్దుల్లో కాపుకాస్తున్నారంటే అదే మోడి వల్లే అన్నారు. నేడు జమ్ముకాశ్మీర్‌లో స్వేచ్ఛ వాయువులు వీస్తున్నాయంటే బిజెపి ప్రభుత్వ ఘనతే అన్నారు. భారతదేశాన్ని ఆర్థికంగా ముందుకు నడిపిన ఘనత మోడిదే అన్నారు. ఆర్థిక వృద్ధి రేటులో 11వ స్థానంలో ఉన్న దేశాన్ని ఐదో స్థానానికి తెచ్చాడన్నారు. దేశంలో డిజిటల్ వ్యవస్థ అభివృద్ధి చెందడానికి మోడి ఎంతో కృషి చేశాడన్నారు. పేదింటి కళ నెరవేరడం కోసం దేశంలో నాలుగు కోట్ల మందికి ఇల్లు నిర్మించాడని స్వచ్ఛభారత్ కార్యక్రమంలో భాగంగా దేశవ్యాప్తంగా 12 కోట్ల కుటుంబాలకు మరుగుదొడ్లు నిర్మించాడన్నారు. దేశంలో నిరుపేదలు మూడు పూటల అన్నం తినడం కోసం రేషన్‌దుకాణాల ద్వారా ఉచిత బియ్యం అందించేది మోడి ప్రభుత్వమే అన్నారు. దేశవ్యాప్తంగా రహదారులు అభివృద్ధి చెందాయంటే అది బిజెపి ప్రభుత్వ గణతే అన్నారు. పదేండ్ల పాలనలో మాజీ ముఖ్యమంత్రి కేసిఆర్ రాష్ట్రాన్ని అదోగతి పాలు చేశాడని ఇప్పుడు కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన ఐదు నెలల్లోనే రేవంత్‌రెడ్డి రాష్ట్రాన్ని అదోగతి పాలు చేసే పరిస్థితులు నెలకొన్నాయన్నారు. దేశం, రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే బిజెపి పాలన అవసరమని ఎమ్మెల్సీగా బిజెపి అభ్యర్థి ప్రేమేందర్‌రెడ్డిని గెలిపించాల్సి న అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో రాజ్యసభ సభ్యుడు గరికపాటి మోహన్‌రావు, మహబూబాబాద్ పార్లమెంట్ అభ్యర్థి అజ్మీర సీతారామ్‌నాయక్, ఎమ్మెల్సీ అభ్యర్థి ప్రేమేందర్‌రెడ్డి, రాణి రుద్రమ, ఎర్రబెల్లి ప్రదీప్‌రావు, రాణా ప్రతాప్‌రెడ్డి, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# వరంగల్ వార్త

## ప్రశాంతంగా వరంగల్ పాలీసెట్ - 2024 పరీక్ష

**- జిల్లా కో-ఆర్డినేటర్ డా॥ బైరి ప్రభాకర్**

*వరంగల్ కలెక్టరేట్, మే 24, ప్రభాతవార్త :*



రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించిన పాలీసెట్–2024 పరీక్షలు శుక్రవారం వరంగల్ జిల్లాలో ప్రశాంతంగా ముగిసింది. వరంగల్ నుండి 3100 అబ్బాయిలకు 2829 మంది హాజరైయ్యారని, మొత్తంగా 5624 మందికి 5121 మంది హాజరై 91.05 శాతం నమోదు కావడం జరిగింది ఈ పరీక్షలను వరంగల్, హనుమకొండ నగరాలలోని 12 పరీక్షా కేంద్రాలలో నిర్వహించారని జిల్లా కో - ఆర్డినేటర్ డా॥ బైరి ప్రభాకర్ తెలిపారు. ఈ పరీక్షకు ఎస్బిటిఈటీ నుండి స్పెషల్ అబ్జర్వర్ గా టి. కృష్ణవేణి నియమితులైయ్యారని, హనుమకొండ జిల్లా నుండి భీమదేవరపల్లి ఎంఈఓ ఏ. వెంకటేశ్వర్ రావు, బి. వేణుగోపాల్ ఏఈ, రెవెన్యూ డిపార్ట్‌మెంట్, క్రిష్టచారి ఆర్ఎస్ఐ పోలీస్ డిపార్ట్‌మెంట్ వారు స్పెషల్ స్క్వాడ్‌గా విధులు నిర్వహించి పరీక్షా సక్రమంగా జరుగుటకు సహకరించాలని అందుకు ప్రభుత్వ పాలిటెక్నిక్ ప్రధానాచార్యులు జిల్లా కో– ఆర్డినేటర్ డా బైరి ప్రభాకర్ వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ పరీక్షా సక్రమంగా నిర్వర్తించుటకు సహకరించిన జిల్లా కలెక్టర్, పోలీస్ కమీషనర్, డి.ఈ.ఓ, టీఎస్ ఎస్పీడీసీఎల్, టీజీ ఆర్టీసీ, డిఎం హెచ్ ఓ, జి డబ్ల్యూ ఎంసి, అధికారులకు అసిస్టెంట్ కో–ఆర్డినేటర్ డా.జి. నటరాజ శేఖర్‌కు కో– ఆర్డినేటర్ కృతజ్ఞతలు తెలిపారు. అలాగే అన్ని సెంటర్ల చీఫ్ సూపర్డెంట్ అబ్జర్వర్స్‌కు, బందోబస్త్ సిబ్బందికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను సాధించాలి

**-మంచిగా చదువుకుంటే..అవకాశాలు అందివస్తాయి..**

**-జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా**

*ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి*



విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను సాధించాలని జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా తెలిపారు. శుక్రవారం ఐడిఓసి కార్యాలయపు మిని సమావేశపు హాలులో ఈ సంవత్స రం మార్చి 2024 లో జరిగిన 10వ తరగతి పబ్లిక్ పరీక్షలో 10/10 జిపిఏ సాధించిన ఊరుగొండ సాహిత్య, జడ్పిపి సెకండరీ పాఠశాల, పెద్దపూర్, కొత్తురి అంజన, కెజిబివి, చిట్యాల, గంధం అక్షయ, ముత్యాల అభినయ, మహాత్మా జ్యోతిబా పూలే బిసి రెసిడెన్షియల్ బాలికల పాఠశాల, గాంధీనగర్ లకు టాబ్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ విద్యార్థులు, వారి తల్లిదండ్రులతో ముకాముఖీ నిర్వహించి భవిష్యత్ లో ఏమి కావాలనుకుంటున్నారని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మంచిగా చదువుకుంటే అవకాశాలు అందివస్తాయని తెలిపారు. విద్య మాత్రమే మనిషిని ఉన్నతస్థితికి చేర్చగలదని మంచిగా చదివి మీ తల్లిదండ్రులకు, జిల్లాకు పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని ఆయన పేర్కొన్నారు. మారుమూల గ్రామల నుండి ఉన్నత చదువులకు పట్టణాలకు వెళుతున్నారని సౌకర్యాలు, ఎంకరేజ్మెంట్ చేయడం వల్ల మరింత అంకితభావంతో విద్యాభ్యాసం చేస్తారని ఆయన అన్నారు. ఇంటర్మీడియట్ లో సబ్జెక్ట్ పెరుగుతుందని కృషి, పట్టుదల, అంకితభావం, సబ్జెక్టులో మెలుకవలు సాధించాలని ఆయన సూచించారు. ఆసక్తి అంకితభావం, హార్డ్ వర్క్ మాత్రమే మనిషిని ఉన్నత శిఖరాలకు చేర్చగలవని ఆయన ఆకాంక్షించారు. ఎంచుకున్న చదువులో మంచిగ రాణించాలంటే అందుకు కృషి, పట్టుదలతో పాటు సబ్జెక్టుల్లో పట్టు సాధించాలని అక్కడ ఉచిత విద్య అందిస్తారని ఎలాంటి ఖర్చులు ఉండవని ఆయన పేర్కొన్నారు. మంచి కంపెనీలు, ప్రభుత్వ శాఖల్లో చక్కటి ఉద్యోగం లభిస్తుందని తద్వారా మంచి వేతనం వస్తుందని తెలిపారు. మంచిగా చదువుకుంటే అవకాశాలు వాటంతట అవే వస్తాయని ఆయన పేర్కొన్నారు. ఉన్నత చదువులకు ఆటంకాలు ఏర్పడకుండా ఉండాలంటే విద్యార్థులు సామాజిక మాధ్యమాలకు దూరంగా ఉండాలని ఆయన సూచించారు. విద్యార్థులు చదువు అనే జర్నీ చేస్తున్నారని అందులో రాణించాలంటే ఒక తపన ఉండాలని అన్నారు. చాలా పోటి ఉంటుందని ఆకుంఠిత దీక్షతో తట్టుకొని ఉన్నత స్థాయికి చేరాలని ఆయన పేర్కొన్నారు. ఒత్తిడి లేకుండా ఇష్టంగా చదవాలని, అప్పుడే అనుకున్న లక్ష్యాన్ని సాధించగలరని అన్నారు. మీకు అందజేస్తున్న ఈ ట్యాబులు మీ ఉన్నత చదువులకు ఉపయోగపడగాయని సద్వినియోగం చేసు కొవాలని ఆయన సూచించారు. భవిష్యత్తు జీవితంలో జాగ్రత్తగా ఉండాలని, లక్ష్యాన్ని సాధించడానికి నిర్విరామ కృషి చేయాలని ఆయన పేర్కొన్నారు. ఐఏఎస్, ఐపీఎస్, సాఫ్ట్‌వేర్ ఇంజనీర్లు, శాస్త్రవేత్తలుగా ప్రజలకు సేవలు అందించే స్థాయికి ఎదగాలని ఆయన ఆకాంక్షించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, డిఈఓ రామ్ కూమార్, కిషన్ రావు, విద్యార్థులు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు ఆర్థిక ప్రగతి సాధించాలి

**మొదటి పేజి తరువాయి :**



కలెక్టర్ షేక్ రిజ్వాన్ భాషా అన్నారు. శుక్రవారం జనగామ మండలం పెంబర్తి గ్రామంలోని మహిళా మండల భవనంలో స్కూల్‌యూనిఫామ్ దుస్తుల మహిళాశక్తి కుట్టు కేంద్రాన్ని స్థానిక సంస్థలు అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్‌తో కలిసి కలెక్టర్ సందర్శించారు. ఈసందర్భంగా పెంబర్తి గ్రామ మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో మహిళలు కుడుతున్న విద్యార్థుల యూనిఫామ్ దుస్తులను కలెక్టర్ పరిశీలించారు. నాణ్యత ప్రమాణాలతో యూనిఫాంలు నిర్ణీత సమయంలో అందచేయాలని తెలిపారు. ఈ సందర్భంగా మహిళలు కుట్టిన యూనిఫామ్‌ను విద్యార్థినికి ధరింపచేసి ప్రత్య క్షంగా పరిశీలించారు. అనంతరం డీఆర్‌డీవో వివరిస్తూ 3,117స్కూల్ యూనిఫామ్ దుస్తులు కుట్టించి ఇవ్వడానికి సిద్దెంకి, పెద్దపహాడ్, చౌడారం, పెంబర్తి కేంద్రాలలో ఇవ్వడం జరిగిందని, ఇప్పటివరకు 800యూనిఫామ్ దుస్తులు కుట్టడం జరిగిందన్నారు. జూన్ 5వ తేదీ లోపు ఇచ్చేందుకు కృషి చేస్తున్నామన్నారు. ఈసందర్భంగా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా బలోపేతం కావాలన్నదే ప్రభుత్వ ధ్యేయమని, అందు కొరకే యూనిఫామ్ దుస్తులు కుట్టే బాధ్యతను మహిళలకే అప్ప గించినట్లు తెలిపారు. కలెక్టర్ వెంట జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి మొగులప్ప, ఎంపీడీవో సంపత్, ఏపీఎం కవిత, సీసీలు శ్రీనివాస్, శంకర్, స్వప్న తదితరులు పాల్గొన్నారు.

# సీఈఐఆర్ పోర్టల్ ద్వారా బాధితులకు 19సెల్‌ఫోన్‌ల అప్పగింత

**-ఏసీపీ అంకిత్‌కుమార్ శంఖ్వార్**

*జనగామ టౌన్, మే 24 ప్రభాతవార్త :*

పోయిన సెల్‌ఫోన్లను సీఐఈఆర్ పోర్టల్ ద్వారా తిరిగి పొందే అవకాశం ఉందని జనగామ ఏసీపీ అంకిత్‌కుమార్ శంఖ్వార్ ఐపీఎస్ తెలిపారు. జనగామ పోలీస్‌స్టేషన్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సీఈఐఆర్ పోర్టల్ ద్వారా ట్రేస్ చేసిన 19మొబైల్ ఫోన్లను శుక్రవారం ఏసీపీ అంకిత్‌కుమార్ శంఖ్వార్ చేతుల మీదుగా సంబంధిత మొబైల్ యజమానులకు అందచేశారు. అనంతరం ఏసీపీ అంకిత్‌కుమార్ మాట్లాడుతూ ఎవరైనా తమ సెల్‌ఫోన్లను పోగొట్టుకున్నా చోరీకి గురైన బాధితులు తక్షణమే సెంట్రల్ ఎక్విప్మెంట్ ఐడెంటిటీ రిజిస్టర్ (సీఈఐఆర్) వెబ్‌సైట్‌లో వివరాలు నమోదు చేస్తే పోయిన సెల్‌ఫోన్లను తిరిగి పొందే అవకాశం ఉందని తెలియచేశారు. టెలికాం మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో ప్రవేశెట్టిన సీఈఐఆర్ వెబ్‌సైట్ ఉపయోగించి ఎవరైతే మొబైల్ ఫోన్ పోగొట్టుకున్నారో వారు మొదట అదే నంబర్‌తో నూతన సిమ్ తీసుకొని మీసేవలో మొబైల్ లాస్ట్ అప్లికేషన్ దరఖాస్తు చేసుకోవాలని, తదుపరి " డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు.సీఈఐఆర్,జిఓవి.ఇన్ " వెబ్‌సైట్‌లో లాగిన్ చేసి అందులో రిక్వెస్ట్ ఫర్ బ్లాకింగ్ లాస్ట్ /స్టొలెన్ మొబైల్ లింక్‌ను క్లిక్‌చేసి పోయిన సెల్‌ఫోన్ ఐయంఈ నంబర్ కంపెనీ పేరు మోడల్, కొనుగోలు చేసిన రశీదు, మీసేవ దరఖాస్తు రశీదు నంబర్‌ను అప్‌లోడ్ చేసి మొబైల్ ఏరోజు ఎక్కడ పోయింది, రాష్ట్రం, జిల్లా, పోలీస్‌స్టేషన్ వివరాలు నమోదుచేస్తూ చివరగ వినియోగదారుడి పేరు, చిరునామా, గుర్తింపుకార్డు, ఈ–మెయిల్ ఐడీని నమోదు చేయాల్సి ఉంటుందన్నారు. తద్వారా పోయినా మొబైల్ యొక్క ఐఎంఈఐ నంబర్ బ్లాక్ అవుతుందని, ఇదంతా పూర్తయిన తరువాత తమపరిధిలోని స్థానిక పోలీస్‌స్టేషన్‌లో సమాచారం అందించాలని ఏసీపీ తెలియచేశారు. ఈసందర్భంగా పోగొట్టుకున్న తమ సెల్‌ఫోన్లను తిరిగి ట్రేస్ చేయడంలో ప్రతిభ కనబరిచిన కానిస్టేబుల్ సురేష్‌ను ఏసీపీ అంకిత్‌కుమార్, సీఐ రఘుపతిరెడ్డి ప్రత్యేకంగా అభినందించారు. ఇప్పటి వరకు సీఈఐఆర్ పోర్టల్ ద్వారా 120సెల్‌ఫోన్లను ట్రేస్ చేసి తిరిగి సంబంధిత యజమానులకు అందచేయడం జరిగిందని, అదేవిధంగా పోగొ ట్టుకున్న తమ ఫోన్లను తిరిగి అందచేసిన జనగామ పోలీస్‌లకు ఫోన్ పొందిన యజమానులు కృతజ్ఞతలు తెలియచేశారు. కార్యక్రమంలో సీఐ ఎల్.రఘుపతిరెడ్డి, టెక్నిషియన్ టీం రైటర్ ఐలపాక సురేష్, గుడెల్లి రమేష్‌తోపాటు సిబ్బంది పాల్గొన్నారు.



# ప్రారంభమైన ఇంటర్మీడియట్ అడ్వాన్స్ సప్లమెంటరీ పరీక్షలు

## డీఐఈవో ఆంజనేయరాజు

**జనగామ టౌన్, మే 24 ప్రభాతవార్త :** ఇంటర్మీడియట్ ప్రథమ, ద్వితీయసంవత్సరం అడ్వాన్స్ సప్లమెంటరీ పరీక్షలకు మొత్తం 65మంది విద్యార్థిని విద్యార్థులు గైర్హాజరైనట్లు డీఐఈవో ఆంజనేయరాజు తెలిపారు. ఈసందర్భంగా డీఐఈవో మాట్లాడుతూ శుక్రవారం నుంచి ఇంటర్మీడియట్ అడ్వాన్స్ సప్లమెంటరీ పరీక్షలు ప్రారంభం కాగా, ఉదయం 9గంటల నుంచి మధ్యాహ్నం 12గంటల వరకు జరిగిన ఇంటర్ ప్రథమ సంవత్సరం జనరల్ విద్యార్థులు మొత్తం 492మంది హాజరు కావాల్సి ఉండగా 28మంది విద్యార్థులు గైర్హాజరు కాగా 464మంది విద్యార్థులు పరీక్షలకు హాజరైనట్లు తెలిపారు. అలాగే ఒకేషనల్ పరీక్షలకు హాజరు కావాల్సిన మొత్తం విద్యార్థులు 280మంది పరీక్షలు రాయాల్సి ఉండగా 23మంది విద్యార్థులు గైర్హాజరు కాగా 257మంది విద్యార్థులు పరీక్షలకు హాజరైనట్లు తెలిపారు. అదేవిధంగా మధ్యాహ్నం 2.30గంటల నుంచి సాయంత్రం 5.30గంటల వరకు జరిగిన ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం జనరల్ విద్యార్థులు మొత్తం 264మంది విద్యార్థులకు గాను 13మంది విద్యార్థులు పరీక్షలకు గైర్హాజరు కాగా 251మంది హాజరయ్యారు. అలాగే ఒకేషనల్ పరీక్షలకు మొత్తం విద్యార్థులు 77మంది పరీక్షలు రాయాల్సి ఉండగా ఒకరు గైర్హాజరు కాగా 76మంది విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారని తెలిపారు. శుక్రవారం ఉదయం జరిగిన ప్రథమ సంవత్సరం జనరల్, ఒకేషనల్ పరీక్షలకు విద్యార్థుల సంఖ్య 772మంది విద్యార్థులకు గాను 51మంది విద్యార్థులు గైర్హాజరు కాగా, 721మంది విద్యార్థులు



హాజరయ్యారని తెలిపారు. అదేవిధంగా మధ్యాహ్నం ద్వితీయ సంవత్సరం జనరల్, ఒకేషనల్ పరీక్షలకు విద్యార్థుల సంఖ్య 341మంది విద్యార్థులకు గాను 14మంది విద్యార్థులు గైర్హాజరు కాగా 327మంది విద్యార్థులు పరీక్షలకు హాజరైనట్లు తెలియచేశారు.

# జనగామ వార్త



జనగామ టౌన్, పాలకుర్తి,దేవరుప్పల,తరిగొప్పుల, లింగాలఘణపురం

# మాజీమంత్రి ఈటెలకు సన్మానం చేసిన బీజేపీ నాయకులు



**పాలకుర్తి, మే 24 ప్రభాతవార్త :** పాలకుర్తి మండలం తొర్రూరు పట్టణ కేంద్రంలో పట్టభద్రుల ఆత్మీయ సమ్మేళనానికి వచ్చినటువంటి మాజీ మంత్రి, బీజేపీ రాష్ట్రనాయకులు ఈటెల రాజేందర్‌కు మండలకేంద్రానికి చెందిన బీజేపీ నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు లేగ రామ్మోహన్‌రెడ్డి, పాలకుర్తి ప్రబారి కాశిరెడ్డి భాస్కర్‌రెడ్డి, జనగామ జిల్లా ప్రధాన కార్యదర్శి కర్ర శ్రీనివాస్‌రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు దొంగరి మహేందర్, నియోజకవర్గ కన్వీనర్ పూసల శ్రీమాన్, మండల అధ్యక్షులు దుంపల సంపత్, మంచినీళ్ల ఉపేందర్‌రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శులు పెనుగొండ సోమేశ్వర్, మారం రవి, కరుదుల నిరంజన్, పట్టణ అధ్యక్షులు పబ్బ సంతోష్, గోనె అమరేందర్, శాతాపురం మాజీ సర్పంచ్ దేవరాజు, ఎఫ్ఎస్‌సీ ఎస్ డైరెక్టర్ ఈర్లరాజు, సమ్మయ్యచారి, కుదురు మహేందర్, అనిల్, రాజు,మండల నాయకులు పాల్గొన్నారు.

# ప్రేమేందర్‌రెడ్డిని పట్టభద్రులు ఆశీర్వదించాలి

**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :** ప్రేమేందర్‌రెడ్డిని పట్టభద్రులు ఆశీర్వదించాలని బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు బేజాడి బీరప్ప కోరారు. ఖమ్మం, వరంగల్, నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో గుజ్జుల ప్రేమేందర్‌రెడ్డిని గెలిపించాలని జనగామ నియోజకవర్గం మండలాల్లో బేజాడి బీరప్ప విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉన్నత ఆదర్శ భావాలు కలిగిన వ్యక్తి విద్యావంతులు, నిజాయితీ పరులు నమ్మిన సిద్ధాంతంకోసం జీవితాన్ని త్యాగంచేసిన విలక్షణ రాజకీయనాయకుడు ప్రేమేందర్‌రెడ్డి పట్టభద్రులు ఆశీర్వదించాలని కోరారు. రాజకీయాల్లో చెడు వ్యక్తులు, స్వార్థపరులు మోసగాళ్లు ఉంటే మాత్రం మొత్తం సమాజమే చెడిపోయే ప్రమాదం ఉంది కాబట్టి నిజాయితీ పరులు, ప్రజాసేవపట్ల అంకితభావం గల సీనియర్‌రాజకీయ నాయకుడు పెద్దలసభలో ఉండాలని అన్నారు. అందరికి సుపరిచితులు నలబై ఏళ్లుగా రాజకీయాల్లో క్రియాశీలంగా ఉండి పోటీపడుతున్న అభ్యర్థుల్లో అన్ని సమస్యలపై అవగాహన ఉన్న ఏకైక వ్యక్తి ప్రేమేందర్‌రెడ్డి మాత్రమే అన్నారు. జనగామ జిల్లాలో నిరుద్యోగం విలయతాండవం చేస్తుందని, టీఆర్ఎస్, కాంగ్రెస్‌పార్టీలు యువతను మోసం చేశాయని, జిల్లాకేంద్రంలో స్టడీ సర్కిల్ పెట్టలేని దౌర్భాగ్యపు పాలన ఈరెండుపార్టీలదన్నారు. జీవో నెంబర్ 46, జీవో 317మీద మాట మార్చింది



నేటి కాంగ్రెస్ ప్రభుత్వం, మేనిఫెస్టోలో పెట్టినట్లు జాబ్ క్యాలెండర్ పత్తాలేదని, ప్రభుత్వ ఉద్యోగులకు డీఏ ఊసే లేదని, కాబట్టి విజ్ఞులైన పట్టభద్ర సోదరులు ఆలోచించి విలువైన ఓటుహక్కును వినియోగించుకోవాలని కోరారు. ఈనెల 27న జరిగే ఎన్నికల్లో సీరియల్ నెంబర్ 1పై గల గుజ్జుల ప్రేమేందర్‌రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటువేసి ఒక మంచి ఆదర్శ భావాలుగల నిజాయితీ నాయకుడిని కాపాడుకోవాలని అన్నారు. కార్యక్రమంలో మండల అధ్యక్షులు నరేందర్‌రెడ్డి, మండల సీనియర్ నాయకులు పెండెం నాగేష్, కురిల్లా వెంకన్న పాల్గొన్నారు.

# అసిస్టెంట్ రిజిస్ట్రార్ అశోక్‌బాబును సస్పెండ్‌చేయాలి



**ఎడ్యుకేషన్ కేయూ, మే 24 ప్రభాతవార్త :** కేయూలో భూకబ్జాలకు పాల్పడిన పెండ్లి అశోక్‌బాబును వెంటనే సస్పెండ్ చేయాలని ఏబీవీపీ జాతీయకార్యవర్గ సభ్యులు మాచర్ల రాంబాబు కేయూ రిజిస్ట్రార్ ప్రొ.మల్లారెడ్డిని డిమాండ్‌చేశారు. ఈమేరకు రిజిస్ట్రార్‌కు శుక్రవారం వినతిపత్రం సమర్పించారు. అనంతరం రాంబాబు మాట్లాడుతూ అసిస్టెంట్ రిజిస్ట్రార్‌గా టీచింగ్, నాన్‌టీచింగ్ అడ్మినిస్ట్రేషన్ విభాగంలో పనిచేస్తున్న పెండ్లి అశోక్‌బాబు భూకబ్జాలకు పాల్పడ్డారని, కేయూలోని నూతన బాలుర వసతి గృహం పక్కనగల 229సర్వే నంబర్ కేయూలో భాగమై ఉండగా యూనివర్శిటీలోపనిచేస్తూ అధికారులను బోల్తా కొట్టించి ఆ కేయూ 229 సర్వేనంబర్‌ను 235గా మార్చుకొని అక్కడ ఇండ్లు కట్టుకున్నారని అన్నారు. మాజీ వీసీ తాటికొండ రమేష్ హయాంలో జరిగిన కలెక్టర్ సర్వే రిపోర్టులో అశోక్‌బాబు భూకబ్జాలకు పాల్పడినట్లు తేలిందని దాని ఫలితంగా అశోక్‌బాబును ల్యాండ్ కమిటీ నుంచి కేయూ పాలక మండలి తొలగించిందని అన్నారు. భూకబ్జాలకు పాల్పడిన అశోక్‌బాబును ఏఆర్‌గా నియమించుకుని మాజీ వీసీ అవినీతికి పాల్పడ్డారని, వెంటనే అశోక్‌బాబును సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో యూనివర్శిటీ ఇన్‌చార్జి నిమ్మల రాజేష్, రాష్ట్ర నాయకులు గట్టు ప్రశాంత్, సాయిచంద్ర, శేఖర్, యూనివర్శిటీ ఉపాధ్యక్షులు లక్ష్మణ్, రాజ్‌కుమార్ పాల్గొన్నారు.

# రాజకీయ పబ్బంకోసం మానవతారాయ్ వ్యాఖ్యలు హేయనీయం



**ఎడ్యుకేషన్ కేయూ, మే 24 ప్రభాతవార్త :** పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికల్లో తమ అభ్యర్థి ఓటమిపాలవుతున్నారని అర్థమై సంబంధంలేని అంశాన్ని యూనివర్శిటీలకు అంటగడుతూ కాంగ్రెస్ నేత మానవతా రాయ్ బీఆర్ఎస్ వర్కింగ్‌ప్రెసిడెంట్ కేటీఆర్‌పై చేసిన అవాస్తవ వ్యాఖ్యలను ఎండగడుతూ కాకతీయ భారత రాష్ట్ర సమితి విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో శుక్రవారం విలేకరుల సమావేశం నిర్వహి ంచారు. ఈసందర్భంగా బీఆర్ఎస్‌వీ రాష్ట్ర సీనియర్ నాయకులు డా.పాల మాకుల కొమురయ్య, కత్తెరపల్లి దామోదర్, బీఆర్ఎస్‌వీ క్యాంపస్ ఇన్‌చార్జి జెట్టి రాజేందర్ పాల్గొని మానవ తారాయ్ హేయనీయమైన చర్యలను ఖండించారు. అమావాస్య పున్నమికి కనపడే ఈ సోకాల్డ్‌నాయకుడు తన రాజకీయ పబ్బం గడుపుకునేందుకు యూనివర్శిటీలను వాడుకోవడం చాలా దుర్మార్గమని, యూనివర్శిటీ విద్యార్థులను ఉద్దేశించి రెచ్చగొట్టాలని చూస్తే విద్యార్థులు నమ్మే పరిస్థితిలో లేరన్నారు. కేటీఆర్ ఎక్కడా కూడా ప్రభుత్వ విశ్వవిద్యాలయాలను అందులో చదివిన విద్యార్థులను తక్కువచేసి మాట్లాడలేదని, రాకేష్‌రెడ్డి, తీన్మార్ మల్లన్నల మధ్య వ్యక్తిత్వాన్ని పట్టభద్రులకు తెలిపే క్రమంలో బిట్స్‌పిలాని, పల్లి బఠాణీ అనే మాటలు వాడడం జరిగిందని అన్నారు. పెద్దలసభ టికెట్ 56క్రిమినల్ కేసులున్న తీన్మార్ మల్లన్నకు కేటాయించిన కాంగ్రెస్‌పార్టీ పట్టభద్రులను అవమానించిందని, ఈసందర్భంగా మానవతారాయ్ వ్యాఖ్యలను ఉద్దేశించి వారన్నారు. రాష్ట్రసాధన ఉద్యమంలో విశ్వవిద్యాలయాలు అలుపెరుగని పోరాటం చేశాయని, మా యూనివర్శిటీ విద్యార్థుల ప్రాణాలను బలితీసుకున్న చరిత్రకాంగ్రెస్ పార్టీదని అలాంటి పార్టీ నాయకులు విశ్వవిద్యాలయాల గురించి మట్లాడడం దయ్యాలు వేదాలు వల్లించిన చందంగా ఉందన్నారు. ఉన్నత విద్యావంతుడు ఏనుగుల రాకేష్‌రెడ్డి చేతిలో తప్పక తీన్మార్ మల్లన్న పరాజయం పాలుకాక తప్పదన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్‌వీ నాయకులు కందికొండ తిరుపతి, కొనుకటి ప్రశాంత్, పిన్నింటి విజయ్‌కుమార్, కొమురం సిద్ధు, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# అశోక్‌బాబును సస్పెండ్ చేయాలని అకుట్ డిమాండ్

**ఎడ్యుకేషన్ కేయూ, మే 24 ప్రభాతవార్త :** కేయూలో ఉద్యోగం చేసుకుంటూ కేయూ భూమిని కబ్జాచేసినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న ఏఆర్ అశోక్‌బాబును విధులనుంచి తొలగించాలని అకుట్ డిమాండ్ చేసింది. శుక్రవారం ఈమేరకు రిజిస్ట్రార్ ప్రొ.మల్లారెడ్డిని పార్ట్‌టైం టీచర్స్, ఎన్‌జీవో సంఘం బాధ్యులతో కలిసి వినతిపత్రం సమర్పించారు. డిజిటల్ సర్వే కాకన్న ముందే కేయూలోని 229సర్వే నంబర్‌లో భూకబ్జాకు పాల్పడి అదే కేయూలో కీలకమైన విభాగంలో అసిస్టెంట్ రిజిస్ట్రార్‌గా విధులు నిర్వహించడం ఎలా సాధ్యం అని ప్రశ్నించారు. అవినీతికి ఆజ్యం పోస్తూ వర్శిటీ పరువు ప్రతిష్టలు దిగజార్చే విధంగా మాజీ వీసీతో కలిసి పరిపాలనను భ్రష్టు పట్టించారని అన్నారు. అశోక్‌బాబు తల్లిలాంటి కేయూ భూమిని కబ్జా చేసినాడని కలెక్టర్ రిపోర్టు ఆధారంగా కేయూ పాలన మండలి అశోక్‌బాబును ల్యాండ్ కమిటీ నుంచి తొలగించిందన్నారు. ల్యాండ్ కమిటీ నుంచి తొలగించబడిన అశోక్‌బాబును వెంటనే తన పదవినుంచి స్వతహాగా తొలగిపోయి తన నిజాయితీని చాటుకోవాల్సి ఉంటే బాగుండేదని, అలా కాదని కీలకమైన విభాగాల్లో పనిచేస్తూ తన రక్షణకొరకు అధికారుల వంతుపాడుతూ కాలం గడిపారని అన్నారు. వెంటనే అశోక్‌బాబును సస్పెండ్‌చేసి టీచింగ్, నాన్‌టీచింగ్ విభాగాలకు కొత్త ఏఆర్‌ను నియమించాలని అకుట్ డిమాండ్ చేస్తుందన్నారు. వినతిపత్రం సమర్పించిన వారిలో అకుట్ జనరల్ సెక్రటరీ డాక్టర్ ఇస్తారి, ఉపాధ్యక్షులు ప్రొ.జి.బ్రహ్మేశ్వరి, ఈసీ మెంబర్లు డా.రమేష్, డా.ఎన్.సుదర్శన్, ఎన్‌జీవో



సంఘం బాధ్యులు వల్యాల తిరుపతి పాల్గొన్నారు.

## మొక్కలను నాటి పర్యావరణాన్ని పరిరక్షించాలి

నెక్కొండ, మే 24, ప్రభాతవార్త



ప్రతి ఒక్కరు పర్యావరణ పరిరక్షణలో భాగంగా మొక్కలు నాటి సంరక్షించాలని వనప్రేమికుడు సమ్మయ్య అన్నారు. శుక్రవారం నెక్కొండ మండల కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి పేదల పెన్నిధి తాటిపర్తి నాగేంద్రమ్మ జన్మదినం సందర్భంగా నెక్కొండ శ్రీనగర్ కాలనీలో తన కూతురు నాగమణి ఇంటి ఆవరణంలో నాగేంద్రమ్మ మారేడు దళం మొక్క నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పచ్చని చెట్లు ప్రగతికి మెట్లు అని కాలుష్యం నివారించడానికి పర్యావరణం పరిరక్షించుకోవడానికి ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలని గ్రీన్ ఇండియా ఛాలెంజ్ జీవ వైవిధ్య అవార్డు గ్రహీత ప్రముఖ వనప్రేమికుడు నాగేంద్రమ్మకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. తాటిపర్తి హనుమాన్‌రెడ్డి, అంజన్‌రెడ్డి, అనసూయ, నాగవైష్ణవి, నాగప్రణవి, రెంటాల ఆనందరావు తదితరులు పాల్గొన్నారు.

## తీన్మార్ మల్లన్నను గెలిపించండి

నెక్కొండ, మే 24, ప్రభాతవార్త



తీన్మార్ మల్లన్నను శాసనమండలికి పంపించాలంటూ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు పెండ్యాల హరిప్రసాద్, యూత్ కాంగ్రెస్‌జిల్లా అధ్యక్షులు బండి శివకుమార్‌లు ప్రచారం నిర్వహించారు. పట్టభద్రుల కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్న గెలుపు కోసం నెక్కొండ మండల కేంద్రంలో పట్టభద్ర ఓటర్లను మల్లన్నకి సీరియల్ నెంబర్ 2లో మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలని కోరుతూ ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జయముఖి కళాశాల అసోసియేట్ ప్రొఫెసర్ మామిడాల జవహార్‌కి డాక్టరేట్

చెన్నారావుపేట, మే 24, ప్రభాతవార్త



స్థానిక పట్టణంలోని జయముఖి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీకల్ సైన్స్ నుండి మెడికల్ విభాగంలో అసోసియేట్ ప్రొఫెసర్‌గా పనిచేస్తున్న జవహార్ మామిడాల జేఎన్‌టియు నుండి పీహెచ్‌డి పట్టా పొందారని కళాశాల ప్రిన్సిపాల్ ప్రొ.వి.జానకి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా కళాశాల యాజమాన్యం ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. మెకానికల్ అసోసియేట్ ప్రొఫేసర్ ఎం.జవహార్ తన పీహెచ్‌డి థీసీస్ విద్యుద్వాహక ద్రవంలో కలిపిన నానో పౌడర్‌లను ఉపయోగించి ఎలక్ట్రికల్ డిశ్చార్జ్ మెషినింగ్ ప్రాసెస్‌పై ప్రయోగాత్మక అధ్యాయాలు అనే పేరుతో పీహెచ్‌డి థీసీస్ ప్రొఫేసర్ సీహెచ్ శ్రీధర్‌రెడ్డి, ప్రొఫేసర్ అండ్ ప్రిన్సిపాల్ మంథని, ప్రొఫేసర్ సీహెచ్ శ్రీనివాస్, ప్రిన్సిపాల్ వాగేశ్వరి కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ కరీంనగర్ వారి మార్గదర్శకత్వంతో పీహెచ్‌డీ పూర్తి చేసారని కళాశాల ప్రిన్సిపాల్ తెలియజేశారు.

## కర్రీ నాగేశ్వరరావుని పరామర్శించిన జడ్పీటీసీ దంపతులు

సారపాక ప్రభాతవార్త:

శుక్రవారం సారపాక శ్రీరాంపురం కాలనీ ఏరియాకు చెందిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు కర్రీ నాగేశ్వరరావు ఇటీవల ప్రమాదవశాత్తు ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా రోడ్డు ప్రమాదంలో గాయపడి, వారి నివాసంలో విశ్రాంతి తీసుకుంటున్న వారిని బూర్గంపహాడ్ మండల జడ్పీటీసీ కామిరెడ్డి శ్రీలత, రామ కొండరెడ్డిలు దంపతులు పరామర్శించి, యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఐటీసీ పీఎస్‌పీడీ బీఆర్‌టీయు అధ్యక్షులు, బీఆర్‌టీయు జిల్లా అధ్యక్షులు సానికొమ్ము శంకర్ రెడ్డి, సారపాక టౌన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కొనకంచి శ్రీనివాసరావు, బీఆర్ఎస్ పార్టీ టౌన్ ప్రధాన కార్యదర్శి తిరుపతి ఏసోబు, బీఆర్ఎస్ పార్టీ మండల నాయకులు చుక్కపల్లి బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

## విద్యావంతుడు రాకేష్‌రెడ్డికి మొదటి ప్రాధాన్యతనివ్వాలి

చెన్నారావుపేట, మే 24, ప్రభాతవార్త



ఎమ్మెల్సీ గ్రాడ్యుయేట్స్ ఎన్నికల్లో ఏనుగుల రాకేష్‌రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని మండలంలోని పాపయ్యపేట గ్రామంలో ఇంటింటి ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రముఖ బిట్స్ పిలాని యూనివర్సిటీలో తన ఉన్నత విద్యను పూర్తి చేసుకొని విద్యార్థి నాయకుడిగా, విదేశాల్లో ఎంతో గొప్ప ఉద్యోగాలను కాదనుకొని ప్రజా సేవ లక్ష్యంగా ముందుకు వచ్చిన ఎనుగుల రాకేష్‌రెడ్డికి మొదటి ప్రాధాన్యతనివ్వాలని వారు పట్టభద్రులకు విన్నవించారు. ఈ కార్యక్రమంలో మండల ఇంచార్జి బాల్నె వెంకన్న, ఆర్ఎస్ఎస్ మండల కన్వీనర్ బుర్రి తిరుపతి, జిల్లా డైరెక్టర్ తూటి శ్రీనివాస్, జున్నుతుల మహేందర్‌రెడ్డి, హంస విజయరామరాజు, అనుముల కుమారస్వామి, పాపయ్యపేట బీఆర్ఎస్ అధ్యక్షుడు బుర్ర సుదర్శన్‌గౌడ్, మొర్రి కట్టయ్య, వీరస్వామి, కంచ కుమారస్వామి, కన్నం సత్యం, చిట్టె శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## అమరుల త్యాగాలతోనే పీడిత ప్రజల విముక్తి

**-ఆల్‌ఇండియా ఓబీసీ చైర్మన్ సాయిని నరేందర్**

ప్రభాతవార్త- బాలసముద్రం:



పీడిత ప్రజల విముక్తి కోసం అమరుల త్యాగాలు గొప్పవని అమరుల త్యాగాల స్పూర్తితో పీడిత ప్రజల విముక్తి కోసం ప్రజా పోరాటాల ద్వారానే సమసమాజం స్థాపించగలమని ఆల్ ఇండియా ఓబీసీ జాక్ చైర్మన్ సాయిని నరేందర్, తెలంగాణ ఉద్యమకారుల వేదిక రాష్ట్ర కన్వీనర్ సోమ రామ్మూర్తి అన్నారు. హన్మకొండ జిల్లా కేంద్రం అంబేద్కర్ సెంటర్‌లో శుక్రవారం జరిగిన కామ్రేడ్ పటేల్ సుధాకర్‌రెడ్డి 15వ వర్థంతిలో పాల్గొని నివాళ్లు అర్పించి మాట్లాడుతూ దేశంలో అత్యధిక వర్గ పాలకులు చేస్తున్న దోపిడి పాలనకు వ్యతిరేకంగా ఎన్నో ఉద్యమాలు జరిగి వేల మంది అమరులయ్యారని వారిలో పటేల్ సుధాకర్‌రెడ్డి త్యాగం చాలా గొప్పదని అన్నారు. సంపన్న కుటుంబంలో పుట్టి ఇంజనీరింగ్ విద్యలో బంగారు పథకం సాధించిన సుధాకర్‌రెడ్డి దోపిడి పాలనకు వ్యతిరేకంగా 1981లో రాడికల్ విద్యార్థి సంఘంలో చేరి విద్యార్థులకు చైతన్యం చేశాడని అన్నారు. 1983లో అప్పటి పీపుల్స్ వార్ పార్టీలో చేరి దండకారణ్యం, ఛత్తీస్‌ఘడ్, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్‌లలో పేదల విముక్తి కోసం పోరాటం చేసి మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీ స్థాయికి ఎదిగాడని అందరు ఉద్యమకారులు చంపినట్లే కామ్రేడ్ సుదాకర్‌ను 24 మే 2009న రాజ్యం బలితీసుకున్నదని సుధాకర్ ఆశయాల కొనసాగింపులో భాగంగా ప్రజలను చైతన్య పరిచి దోపిడి పాలనను అంతం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ సంఘాల నాయకులు చాపర్తి కుమార్, గాద్దె, సింగారపు అరుణ, సద్గుణ, బీరం రాము, వల్లాల జగన్‌గౌడ్, సూరం నిరంజన్, కేడెల ప్రసాద్, ఎల్ల అర్జున్, దడబోయిన రాజు, కోటేశ్వర్‌రావు, న్యాయవాదులు జేజే స్వామి, కూనూరు రంజిత్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ నాయకుడి కుటుంబానికి పరామర్శ

పర్వతగిరి, మే 24, ప్రభాతవార్త

పర్వతగిరి మండలం గోపనపల్లి గ్రామానికి చెందిన మాజీ గ్రామ పార్టీ అధ్యక్షుడు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ఎండీ. మహబూబ్‌పాషా తల్లి బిపాషా ఉదయం అనారోగ్యంతో మృతిచెందగా కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు బొంపల్లి దేవేందర్‌రావు ప్రార్థివ దేహాన్ని సందర్శించి పూలమాల వేసి వారి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గోపనపల్లి గ్రామ పార్టీ అధ్యక్షులు నాగార్జున, కొంకపాక ఉసర్పంచ్ రంగు రంజిత్‌గౌడ్, దేవస్థానం చైర్మన్ రాజు, బెల్లం కుమారస్వామి, దేవేందర్, బొక్కల బాబు, గ్రామ ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

# నర్సంపేట వార్త

నర్సంపేట,నల్లబెల్లి,చెన్నారావుపేట, దుగ్గొండి, నెక్కొండ, ఖానాపురం

## తీన్మార్ మల్లన్నకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలి

నర్సంపేట, మే 24, ప్రభాతవార్త



ఈ నెల 27వ తేదిన జరుగబోవు వరంగల్, ఖమ్మం, నల్గొండ పట్టభద్రుల ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తీన్మార్ మల్లన్నకి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని ముగ్గుంపురం ఎంపిటిసి చీకటి స్వరూప ఒదయ్యగౌడ్ పట్టభద్రులను కోరారు. ఈ ఉప ఎన్నిక ఎందుకు వచ్చిందో విద్యావంతులైన వారు ఒక్కసారి ఆలోచించాలని ఈ కేసీఆర్, కేటీఆర్ తెలంగాణ సెంటిమెంటును అడ్డంపెట్టుకొని మన తెలంగాణ ప్రజల కోట్లాది రూపాయల సొమ్మును దోచుకొని, తమ స్వార్థ రాజకీయాల కోసం దొంగ్ల ఓట్లతో పళ్ల రాజేశ్వర్‌రెడ్డిని గెలిపించుకొని తమ స్వార్థంయం కోసం రాజీనామా చేయించడం వల్లనే ఈ ఉప ఎన్నిక వచ్చిందని ఇప్పుడు కూడా ఈ ఉప ఎన్నికల్లో బిజెపి బిఆర్ఎస్ పార్టీ లోపాయకారికంగా ఏకమై కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తీన్మార్‌మల్లన్నను ఓడించాలనే ఉద్దేశంతో డబ్బులతో ఆశ చూపుతున్నారు. ఎన్నో కుట్రలు, కుతంత్రాలు పన్నుతున్నారు. దయచేసి విద్యావంతులైన, మేధావులైన తమరు ఆలోచించి పార్టీలకతీతంగా మన కోసం గలమెత్తి,ప్రశ్నించే గొంతుకై నిలబడ్డ తీన్మార్ మల్లన్నకి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు.

## కల్తీ విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు

**-గ్రామీణ సీఐ రాజగోపాల్**

నల్లబెల్లి, మే 24, ప్రభాతవార్త



రాబోయే విత్తన సమయంలో విత్తన షాపుల యజమానులు రైతులకు నకిలీ విత్తనాలను విక్రయిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని నర్సంపేట గ్రామీణ సీఐ రాజగోపాల్ పేర్కొన్నారు. మండల కేంద్రంలోని పోలీస్‌స్టేషన్ ఆవరణంలో గురువారం ఫర్టిలైజర్స్, సీడ్స్, ఫెస్టిసైడ్స్ షాపు యజమానులతో ప్రత్యేక సమావేశాన్ని పోలీస్‌శాఖ ద్వారా వరంగల్ పోలీస్ కమీషనరేట్ అంబర్‌కిషోర్‌ఝా ఆదేశానుసారం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామీణ సిఐ మాట్లాడుతూ రైతులు కల్తీ విత్తనాలతో నష్టపోతున్నారని దీంతో అన్నంపెట్టె రైతుకు ఇబ్బంది కలుగుతుందని ఆయన పేర్కొన్నారు. విత్తన షాపుల యజమానులు కల్తీ విత్తనాల కంపెనీలకు స్వస్తి చెప్పి నాణ్యమైన పేరుగాంచిన కంపెనీల విత్తనాలనే రైతులకు విక్రయించి ఖచ్చితమైన రశీదును కొనుగోలు దారులకు అందజేయాలన్నారు. నకిలీ విత్తనాలతో పాటె పురుగుల మందులను సైతం విక్రయిస్తే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని, అదేవిధంగా సంబంధిత ఉన్నతాధికారులకు అలాంటి షాపు యజమానులపై ఫిర్యాదు చేసి లైసెన్స్‌లు రద్దు చేసేలా చర్యలు తీసుకోబడుతాయని ఆయన పేర్కొన్నారు. ఫర్టిలైజర్ షాపు యజమానులు సంబంధిత వ్యవసాయ శాఖ, పోలీస్‌శాఖ సూచనలను తప్పకుండా పాటించాలని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎస్ఐ రామారావు, మండలంలోని వివిధ ఫర్టిలైజర్స్, ఫెస్టిసైడ్స్, సీడ్ షాపుల యజమానులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ లోక్ అదాలత్ లో పెద్ద ఎత్తున కేసులు పరిష్కారం చేయాలి

-రాజీ మార్గమే రాజా మార్గం అనే నినాదాన్ని ప్రజల్లో నింపాలి..

-జిల్లా ప్రధాన న్యాయమూర్తి పి. నారాయణ బాబు

-పోలీసు అధికారులకు పలు సూచనలు చేసిన జిల్లా ప్రధాన న్యాయమూర్తి

*ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి*



జయశంకర్ భూపాలపల్లి జిల్లా న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో జూన్ ఎనిమిదవ తారీఖున నిర్వహించబోయే జాతీయ లోక్ అదాలత్ లో పెద్ద ఎత్తున కేసులను పరిష్కారం చేయడానికి కృషి చేయాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి పి. నారాయణ బాబు పోలీసు అధికారులకు సూచనలు చేశారు. జిల్లాలోని పోలీసు అధికారులతో శుక్రవారం సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్జి మాట్లాడుతూ..ప్రజల్లో ద్వేష భావాలను తగ్గించి కేసుల్లో రాజీ మార్గాన్నా అలవాటు చేయాలని అన్నారు. రాజి మార్గమే రాజా మార్గం అని ప్రజల్లో నింపాలని, దాంతో విలువైన సమయం, డబ్బు దుర్వినియోగం కాదని అన్నారు. చిన్న చిన్న సమస్యలను పెద్దవి చేసుకొని పంతాలకు పోయి కేసుల్లో ఇరికితే పోలీసు స్టేషన్లు, కోర్టులకు ఎక్కితే నష్టమే తప్ప లాభం ఉండదని జడ్జి అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి ఎన్. రామచంద్రా రావు, జిల్లా ఎక్సయిజ్ సూపరింటెండెంట్ శ్రీనివాస్, డిఎస్పీలు సంపత్ రావు, నారాయణ, ఎస్సైలు, సీఐలు, న్యాయసేవాధికార సంస్థ సిబ్బంది పాల్గొన్నారు.

## రైతులతో, ప్రజలతో చెలగాటం ఆడొద్దు

-ప్రభుత్వాన్ని బదనం చేయాలని చూస్తే సహించేది లేదు...

-విద్యుత్ అధికారులపై ఎమ్మెల్యే గండ్ర గరం

-రేగొండ, గోరికొత్తపల్లి సబ్‌స్టేషన్ లను తనిఖీ చేసిన ఎమ్మెల్యే

*రేగొండ, మే 24, ప్రభాతవార్త*



నిరంతర కరెంటు సప్లై చేయకుండాద రైతులతో ప్రజలతో చెలగాటం ఆడొద్దని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు విద్యుత్ అధికారులపై మండిపడ్డారు. శుక్రవారం రేగొండ గోరికొత్తపల్లి మండల కేంద్రాలలోని విద్యుత్ సబ్‌స్టేషన్లను భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు తనిఖీ కార్యాలయాలలో అధికారుల పనితీరును పరిశీలించారు. కరెంటు ఎప్పుడు పోతుంది ఎప్పుడు వస్తుంది అని ఆరా తీశారు. కార్యాలయంలోని రిజిస్టర్ లను పరిశీలించారు. లాగ్ రిజిస్టర్లను పరిశీలించిన ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అధికారులపై గరమయ్యారు. లాగు రిజిస్టర్లలో వైట్నర్ తో ఎందుకు మలిపేశారని ప్రశ్నించారు. ఒకే రోజు నిరంతరంగా మూడు గంటల కరెంటు ఎందుకు నిలిపివేశారని ఏ ఈ కనకయ్య ను నిలదీశారు. గోరి కొత్తపల్లి మండల కేంద్రంలో 8 గంటల కరెంటును కట్ చేయడానికి కారణం ఏంటని ఆగ్రహం వ్యక్తం చేశారు. కారణం లేకుండా కరెంటును కట్ చేయొద్దని అధికారులను హెచ్చరించారు.గ్రామాలలో ముందస్తు సమాచారం లేకుండా విద్యుత్ అధికారులు ప్రభుత్వానికి చెడ్డ పేరు వచ్చేలా పని చేస్తే ఊరుకునేది లేదని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం నిరంతరం విద్యుత్ అందిస్తుందని తెలిపారు. విద్యుత్ అధికారులు కారణాలు లేకుండా గంటలకొద్ది కరెంటు కట్ చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. విద్యుత్ అధికారులు తమ విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే ఊరుకునేది లేదని అన్నారు. నిర్లక్ష్యం వహించిన అధికారులపై చర్యలు తీసుకుంటామని అన్నారు. అధికారుల పనితీరుపై ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు. ప్రజలకు నష్టం చేసే పని ఎవరు చేసినా ఊరుకోనని అన్నారు. ఆయన వెంట పిఎసిఎస్ చైర్మన్ నడిపెల్లి విజన్‌రావు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు గుటోజు కిష్టయ్య, మోడెమ్ ఉమేష్ గౌడ్, ఎంపిటిసి ప్రతాపరెడ్డి, నాయకులు మైస బిక్షపతి, పున్నం రవి, మేకల బిక్షపతి, కోలేపాక సాంబయ్య, సుదరబోయిన ఓం ప్రకాష్, మటికే సంతోష్, అమ్ముల రాజయ్య, వీరబ్రహ్మం, ఓమాజీ, కుమారస్వామి, అంబాల చందు, సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

## కారుణ్య మృతికి కారకులను కఠినంగా శిక్షించాలి

-కళాశాలను తక్షణమే సీజ్ చేయాలి

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*

భద్రాచలం పట్టణంలోని మారుతీ నర్సింగ్ కాలేజీలో విద్యార్థిని కారుణ్య మృతికి కారకులైన వారిని ప్రభుత్వం కఠినంగా శిక్షించాలని కాలేజీను సీజ్ చేయాలని టీపీసీసీ ఎస్టీ సెల్ స్టేట్ కో.ఆర్డినేటర్ తెల్లం నరేష్ శుక్రవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. నిందితులు ఎంతటి పెద్ద వారు అయినా గుర్తించి శిక్ష పడేలా పోలీసులు చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. అడ్డగోలుగా కాలేజీను నిర్వహిస్తున్న యాజమాన్యంపై చర్యలు తీసుకుని కళాశాలను సీజ్ చేయాలని డిమాండ్ చేశారు.

## ప్రభుత్వ పాఠశాలల్లో పనులు వేగవంతంగా పూర్తి చేయాలి

-జిల్లా కలెక్టర్ సిక్తాపట్నాయక్

*ప్రభాతవార్త ప్రతినిధి-హన్మకొండ:*



ప్రభుత్వ పాఠశాలల్లో వివిధ వసతుల కల్పనకు అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీల ఆధ్వర్యంలో మొదలైన పనులను వేగవంతంగా ఈ నెలాఖరు వరకు పూర్తి చేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తాపట్నాయక్ అన్నారు. శుక్రవారం హనుమకొండ జిల్లా హసన్‌పర్తి, మండలంలోని బైరాన్‌పల్లి హరిశ్చంద్రనాయక్‌తండా, కొత్తపల్లి అర్వనపల్లిలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల్లో అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీల ఆధ్వర్యంలో కొనసాగుతున్న పనులను జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సిక్తాపట్నాయక్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చేపట్టిన పనులను నాణ్యతగా ఉండే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. పాఠశాలల పున: ప్రారంభం సమీపిస్తున్న నేపథ్యంలో పాఠశాలల్లో చేపట్టిన పనులను త్వరగా పూర్తి చేయాలన్నారు. అదేవిధంగా మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు అందించే ఏకరూప దుస్తులను తయారు చేస్తున్న బైరాన్‌పల్లిలోని మహిళా స్వశక్తి కేంద్రాన్ని కలెక్టర్ సందర్శించారు. ఈ కార్యక్రమంలో జడ్పీసీఈవో విద్యాలత, డీఆర్డీవో నాగపద్మజ, ఎంపిడివో ప్రవీణ్, ఇంజనీరింగ్ విభాగం అధికారులు పాల్గొన్నారు.

## పోలింగ్ కేంద్రాల వద్ద 144 సెక్షన్

*ప్రభాతవార్త ప్రతినిధి-హన్మకొండ:*



ఈ నెల 27వ తేదిన నల్లగొండ, వరంగల్, ఖమ్మం పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా వరంగల్ పోలీస్ కమీషనరేట్ పరిధిలో (వరంగల్, హన్మకొండ, జనగామ) 144 సెక్షన్ అమలు చేస్తున్నట్లుగా వరంగల్ పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్‌ఝా ఓ ప్రకటనలో తెలిపారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలను వరంగల్ పోలీస్ కమీషనరేట్ పరిధిలో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు గాను ఈ నెల 27వ తేది ఉదయం నుండి సాయంత్రం ఆరు గంటల నుండి రాత్రి 8గంటల వరకు 144 సెక్షన్ అమలులో ఉంటుందని, ఈ సందర్భంగా వరంగల్ పోలీస్ కమీషనరేట్ పరిధిలో బహిరంగ సభలు, ర్యాలీలు, నిషేదం ఉంటుందని ఎన్నికల వేళ పోలింగ్ కేంద్రాల చుట్టు గుమిగూడరాదని పోలింగ్ కేంద్రం నుండి 200 మీటర్ల హద్దును దాటి ఓటర్లు తప్ప ఎవ్వరు లోపలికి రాకూడదని సూచించారు. కావున కమీషనరేట్ పరిధిలోని ప్రజలు ఇట్టి విషయంపైన దృష్టి సారించి పోలీస్ అధికారులకు సిబ్బందికి సహకరించాలని కోరారు. ఈ నియమ నిబంధనలను పాటించకుండా ఇబ్బందులకు గురిచేస్తే అట్టి వారిపైన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని వరంగల్ పోలీస్ కమీషనర్ హెచ్చరించారు.

# జయశంకర్ వార్త

జయశంకర్ భూపాలపల్లి, భూపాలపల్లి రూరల్, మల్హర్‌రావు, రేగొండ

## అర్జున్ ను పరామర్శించిన ఉపసర్పంచ్ నాయిని శ్రీనివాస్

*కాటారం, మే 24, ప్రభాతవార్త*



కాటారం గ్రామంకు చెందిన కాటారం గ్రామ పంచాయితీ సిబ్బంది లావుడ్యా అర్జున్ గత కొద్ది రోజులుగా అనారోగ్యం తో బాధపడుతుండగా వరంగల్ ఎంజిఎం లో హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న అర్జున్ ను వెళ్లి పరామర్శించి మాజీ ఉపసర్పంచ్ నాయిని శ్రీనివాస్ ఓదార్చి ధైర్యం వెలుబుచ్చారు. వారి వెంట గడ్డం కొమురయ్య యాదవ్, పున్నం రమేష్ తదితరులు ఉన్నారు.

## రామలింగేశ్వర స్వామి ఆలయంలో స్వాములకు బిక్ష

-భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

*గణపురం, మే 24, ప్రభాతవార్త*



మండలంలోని బుద్దారం గ్రామంలోని రామలింగేశ్వర స్వామి ఆలయంలో స్వాములకు బిక్ష భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. శుక్రవారం మండలంలోని బుద్దారం శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయంలో భూపాలపల్లి శాసనసభ్యులు భూపాలపల్లి సత్యనారాయణ రావు, మండల జడ్పీటిసి గండ్ర పద్మ దంపతుల ఆధ్వర్యంలో అంజనేయ స్వామి మాలధారణ స్వాములకు భిక్ష కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా గురుస్వామి ప్రత్యేక పూజలు, భజన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే దంపతులు స్వాములకు అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఐయిత ప్రకాష్ రెడ్డి, ఆర్ఎస్ఆర్ ట్రస్ట్ చైర్మన్ రామ్ నర్సింహారెడ్డి, కాంగ్రెస్ జిల్లా నాయకులు అప్పం కిషన్ మండల నాయకులు యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## చేపలు పట్టుకునే హక్కు ముదిరాజ్ లకే ఉంది

-జిల్లా అధ్యక్షులు అట్టెం రమేష్ ముదిరాజ్

*మల్హర్‌రావు, మే 24, ప్రభాతవార్త*

మండల కేంద్రమైన తాడిచర్ల గ్రామంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జిల్లా ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు అట్టెం రమేష్ ముదిరాజ్ మాట్లాడుతూ రాజకీయంగా అభివృద్ధి చెందుతున్న ముదిరాజ్ కులస్తులను చూసి ఓర్వలేక కొంతమంది ముదిరాజ్ లకు బెస్త సోదరుల మధ్య గొడువలు సృష్టిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అదేవిధంగా బిసి డి నుండి బిసి ఏ కు ముదిరాజ్ లను మార్చాలని డిమాండ్ చేశారు. ముదిరాజ్ కులస్తులకు, బెస్త ఇతర కులస్తులకి మధ్య వివాధం కారణంగా ఇటీవల హైకోర్టు మూడు నెలల లోపు సమస్యను పరిష్కారం చేసుకోవాలని అందుకు ఒక కమిటీ వేయాలని ప్రభుత్వానికి సూచించిందని, గత ప్రభుత్వాలు 1964 ఇచ్చిన జీవో 98 ప్రకారం ముదిరాజ్ కులస్తులకు,బెస్త కులస్తులకు చేపలు పట్టుకునేందుకు అన్ని హక్కులు ఉన్నాయని అన్నారు. అసలు తెలంగాణ లో అధిక జనాభ ఉన్న ముదిరాజ్ కులస్తులే నిజమైన మత్యకారులు అని అన్నారు. తెలంగాణ లో 80% మత్స్యకారులు ముదిరాజు కులస్తులు ఉన్నారని అన్నారు. హైకోర్టు సూచించిన విధంగా మూడు నెలల్లో కమిటీ ఒక నిర్ణయం తీసుకోవాలని అట్టెం రమేష్ ముదిరాజ్ అన్నారు.

# ప్రభుత్వ ధరలకే నాణ్యమైన విత్తనాలు విక్రయించాలి

**-ఎడిఏ ఎం.లక్ష్మీనారాయణ**

మహబూబాబాద్,మే24,ప్రభాతవార్త

ప్రభుత్వం నిర్ణయించిన ధరలకే రైతులకు నాణ్యమైన విత్తనాలు విక్రయించాలని అసిస్టెంట్ డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్ ఎం.సత్యనారాయణ తెలిపారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ విత్తనాలను రైతులు కొనే ముందు విత్తనాలకు సంబందించిన రశీదు తీసుకోవాలన్నారు. లైసెన్స్ కలగిన విత్తన డీలర్ వద్దనే విత్తనాలు



విక్రయించాలన్నారు. పంట దిగుబడి వచ్చే వరకు రశీదులను భద్రపరుచుకోవాలన్నారు. విత్తన ప్యాకెట్ మీద తయారైన తేదీ, ముగిసిన కాలం తేదిని చూసుకోవాలన్నారు. పక్క జిల్లాలు, రాష్ట్రాల నుండి ఎవరైనా తీసుకొచ్చి నకిలీ విత్తనాలు, లూస్ విత్తనాలు విక్రయిస్తే మీ మండల వ్యవసాయ శాఖ అధికారికి తెలియపరుచాలన్నారు.

## బిజెపి ఎమ్మెల్సీ అభ్యర్థిని గెలిపించాలి

బయ్యారం,మే24,ప్రభాతవార్త



ఈ నెల 27న జరిగే వరంగల్-ఖమ్మం,నల్గొండ ఎమ్మెల్సీ ఉప ఎన్నికల్లో బిజెపి పార్టీ అభ్యర్థి గుజ్జుల ప్రేమేందర్‌రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని నియోజకవర్గ ఇంచార్జ్ హైమారెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం మండలంలో ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బిఆర్ఎస్, కాంగ్రెస్ ప్రభుత్వాలు నిరుద్యోగులకు తీవ్ర అన్యాయం చేశాయన్నారు. వారి మాయమాటలు నమ్మి మోసపోవద్దన్నారు. బిజెపితోనే నిరుద్యోగులకు న్యాయం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో నంబూరి రామకృష్ణ, శ్రీనివాస్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## జిలుగు విత్తనాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

బయ్యారం,మే24,ప్రభాతవార్త

మండలకేంద్రంలో రైతు సహకార సంఘం కార్యాలయంలో రైతులు పచ్చిరోట్టకు వినియోగించే విత్తనాలు జనుములు, జిలుగులు అందుబాటులో ఉన్నాయని సహకార సంఘం చైర్మన్ మూల మధుకర్‌రెడ్డి



తెలిపారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ సబ్సిడి పోను జిలుగు విత్తనాలకు 30కేజిలకు రూ.1116, జనుము 30కేజిల బస్తాకు రూ.1448, వరివిత్తనాలు 25కేజిల బ్యాగుకు ఎంటియు 1262 రకం వెయ్యి రూపాయలు, ఎంటియు 1224రకం వెయ్యి రూపాయలు, ఎంటియు 1318రకం వెయ్యి రూపాయలు చెల్లించి రైతులు తీసుకోవాల్సిందిగా కోరారు. రైతులు ఆధార్‌కార్డు తీసుకొని వచ్చి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

## మల్లన్నను భారీ మెజార్టీతో గెలిపించాలి

**-యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు కందికట్ల అనిల్**

పర్వతగిరి, మే 24, ప్రభాతవార్త

పలు ప్రజా సమస్యలపై నిర్విరామంగా పోరాడుతూ ప్రజాగొంతుకైనా తీన్మార్ మల్లన్నకు నల్గొండ, ఖమ్మం, వరంగల్ పట్టభద్రుల ఎన్నికలలో మొదటి ప్రాధాన్యత ఓటుతో



గెలిపించుకోవాలని యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు కందికట్ల అనిల్ జిల్లా ప్రధాన కార్యదర్శి పుల్లూరి దిలీప్‌గౌడ్ పిలుపునిచ్చారు. పర్వతగిరి మండల కేంద్రంలో వర్ధన్నపేట శాసనసభ్యులు కేఆర్.నాగరాజు, యూత్ కాంగ్రెసన రాష్ట్ర అద్యక్షులు శివసేనారెడ్డి, జిల్లా అద్యక్షులు రేపల్లె రంగనాథ్ ఆదేశాల మేరకు గురువారం యూత్ కాంగ్రెస్ నాయకులతో ఇంటింటి ప్రచారం నిర్వహించి తీన్మార్ మల్లన్నకి మద్దతు తెలుపాలని కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ దేశంలోకి కోట్ల మదికి ఉద్యోగ కల్పన చేసింది కాంగ్రెస్ అని అన్నారు. ప్రతి సంవత్సరం రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తాననని మోసం చేసిన బిజెపిని చిత్తుగా ఓడించవలసిన అవసరం ఉదన్నారు. బిజెపి, బిఆర్ఎస్‌ల పట్టభద్రులను ఓటు అడిగే నైతిక హక్కు లేదని అన్నారు. కావు మొదటి ప్రాధాన్యత ఓటు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తీన్మార్ మల్లన్నకు వేసి భారీ మెజార్జితో గెలిపించుకుందామన్నారు. యూత్ కాంగ్రెస్ పర్వతగిరి మండల అధ్యక్షులు నీటి ప్రశాంత్, పిట్టల రంజిత్, కీటి రాజేష్, నూనె మన, లోకేష్, తదితరులు పాల్గొన్నారు.

## సుందరీకరణ పేరు... అక్రమణల జోరు!

**-దామెర చెరువుల- నాలాలు అన్యాక్రాంతం**

**-ధోబీ ఘాట్ ఔట్**

పరకాల- ప్రభాతవార్త



గతంలో పరకాల శివారులో దామెర చెరువు ఉండేది. దాని నీళ్లు వెల్లంపల్లి రహదారి వరకు చేరగా రహదారి సౌకర్యం మృగ్యం అయిపోయేది. అక్కడే డాక్‌బంగ్లా(అతిథి గృహం) ఉండేది. ఒకప్పటి కేంద్ర మంత్రులు, ఎమ్మెల్యేలు అక్కడ విశ్రాంతి తీసుకునేవారు. ఆ సమయంలో ఆటు వైపు వెళ్లడానికి జనం జడుసుకునే వారు. కాల క్రమేణ ఆ రహదారిలో ఒక సినిమా థియేటర్ నిర్మించారు. దాంతో వెల్లంపల్లి రహదారికి వైపులా పట్టాల భూములు తెర మీదికి వచ్చాయి. తొలుత గుడిసెలు వెలిశాయి. అనంతరం ఇళ్ల నిర్మాణాలు జరిగాయి. ఇదంతా ఆనాటి పాలకుల చెప్పుచేతుల్లోనే వ్యవహారం నడిచిందన్న విషయం స్థానిక పూర్వీకులకందరికి తెలిసిందే. ఇదంతా ఒక ఎత్తు మాత్రమే.

**-సుందీకరణ పేర చెరువు సగం కబ్జా!**

పరకాల దామెర చెరువును మినీట్యాంక్ బండ్ చేయాలనే నెపంతో అక్కడ పనులు ప్రారంభించారు. సుందీరకరణతో పాటు పర్యాటక కేంద్రంగా రూపొందించాలని తలిచారు.దామెర చెరువు శిఖం నుంచి రాజుపేట వరకు బైపాస్ రోడ్డు అని రహదారి నిర్మించారు. ఆ రోడ్డుకిరువైపులా ఉన్న శిఖం భూములు పట్టా భూములుగా మారిపోయాయి. అయినా సుందరీకరణ జరగలేదు. దామెర చెరువు మినీ ట్యాంక్ బండ్ కాలేదు. గతించిన పదేండ్ల కాలంలో భూకబ్జాలు మాత్రం వృద్ధి చెందడం గమనార్హం.

**-శిఖం భూమిలో దోభీ ఘాట్ ఔట్....**

బైపాస్ రోడ్డు పేర రజకుల కోసం నిర్మించిన ధోభీ ఘాట్ నుంచి రాజుపేట వరకు రోడ్లు నిర్మాణం చేశారు. దాంతో రజకులు తమకు కేటాయించిన 6.30 ఎకరాల భూమిని తమకు కేటాయించాలని డిమాండ్ చేస్తూ పలుమార్లు అధికారులకు వినతిపత్రాలు అందజేశారు. అయినా ఏండ్లు గడుస్తున్న దోబిఘాట్‌కు పరిష్కారం లేదు.

**-చెరువు నాలాలు కబ్జా...!**

దామెర చెరువుకు చెందిన ఐదు తూముల నాలాలు క్రమేణ విస్తరించి కాలనీలతో కబ్జాకు గురి అయ్యాయి. దీనికి సంబంధించి ఐబి, రెవిన్యూ, పురపాలకులు ఎవరు పట్టించుకోకపోవడంతో నాలాలు అదృశ్యమైపోయాయి. ఆ నాలాలు కనుమరుగు కావడంతో దామెర చెరువు ఆయకట్టు ప్రాంతంలో వెలసిన కాలనీలోతట్టు ప్రాంతాలు కావడంతో ఆ ప్రాంతంలోని ఇండ్లు నీళ్ల మధ్యలో తేలియాడుతున్నట్లు సాక్షాత్కరిస్తాయి. అయినా పురపాలకులు కనీసం డ్రైనేజీ వ్యవస్థను గానీ, రహదారి వ్యవస్థ ఏర్పాటుకు గత 20 సంవత్సరాలుగా తీసుకున్న చర్యలు శూన్యం.



# మహబూబాబాద్ వార్త



**మహబూబాబాద్, మరిపెడ, కురవి, గార్ల**

## విద్యుత్ సరఫరాకు అంతరాయం

మరిపెడ,మే24,ప్రభాతవార్త

మండలంలోని గిరిపురం, తానంచెర్ల సబ్‌స్టేషన్ పరిధిలోని గ్రామాలకు నేడు విద్యుత్ సరఫరాలో ఉదయం 8గంటల నుండి మధ్యాహ్నం 12గంటల వరకు అంతరాయం కలుగుతుందని మరిపెడ సబ్‌డివిజన్ ఏడిఈ లోక్‌నాథ్‌రెడ్డి శుక్రవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెద్దనాగారం 132సబ్‌స్టేషన్ మరామత్తులతో పాటు గిరిపురం, తానంచెర్ల సబ్‌స్టేషన్‌లలో మరామత్తులు చేపట్టనున్నారని తెలిపారు. ఆయా సబ్‌స్టేషన్‌ల పరిధిలోని గ్రామాల్లో విద్యుత్‌సరఫరాకు అంతరాయం కలుగుతున్నందున విద్యుత్ వినియోగదారులు సహకరించాలని కోరారు.

## ఎమ్మెల్సీ ఎన్నికల్లో రాకేష్‌రెడ్డిని గెలిపించాలి

బయ్యారం,మే24,ప్రభాతవార్త



ఈ నెల 27న జరిగే వరంగల్-ఖమ్మం-నల్గొండ ఎమ్మెల్సీ ఉప ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ఏనుగుల రాకేష్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని మండలపార్టీ అధ్యక్షుడు, వైస్ ఎంపిపి తాత గణేష్ అన్నారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ త్వరలో జరుగబోయే ఎమ్మెల్సీ ఎన్నికల్లో రాకేష్‌రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. బిజెపి, కాంగ్రెస్ ప్రభుత్వాలకు ఓటు అడిగే నైతిక హక్కు లేదన్నారు. రాకేష్‌రెడ్డిని గెలిపిస్తే నిరుద్యోగుల పక్షాన నిరంతరం పోరాడి వారి సమస్యల పరిష్కారానికి కృషిచేస్తాడన్నారు. సంపత్‌యాదవ్, యాకయ్య, గణేష్, నవీన్, కీర్తి, ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ ఎన్నికల్లో తీన్మార్ మల్లన్నను గెలిపించండి

బయ్యారం,మే24,ప్రభాతవార్త



ఈ నెల 27న జరుగబోయే వరంగల్-ఖమ్మం-నల్గొండ ఎమ్మెల్సీ ఉప ఉన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి తీనార్మర్ మల్లన్నను భారీ మెజార్టీతో గెలిపించాలని సొసైటి చైర్మన్ మూల మధుకర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం ఎమ్మెల్సీ ఎన్నికల ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆశీస్సులతో ఎమ్మెల్సీ అభ్యర్థిగా తీన్మార్ మల్లన్న పోటిలో ఉన్నారని మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలన్నారు. నిరుద్యోగుల పట్ల నిరంతరం పోరాడే వ్యక్తి మల్లన్న అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కంబాల ముసలయ్య, కిషన్‌నాయక్, సంపత్, సుమన్, శ్రీనివాస్, శ్రీను, బిరెడ్డి శ్రీను, రవికుమార్, భాస్కర్‌రెడ్డి, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## వార్డు ఆఫిసర్‌ల యూనియన్ కమిటీ ఏకగ్రీవ ఎన్నిక

మరిపెడ,మే24,ప్రభాతవార్త





మున్సిపాలిటి కార్యాలయంలో శుక్రవారం వార్డు ఆఫిసర్‌ల యూనియన్ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. వార్డు ఆఫిసర్‌ల యూనియన్ అధ్యక్షులుగా గుర్రాల రాములు, ఉపాధ్యక్షునిగా వేల్పుల వెంకటనారాయణ, ప్రధాన కార్యదర్శిగా బొడ మంగిలాల్, కోశాధికారిగా రాధికలను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా రాములు మాట్లాడుతూ అపరిష్కృతంగా ఉన్న వార్డు ఆఫిసర్‌ల సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్యలను పరిష్కరించేందుకు నా వంతు కృషిచేస్తానన్నారు. అనంతరం మున్సిపాలిటి సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు.

# బిజేపితోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యం



నెల్లికుదురు, మే 24, ప్రభాతవార్త


తెలంగాణలో అభివృద్ధి బిజేపి పార్టీతోనే సాధ్యమౌతుందని,ఈ క్రమంలో ఖమ్మం.. వరంగల్.. నల్గొండ ఎమ్మెల్సీ బిజేపి అభ్యర్ధి గుజ్జుల ప్రేమేందర్‌రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటును వేసి పట్టభద్రులు గెలిపించాల్సిన అసరం ఉందని బిజేపి పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు వెల్కాచి నాగయ్యశాస్త్రి అన్నారు.

శుక్రవారం మండల కేంద్రంలోని పట్టభద్రులను ప్రసన్ననం చేసుకుంటూ బిజేపి ప్రభుత్వం ప్రధాని నరేంద్రమోడీ నేతృత్వంలో చేపడుతున్న సంక్షేమ పథకాలు,అభివృద్ధి ఇలా పలు అంశాలపై వివరిస్తూ ఎమ్మెల్సీ అభ్యర్ధిగా ప్రేమేందర్‌రెడ్డికి పట్టభద్రులు మద్దతు తెలిపి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని విస్తృత ప్రచారం చేశారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు వద్ది భవాణి ప్రసాద్,కస్తూరి శంకర్,మహిళా మండలి అధ్యక్షురాలు కొత్త రజితారెడ్డి,కస్తూరి మురళి,కొప్పు లక్ష్మన్‌లతోపాటు పలువురు పాల్గొన్నారు.

**నర్సింహులపేటలో......**

**నర్సింహులపేట :** ఖమ్మం..వరంగల్..నల్గొండ ఎమ్మెల్సీ బిజేపి అభ్యర్ధి గుజ్జుల ప్రేమేందర్‌రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటును వేసి పట్టభద్రులు గెలిపించాలని బిజేపి రాష్ట్ర నాయకులు అన్నవజ్జల సూర్యప్రకాష్ అన్నారు.శుక్రవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరులతో మాట్లాడుతూ...రాష్ట్రంలో బిఆర్ఎస్,కాంగ్రేస్ పార్టీల మాయమాటలు నమ్మవద్దని,ప్రధాని నరేంద్రమోడీ నేతృత్వంలో భారతదేశం అన్ని రంగాల్లో దూసుకుపోతుందని,పట్టభద్రులు బిజేపికి ఓటు వేసి గెలిపించాలని కోరారు.

# మల్లన్న గెలుపును ఎవ్వరు ఆపలేరు



నర్సింహులపేట, మే 24, ప్రభాతవార్త

ఖమ్మం..వరంగల్,,నల్గొండ ఎమ్మెల్సీ అభ్యర్ధిగా కాంగ్రేస్ పార్టీతోపాటు వామపక్షాలు బలపర్చిన తీన్మార్ మల్లన్నను ఎవ్వరు ఆపలేరని జిల్లా కాంగ్రేస్ ప్రధాన కార్యదర్శి బొబ్బ సోమిరెడ్డి అన్నారు.శుక్రవారం మండలంలోని ఉమ్మడి పెద్దనాగారం గ్రామపంచాయతీ పరిధిలోని పెద్దనాగారం,పెద్దనాగారం స్టేజీ,వస్త్రాం తండ,గోపతండాలలో ఎమ్మెల్సీ అభ్యర్ధి తీన్మార్ మల్లన్నకు మొదటి ప్రాధాన్యత ఓటువేసి వేసి గెలిపించాలని కోరుతూ విస్తృత ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రేస్ నాయకులు వెంకట్‌రెడ్డి, వెంకన్న, నరేష్, అనీల్ కుమార్, రాజేందర్, దేవిలాల్, వీరునాయక్ తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ ఇసుక రవాణా చేస్తే కఠిన చర్యలు



చిన్నగూడూరు,మే 24,ప్రభాతవార్త

మండలకేంద్రం నుండి ఆకేరు వాగు నుండి అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న రెండు ట్రాక్టర్‌లను శుక్రవారం తెల్లవారుజామున పట్టుకోవడం జరిగిందని ఎస్సై ఘూన్సీ తెలిపారు. బాధితులపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ఎవరైనా అక్రమంగా ఇసుక రవాణా చేస్తే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.

# ప్రశ్నించే గొంతుక తీన్మార్ మల్లన్నను గెలిపించండి

బూర్గంపహాడ్ ప్రభాతవార్త:



పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి గెలుపే లక్ష్యంగా మొదటి ప్రాధాన్యత ఓటు ప్రశ్నించే గొంతుక తీన్మార్ మల్లన్నకు వేసి అత్యధిక మెజారిటీ అందించాలని శుక్రవారం స్థానికంగా ఎన్నికల ప్రచారానికి బూర్గంపహాడ్ కాంగ్రెస్ శ్రేణులు శ్రీకారం చుట్టారు. టౌన్ ప్రెసిడెంట్ మందా నాగరాజు, ప్రముఖ న్యాయవాది, కాంగ్రెస్ సీనియర్ నాయకులు భజన సతీష్ కుమార్, దేగల ధర్మయ్య, దుద్దుకూరి రమేష్, చిర్రా నాని, చుంద్రు బాలకృష్ణ, దుద్దుకూరి రామకృష్ణ, గొల్లపూడి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# నూతన ఎంపిపిగా ఎర్ర సబిత



పెద్దవంగర,మే 24,ప్రభాతవార్త

మండల నూతన ప్రజాపరిషత్ అధ్యక్షురాలిగా ఎర్ర సబిత బాధ్యతలు స్వీకరించారు. శుక్రవారం మండల పరిషత్ కార్యాలయంలో తొర్రూరు ఆర్డివో నర్సింహరావు సమక్షంలో జరిగిన సమావేశంలో ఎంపిటిసి సభ్యులు నూతన ఎంపిపిగా సబితను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తనను మండల పరిషత్ అధ్యక్షురాలిగా ఎన్నుకున్నందుకు ప్రతి ఒక్కరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. నాకు అప్పగించిన ఈ బాధ్యతను సక్రమంగా నిర్వహిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి సభ్యులు బొమ్మరబోయిన కల్పన, బానోత్ రవీందర్, ఈరెంటి అనురాధ, మెట్టు సౌజన్య, బానోత్ విజయ, ఎంపిడివో వేణుమాధవ్, ఎమ్మార్వో మహేందర్, ఎంపిఓ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# మా గ్రామానికి మంచినీటి సమస్య తీర్చండి

## -అడవిరామవరం గ్రామస్తుల మొర

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

దుమ్ముగూడెం మండల పరిధిలోని అడవిరామవరం గ్రామంలో నెలకొని ఉన్న మంచినీటి సమస్యను అధికారులు పరిష్కరించాలని సీపీఐ (ఎం.ఎల్) మాస్‌లైన్ అనుబంధ సంఘం అఖిల భారత ప్రగతిశీల రైతు సంఘం డివిజన్ అధ్యక్షుడు సున్నం వీరభద్రం అధికారులను డిమాండ్ చేశారు. అడవిరామవరం గ్రామంలో మిషన్ భగీరథ ఓవర్ హెడ్ ట్యాంకు వద్ద గ్రామస్తులతో సమావేశం అయ్యి మాట్లాడుతూ .. గత రెండు సంవత్సరాలుగా మిషన్ భగీరథ నీళ్ళు గ్రామస్తులకు అందడం లేదని, ఎన్ని సార్లు అధికారులకు విన్నవించుకున్న సమస్య సమస్యగానే ఉందని ఆయన దుయ్యబట్టారు. నిరూపయోగంగా ఉన్న పైపులైన్‌లు తప్ప అందులో మంచినీరు రావడం లేదని, ఇంకెన్నాళ్ళు ఈ గ్రామస్తులు మంచినీటి ఎద్దడిని ఎదుర్కోవాలని గ్రామస్తులు ప్రశ్నించారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి అడవిరామవరం గ్రామస్తులకు మిషన్ భగీరథ ద్వారా త్రాగునీరు అందించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు నూపా అర్జున్, నారాయణ, కళ్ళూరి శంకర్, బాబురావు, సాయన్న తదితరులు పాల్గొన్నారు.




# తొర్రూరు వార్త

# 3గంటల పాటు విద్యుత్ అంతరాయం : ఏఈ

దంతాలపల్లి, మే 24, ప్రభాతవార్త

మండలంలోని పెద్దముప్పారం విద్యుత్ సబ్‌స్టేషన్ 11కేవి పరిధిలో 3గంటల పాటు విద్యుత్ సరఫరాకు విద్యుత్ అంతరాయం కలుగనున్నట్లు విద్యుత్ ఏఈ ప్రవీణ్ తెలిపారు.ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ....సబ్‌స్టేషన్ పరిధిలోని గ్రామాల్లో సరఫరా అవుతున్న విద్యుత్‌లైన్ల కింద అక్కడక్కడ లైన్లకు తాకుతున్నట్టి చెట్లను కటింగ్ చేయడానికి గాను ఉదయం 9గంటల నుండి మధ్యాహ్నం 12గంటల వరకు 3గంటలపాటు విద్యుత్ నిలిపివేస్తున్నందున విద్యుత్ వినియోగదారులు గమనించి సహకరించాల్సిందిగా కోరారు.

# విత్తన కొనుగోలులో జాగ్రత్తలు పాటించాలి



నర్సింహులపేట, మే 24, ప్రభాతవార్త

రైతులు విత్తనాలను కొనుగోలు చేసుకునేటప్పుడు లైసెన్సు పొందిన విత్తన డీలర్‌నుండి మాత్రమే విత్తనాలను కొనుగోలు చేసుకునే విదంగా తగు జాగ్రత్తలు పాటించాలని జిల్లా వ్యవసాయశాఖ అధికారి అభిమన్యుడు రైతులకు సూచించారు.ఈ మేరకు మండల కేంద్రంతోపాటు మండలంలోని పడమటిగూడెం,గ్యామ తండాల్లో విత్తనాలను కొనుగోలు చేసెటప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి ఏర్పాటు చేసిన అవగాహాణ సదస్సుకు ఆయన మఖ్య అతిధిగా హాజరై రైతులు కొనుగోలు చేసిన విత్తనాలకు రశీదులు తీసుకోవాలని,ప్రభుత్వ ఆమోదం పొందిన విత్తన డీలర్లనుండి మాత్రమే విత్తనాలను కొంనుగోలు చేయాలని పలు సూచనలు అందచేవారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి మంజుఖాన్,ఏఈఓ రామకృష్ణ,రైతులు వీరన్న,లింగన్న పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ ఉప ఎన్నికల్లో సరైన పట్టభద్రున్ని ఎన్నుకోండి

## స్వతంత్ర్య అభ్యర్థి కోడిరెక్క ఉమాశంకర్

పోచమ్మ మైదాన్, మే 23, ప్రభాతవార్త

ఎటువంటి హంగులు, ఆర్భాటాలు లేకుండా ఒక సామాన్య వ్యక్తిగా ఈనెల 27న వరంగల్ -నల్గొండ-ఖమ్మం ఎమ్మెల్సీ ఉప ఎన్నికల్లో స్వతంత్ర్య అభ్యర్థిగా పోటీ చేస్తున్న కె.ఉమాశంకర్ అయిన తనకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని ఆయన వరంగల్ జిల్లా పట్టభద్రులను కోరారు. గురువారం ఉమాశంకర్ వరంగల్ జిల్లా పట్టభద్రులనుద్దేశించి మాట్లాడారు.

తెలంగాణ ముద్దు బిడ్డగా తెలంగాణ ఉద్యమ సమయంలో విద్యార్థి దశలోనే స్వరాష్ట్ర సాధనకు అనేక పోరాటాలు చేశానని అన్నారు. తనను గెలిపిస్తే శాసన మండలిలో ప్రశ్నించే గొంతుకనై పట్టభద్రుల తరుపున నిరుద్యోగులకు అండగా నిలబడతానని, ప్రయివేటు ఉపాధ్యాయుల సంక్షేమానికి పెద్దపీట వేస్తానని అన్నారు. ఇల్లు లేని నిరుపేద అధ్యాపకులకు వసతి కల్పిస్తామన్నారు. అంతేకాకుండా వారికి ఆరోగ్య మిత్ర పేరుతో ఉచిత వైద్యం అందే విధంగా, వారి పిల్లలకు కూడా ప్రవేట్ విద్యా సంస్థల్లో ఉచిత విద్య కోసం కృషి చేస్తానన్నారు. అలాగే ఆరోగ్యం సహకరించక వృత్తి వదిలేసిన అధ్యాపకులకు జీవన భృతి కల్పిస్తామన్నారు ప్రమాదవశాత్తు మరణిస్తే రూ. 5 లక్షలు ప్రభుత్వ సాయం అందేలా కృషి చేయడంతో పాటు నిరుద్యోగ భృతికి రాష్ట్ర ప్రభుత్వంతో పోరాటం చేస్తానని అన్నారు. రాష్ట్రంలోని నిరుద్యోగ యువతకు రెండు లక్షల ఉద్యోగాలు వచ్చేంత వరకు అలుపెరగని పోరాటం చేస్తానన్నారు. ఇవన్నీ సాధించాలన్నా శాసన మండలిలో మన గళం విప్పాలన్నా పట్టభద్రులుగా మీ అమూల్యమైన ఓటును వేసి తనను భారీ మెజార్టీతో గెలిపించాలని ఉమా శంకర్ అభ్యర్థించారు.

# అలరించిన బండ్లుతిరుగుడు వేడుక

### అలరించిన బండ్లుతిరుగుడు వేడుక
### వేడుకలో ప్రభ బండ్ల సందడి
### ఆలయాన్ని సందర్శించిన ఎమ్మెల్యే

*గూడూరు, మే 24, ప్రభాతవార్త*



గూడూరులోని శ్రీ లక్ష్మీనారాయణస్వామి దేవాలయంలో జరుగుతున్న స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా గురువారం నిర్వహించిన బండ్లుతిరుగుడు వేడుక పట్టణవాసులను అలరించింది. ఈనెల 23 రాత్రి స్వామి వారి తిరుకళ్యాణ వేడుక కన్నుల పండుగగా జరగగా ఆనవాయితి ప్రకారం గురువారం బండ్లుతిరుగుడు వేడుక నిర్వహించారు. సాయంత్రం ఆలయం నుండి స్వామివారు అశ్వవాహన సేవపై పట్టణంలోని అంగడి స్థలానికి ఊరేగింపుగా చేరుకోగా సేవను అనుసరించి ఎడ్లబండ్లు, ట్రాక్టర్లు, ఆటోలు, ద్విచక్రవాహనాల్లో భక్తులు తరలివచ్చారు. అంగడి స్థలంలో స్వామివారి సేవను నిలిపి ఉంచగా దాని చుట్టు గోవిందనామస్మరణతో భక్తులు తమ వాహనాలతో ప్రదక్షిణ చేసారు. బండ్లు తిరుగుడు వేడుకలో ప్రభబండ్ల (ట్రాక్టర్లు)ఊరేగింపు సందడి చేసింది. కాంగ్రెస్‌పార్టీ ఆధ్వర్యంలో ట్రాక్టర్‌పై తయారు చేసిన ప్రభతో ఆ పార్టీ శ్రేణులు పెద్దెత్తున ఊరేగింపు నిర్వహించారు. మండల పరిషత్ కార్యాలయం నుండి ప్రభ బండితో



ఊరేగింపు ప్రారంభించి స్వామి వారి ఆలయం వరకు ఆ తర్వాత అంగడి స్థలం వరకు ఊరేగింపు నిర్వహించారు. కుంకుమలు చల్లుకుంటూ డప్పు చప్పుళ్ల మధ్య ఊరేగింపులో నృత్యాలు చేసారు. మానుకోట ఎమ్మెల్యే డాక్టర్ మురళీనాయక్, డిసిసి భరత్‌చందర్‌రెడ్డిలు కూడా ఈ ప్రభబండి ఊరేగింపులో పాల్గొనగా స్థానిక ఆ పార్టీ నాయకులందరూ వారిని అనుసరించారు. ఆలయానికి వెళ్లిన ఎమ్మెల్యే స్వామి వారిని దర్శించుకోగా అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించి శేషవస్త్రాలతో ఎమ్మెల్యేను సన్మానించారు. తీర్థప్రసాదం ఇచ్చి ఆశీర్వచనం అందించారు. ఆలయ చైర్మన్ ఏపూరు శ్యాంసుందర్‌రెడ్డి, శ్రావణ్‌కుమార్‌రెడ్డి సోదరులు ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా ఆలయంలోకి ఆహ్వానించారు. ఇదిలా ఉండగా శివాలయం వెనుక వీధికి చెందిన కార్మిక సోదరుల ఆధ్వర్యంలో కూడా ప్రభబండిని ఏర్పాటు చేసి ఊరేగించారు. బండ్లు తిరుగుడు వేడుక అనంతరం స్వామి వారి సేవను మళ్లీ ఊరేగింపుగా ఆలయానికి చేర్చారు. భక్తులు ఇంటింటికి మంగళహారతులు పట్టి స్వామివారికి మొక్కుకున్నారు. బ్రహ్మోత్సవాల నిత్యపూజల్లో భాగంగా గురువారం హోమం నిర్వహించి అదేరోజు రాత్రి మహాపూర్ణాహుతి, గరుడముద్ద కార్యక్రమాలు నిర్వహించారు. ఇదిలా ఉండగా కాల్సాని శ్రీనివాస్‌రెడ్డి, వేణుమాధవరెడ్డిల ఆధ్వర్యంలో వారి తండ్రి వేంకటేశ్వర్లు జ్ఞాపకార్థం ఆలయ ప్రాంగణంలో గురువారం మధ్యాహ్నం అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు.




## తునికాకు కళ్లాలు పరిశీలించిన డిఎఫ్ఓ

*గూడూరు, మే 24, ప్రభాతవార్త*



గూడూరు మండలంలోని మట్టెవాడ ప్రాంతంలో నిర్వహిస్తున్న తునికాకు సేకరణ కళ్లాలను మహబూబాబాద్ డిఎఫ్ఓ విశాల్ గురువారం సందర్శించారు. ఈ సంవత్సరం గూడూరు అటవీరేంజ్ పరిధిలో ఏర్పాటు చేసిన తునికాకు యూనిట్లలో మట్టెవాడ యూనిట్ ఒకటి కాగా దీని పరిధిలోని ఊట్ల, మట్టెవాడ, కొంగరగిద్ద ప్రాంతాలలో నిర్వహిస్తున్న కళ్లాలను ఆయన గురువారం సందర్శించి తనిఖీ నిర్వహించారు. ఆరబెట్టిన తునికాకు కట్టలను పరిశీలించారు. తునికాకు కట్టల రక్షణకు సంబంధించి అధికారులకు పలు సూచనలు జారీ చేసారు. డిఎఫ్ఓ వెంట గూడూరు ఎఫ్‌డిఓ, ఎఫ్ఆర్వో, సిబ్బంది ఉన్నారు.

## గూడూరులో అంజన్న భక్తుల సందడి

*గూడూరు, మే 24, ప్రభాతవార్త*

గూడూరుకు చెందిన హనుమాన్ భక్త మండలి ఆధ్వర్యంలో గురువారం పట్టణంలో నిర్వహించిన హనుమాన్ శోభాయాత్ర సందడి చేసింది. లక్ష్మీనారాయణస్వామి బ్రహ్మోత్సవాల్లో పాల్గొంటున్న హనుమాన్ దీక్షాస్వాములు ఈ ఉత్సవాలకు అనుబంధంగా గురువారం శోభాయాత్ర నిర్వహించారు. ఆంజనేయస్వామి విగ్రహంతో లక్ష్మీనారాయణస్వామి ఆలయం నుండి ఊరేగింపును ప్రారంభించి ప్రధాన రహదారిపై ఎంపిడిఓ కార్యాలయం వరకు కొనసాగించారు. అంజన్న భక్తి పాటల మధ్య స్వాములు నృత్యాలు చేస్తూ తమ శోభాయాత్రను కొనసాగించారు. ఆంజనేయస్వామికి భక్తులు ఇంటింటికి మంగళహారతులు పట్టారు. గురుస్వాములు మేర్గు మల్లయ్యగౌడ్, బల్సుకూరి సంపత్ ఆధ్వర్యంలో



నిర్వహించిన ఈ శోభాయాత్రను ఆలయ కమిటీ అధ్యక్షుడు రమేష్‌నాయక్ ప్రారంభించారు. ఈ వేడుకలో హనుమాన్ దీక్షాస్వాములందరు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ అభ్యర్థి రవికి ఎంసిపిఐయు మద్దతు

*కేసముద్రం, మే 24, ప్రభాతవార్త*



పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్న అడ్వకేట్ కర్నె రవికి ఎంసిపిఐయు రాష్ట్ర కమిటీ మద్దతు ప్రకటించిందని ఆపార్టీ జిల్లా కార్యదర్శి కంచ వెంకన్న అన్నారు. ఎమ్మెల్సీగా రవిని గెలిపించాలని కేసముద్రం మండలంలో గురువారం ఆయన ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ ఎన్నికల్లో బూర్జువా దోపిడి వర్గ ఆధిపత్య కులాల పార్టీ అభ్యర్థులను ఓడించి బహుజన బిడ్డ, అనునిత్యం బడుగు బలహీన వర్గాలకు సామాజిక, రాజకీయ, ఆర్థిక న్యాయం జరగాలని పనిచేస్తున్న కర్నె రవికి మొదటి ప్రాధాన్యత ఓటును వేయాలని విజ్ఞప్తి చేసారు. ఆయన వెంట ఆ పార్టీ నాయకులు వేల్పుల వెంకన్న, భాస్కర్, శ్రీను, వెంకన్న పాల్గొన్నారు.

# విత్తన వ్యాపారులు ప్రభుత్వ నిబంధనలు పాటించాలి

*గూడూరు, మే 24, ప్రభాతవార్త*

ఖరీఫ్ సీజన్ ప్రారంభం కానున్న తరుణంలో విత్తన వ్యాపారులు ప్రభుత్వ నిబంధనలు పాటిస్తూ తమ వ్యాపారాలను కొనసాగించాలని మానుకోట ఎడిఎ లక్ష్మీనారాయణ ఆదేశించారు. గూడూరులోని రైతు వేదికలో మండలంలోని విత్తన వ్యాపారులతో గురువారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొని పలు సూచనలు చేసారు. ప్రతి వ్యాపారి వ్యవసాయశాఖ జారీ చేసిన వ్యాలీడ్ లైసెన్సులను కలిగి ఉండాలని, స్టాకుబోర్డులు ఏర్పాటు చేయడంతో పాటు స్టాక్ రిజిష్టర్లు ఎప్పటికప్పుడు నిర్వహిస్తూ ఉండాలని ఆదేశించారు. ప్రతి వ్యాపారి రైతువారీ రిజిష్టర్లు కూడా నిర్వహించాలన్నారు. డీలర్ల ద్వారా సేకరించిన విత్తన విక్రయ వివరాలను స్థానిక వ్యవసాయశాఖ అధికారులు జిల్లా అధికారులకు సమర్పించాలని కోరారు. విత్తన వ్యాపారులు ప్రభుత్వ గుర్తింపు పొందిన కంపెనీల విత్తనాలను మాత్రమే విక్రయించాలని ఆదేశించారు. రైతులకు ఎరువులను ఈపాస్ యంత్రాల ద్వారా మాత్రమే విక్రయించాలని కూడా



ఎడిఎ ఈ సందర్భంగా ఆదేశించారు. రైతులు కూడా విత్తనాలను కొనే విషయంలో అప్రమత్తంగా వ్యవహరించాలని, ప్రభుత్వ గుర్తింపు పొందిన కంపెనీలకు చెందిన విత్తనాలను మాత్రమే ఖరీదు చేయాలని సూచించారు. పచ్చిరొట్ట విత్తనాలను కూడా సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ సమావేశంలో మండల వ్యవసాయాధికారి అల్లె రాకేష్, ఎఇఒలు, డీలర్లు పాల్గొన్నారు.

## తీన్మార్ మల్లన్నకు పూర్తి మద్దతు

*పోచమ్మ మైదాన్, మే 24, ప్రభాతవార్త*

ఈనెల 27న జరిగే ఎమ్మెల్సీ ఉప ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ అభ్యర్థి తీన్మార్‌మల్లన్న ప్రచారంలో భాగంగా వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని మండి బజార్ జెండా గద్దె వద్ద శుక్రవారం ప్రత్యేక ప్రార్థనలు చేశారు. స్థానిక ముస్లిం మత పెద్దల ఆశీర్వాదం తీసుకున్నారు. ఈ సందర్భంగా మైనార్టీ నాయకులు పట్టభద్రుల అభ్యర్థి తీన్మార్‌మల్లన్నకు మద్దతుగా నిలిచి భారీ మెజార్టీతో గెలిపిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ చైర్మన్ రియాజ్, 21 వ డివిజన్ నాయకులు మహమ్మద్ అమీర్ పాషా, కాంగ్రెస్ యువ నాయకుడు కొండా, సోషల్ మీడియా పర్వాన్, పర్వాజ్, అద్నాన్, చోటు, సోహైల్, రషీద్ బాయ్, ఆఫ్రోజ్, తదితరులు ఉన్నారు.

## వరంగల్ వ్యవసాయ మార్కెట్‌కు రెండు రోజులు సెలవులు

*పోచమ్మ మైదాన్, మే 24, ప్రభాతవార్త*

వరంగల్ ఎనుమాముల వ్యవసాయ మార్కెట్‌కు 2 రోజుల సెలవులు వచ్చాయి. శనివారం వారాంతపు యార్డు బంద్‌తో పాటు ఆదివారం సాధారణ సెలవు నేపథ్యంలో మార్కెట్ బంద్ ఉందని, రైతులు ఈ విషయాన్ని గమనించి రెండు రోజులు మార్కెట్‌కు సరుకులు తీసుకు రావద్దని అధికారులు తెలిపారు.



# మహిళా శక్తి కుట్టు మిషన్‌కేంద్రాన్ని సందర్శించిన కలెక్టర్

నర్సంపేట, మే 24, ప్రభాతవార్త

మండలంలోని మహేశ్వరం గ్రామంలో గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ ఆధ్వర్యంలో మహిళా శక్తి కుట్టు మిషనన కేంద్రాన్ని కలెక్టర్ ప్రావీణ్య శుక్రవారం సందర్శించారు. ఈ సెంటర్ కింద ఉన్న గ్రామాల స్కూల్స్ వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఎంత మంది యూనిఫామ్స్ కుట్టుచున్నారని వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఒకొక్క సభ్యురాలు రోజుకు ఐదు డ్రెస్సులు కుట్టుచున్నామని చెప్పారు. కలెక్టర్ వివరాలు మహిళలను అడగగా మహిళలు ఈ సెంటర్ క్రింద ఉన్న స్కూళ్లలో మొత్తం 95మంది అమ్మాయిలు, 106 మంది అబ్బాయిలు మొత్తం 201 మంది విద్యార్థులు ఉన్నారని తెలిపారు. ఇప్పుడు ఒక్కొక్కరికి ఒక్క జత ఇస్తాము తర్వాత రెండో ఫేజ్‌లో క్లాత్ వచ్చిన తర్వాత మళ్లీ రెండో జత ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. స్టిచ్చింగ్ నీట్‌గా ఉండాలని మళ్లీ మీకు అంగన్వాడీ పిల్లల డ్రెస్సులు కూడా ప్రభుత్వం ఇస్తుందని డీఆర్‌డీవో చెప్పారు. స్కూల్ పిల్లలవి ఒక్క జతకు రూపాయలు 75 ఇవ్వటం జరుగుతుందని చెప్పారు. మహేశ్వరంలో హేమ్లతండా, రంగంపల్లి విద్యార్థిని విద్యార్థులకు స్కూళ్ళ, యూనిఫామ్స్ పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ట్రైనింగ్ ఐఏఎస్ దొంతుల రేవంత్‌చంద్ర, సెర్ప్ డీఆర్డీవో కౌసల్యాదేవి, అడిషనల్ డీఆర్‌డీవో రేణుకాదేవి, ఎంపిడివో, ఎంఇవో, ఎంఎన్‌వో, డీపీఎం దయాకర్, ఏపీఎం కే.మహేందర్, వీవో అధ్యక్షులు, యూనిఫామ్స్ స్టిచ్చింగ్ చేసే మహిళలు వీవోఏలు తదితరులు పాల్గొన్నారు.



# ప్రతి గింజను కొనుగోలు చేస్తాం

**-ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలి**

**-కలెక్టర్ ప్రావీణ్య**

ఖానాపురం, మే 24, ప్రభాతవార్త

రైతులు ఎవరు అధైర్యపడొద్దని మార్కెట్‌కు వచ్చిన ధాన్యాన్ని మొత్తం కొనుగోలు చేస్తామని జిల్లా కలెక్టర్ ప్రావీణ్య అన్నారు. మండలంలోని ఐనపల్లి, మార్కెట్ యార్డులో పిఎసిఎస్, ఐకేపీల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాలను శుక్రవారం కలెక్టర్ ప్రావీణ్య పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఇప్పటి వరకు 50 శాతం ధాన్యం కొనుగోలు ప్రక్రియ పూర్తయిందని వర్షాలు సమీపిస్తున్నందున అధికారులు ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని అన్నారు. రైతులు ఎవరు అధైర్య పడోద్దని అన్నారు. అధికారులు రైతులకు ఇబ్బంది కలగకుండా కాంటాలను నిర్వహించి మిల్లులకు తరలించాలని అన్నారు. ప్రతి కొనుగోలు కేంద్రాల్లో తార్పలిన్ కవర్లు అందుబాటులో ఉంచాలని అన్నారు. గ్రేడ్ రకాల ధాన్యాలలో రైతులను మిల్లర్లు మోసం చేస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. అనంతరం రైతులతో కొనుగోలు విషయాల్లో అధికారులు ఇబ్బందులు కలుగజేస్తే తమ దృష్టికి తీసుకు రావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ ఐఏఎస్ రేవంత్‌చంద్ర, డిఆర్‌డివో కౌసల్యాదేవి, జిల్లా పౌర సరఫరాల అధికారి శివప్రసాద్‌రెడ్డి, సివిల్ సప్లైస్ జిల్లా మేనేజర్ సంధ్యారాణి, జిల్లా కోఆపరేటివ్ అధికారి సంజీవరెడ్డి, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రతి ప్రభుత్వ పాఠశాలలో మరుగు దొడ్లు నిర్మించాలి

**-జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా**

**-ప్రధానోపాధ్యాయులకు మన పాఠశాలను బాగు చేసుకుంటున్నామన్న ఓనర్ షిప్ ఉండాలి...**

ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి

జూన్ 10వ తేది వరకు అన్ని పనులు పూర్తి చేయాలి.. ప్రతి ప్రభుత్వ పాఠశాలలో మరుగుదొడ్లు ఉండాలని జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా అన్నారు. శుక్రవారం సమీకృత కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో అమ్మ ఆదర్శ పాఠశాలలలో కొనసాగుతున్న పనుల పురోగతిపై విద్యా, మండల ప్రత్యేక అధికారులు, ఎంపిడివోలు, ఎంఈఓలు, పంచాయితీ రాజ్, ఆర్‌డబ్లూఎస్ ఇంజనీరింగ్ అధికారులు ఏపిఎంలతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి ప్రభుత్వ పాఠశాలలో మరుగుదొడ్లు ఖచ్చితంగా ఉండాలని అధికారులను ఆదేశించారు. అమ్మ ఆదర్శ పాఠశాలల ద్వారా ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతుల కల్పన, త్రాగు నీరు, విద్యుత్ సరఫరా, కిటికీలు, తలుపులు మరమ్మత్తులు చేయించడం జరుగుతుందన్నారు. జిల్లా వ్యాప్తంగా 420 పాఠశాలలో మౌలిక వసతుల కల్పన పనులు చేపట్టడం జరుగుతుందని వాటి కోసం ఇప్పటి వరకు సుమారు 14 కోట్ల రూపాయల నిధులు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. జూన్ 12న పాఠశాలలు పునఃప్రారంభం సమయానికి చేపట్టిన అన్ని మరమ్మత్తు పనులను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. కొన్ని పాఠశాలలో మన ఊరు మన బడి పథకం ద్వారా బాగు చేయడం జరిగిందని, మన ఊరు మన బడి పథకం ద్వారా ఇంకా అక్కడక్కడ పెండింగ్ లో ఉన్న పనులు పూర్తి చేసేందుకు అంచనాలు అందించాలని వెంటనే వాటికి సంబందించిన నిధులు విడుదల చేయడం జరుగుతుందని అన్నారు. అసంపూర్తిగా ఉన్న పనులను పూర్తి చేయాలని పేర్కొన్నారు. ప్రతి ప్రభుత్వ పాఠశాలలో మరుగుదొడ్లు తప్పనిసరిగా ఉండే విధంగా చర్యలు చేపట్టాలని పాఠశాలలో చదివే విద్యార్థులను బట్టి అవసరమైనన్ని మరుగుదొడ్లు నిర్మాణానికి ప్రతి పాదనలు అందిస్తే ఉపాధి హామీ పథకం నిధుల ద్వారా వాటిని పూర్తి చేయిస్తామని తెలిపారు. పాఠశాలలో మౌలిక వసతులు బాగైనట్లైతే విద్యార్థుల హాజరు సంఖ్య పెరిగే అవకాశం ఉందన్నారు. ప్రతి పాఠశాలలో పనులు పూర్తి అయిన తరువాత వైట్ వాష్ వేసి అదనంగా తయారు చేయాలని అన్నారు. పాఠశాలలో మరమ్మత్తులు చేసే ముందు ఒక ఫోటో, పనులు జరుగుతున్నప్పుడు, పనులు పూర్తయిన తర్వాత మరొక ఫోటో ను తీసి భద్రపరచాలని తెలిపారు. ప్రతి పాఠశాలలో మిషన్ భగీరథ నీటి కనెక్షన్ ఏర్పాటు కొరకు మూడు రోజులలో ప్రతిపాదనలు అందించాలని ఆర్.డబ్ల్యూ.ఎస్ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. అమ్మ ఆదర్శ పాఠశాలల్లో జరిగిన పనులకు నిధులు చెల్లింపు వివరాలను లెక్క పక్కాగా ఉండే విధంగా ఎప్పటికప్పుడు రిజిస్టర్‌లో నమోదులో చేయాలని అన్నారు. ప్రతి రోజు జరుగుతున్న పనుల వివరాలను, మటీరియల్ ఖర్చులు, లేబర్, ఇతరత్రా ఖర్చులు రిజిష్టర్ లో నమోదు చేయాలని, అంతే కాకుండా పనులు పూర్తి అయిన తరువాత లెబర్ ఖర్చులు, మెటీరియల్ ఖర్చులు చెక్కు ద్వారా అందించాలని అన్నారు. జిల్లా, మండల స్థాయిలో ఏర్పాటు చేసిన అమ్మ ఆదర్శ పాఠశాలల పర్యవేక్షణ చేయాలని తెలిపారు. పనులకు కమిటీ సభ్యులు తీర్మానం చేసి సంతకాలు తీసుకోవాలి అని సూచించారు. ఎంపిడివో లు క్షేత్రస్థాయిలో పాఠశాలలను తనిఖీ చేయాలని మరుగుదొడ్లు లేని పాఠశాలల్లో నిర్మాణానికి అనుమతులు తీసుకోవాలని ఆదేశించారు. జిల్లాలో ఉన్న కేజీవిబి, మోడల్ స్కూల్ లలో కావలసిన మౌలిక వసతుల కల్పన కోసం పంచాయితీ రాజ్ ఇంజనీరింగ్ అధికారులు క్షేత్ర స్థాయిలో పరిశీలించి అంచనాలు తయారు చేసి అందిస్తే నిధులు మంజూరు చేస్తామని కలెక్టర్ పేర్కొన్నారు. ప్రతి ఒక్కరు తాము పాఠశాలల కు వెళ్తే మంచిగా చదువుకోడానికి ఏ విధమైన సౌకర్యాలు ఉంటే బావుంటాయో అన్న ఆలోచనతో పాఠశాలలు బాగు చేయాలని ఆయన సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, డిఈఓ. రామ్ కుమార్, డిఆర్‌డిఓ నరేష్, డిపిఓ నారాయణరావు, ఆర్‌డబ్ల్యూఎస్ నిర్మల, అన్ని మండలాల ప్రత్యేక అధికారులు, ఎంపిడివోలు, ఎంపివోలు తదితరులు పాల్గొన్నారు.



## పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

**-ప్రతి శుక్రవారం డ్రైడే విధానం పాటించాలి**

**-డియంహెచ్‌వో కళావతిబాయి**

మహబూబాబాద్,మే24,ప్రభాతవార్త



జిల్లాలోని ప్రతి ఆరోగ్యకేంద్రం పరిధిలో ప్రతి శుక్రవారం డ్రైడే విధానాన్ని తప్పకుండా నిర్వహించి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని జిల్లా వైద్యఆరోగ్యశాఖ అధికారి కళావతిబాయి అన్నారు. శుక్రవారం మండలంలోని మల్యాల గ్రామంలో డ్రైడే విధానంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రాథమిక ఆరోగ్యకేంద్రం పరిధిలోని ఆశా కార్యకర్తలు, వైద్య సిబ్బంది డ్రైడేలో భాగంగా గుంతలను పూడ్చివేయాలని, నీరు నిల్వ ఉన్న కుంటలలో ఆయిల్‌బాల్స్ వేయాలని, కొబ్బరిబొండాలు, పాడైపోయిన టైర్లు చుట్టుప్రక్కల ఉంచకుండా చర్యలు తీసుకోవాలన్నారు. జర్వంతో బాధపడుతున్న వారి రక్త నమూనా సేకరించి పరీక్షలు చేయాలన్నారు. వార్షాకాలంలో అంటువ్యాధులు ప్రభలకుండా చూసుకో వాలన్నారు. సిజేరియన్ కాన్పులు తగ్గింపుటకై వైద్యఆరోగ్య సిబ్బంది తల్లుల సమావేశంలో అవగాహన కల్పించాలన్నారు. మాతృమరణాలు, శిశు మరణాలు జరుగకుండా చూడాలని, ఆరోగ్యకేంద్ర పరిధిలో జరుగుతున్న గర్భ స్రావాలపై నిఘా ఉంచాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ సుధీర్‌కుమార్, జిల్లా ఉప మాస్‌మీడియా అధికారి కొప్పు ప్రసాద్, ఎంపిహెచ్‌ఈవో తోట శ్రీనివాస్, స్టాఫ్ నర్సులు, ఆరోగ్యకార్యకర్త, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## పట్టభద్రుల తమ ఓటు హక్కును పరిశీలించుకోవాలి

**- జిల్లా కలెక్టర్, ఎన్నికల అధికారిని పి. ప్రావీణ్య**

వరంగల్ కలెక్టరేట్, మే 24, ప్రభాతవార్త :



ఖమ్మం - నల్లగొండ - వరంగల్ ఉమ్మడి జిల్లాల శాసనమండలి ఉప ఎన్నికల్లో ఓటు హక్కు నమోదు చేసు కున్న పట్ట భద్రుల తమ ఓటు హక్కును పరిశీలించుకోవాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారిని పి. ప్రావీణ్య శుక్రవారం ప్రకటనలో తెలిపారు. జిల్లాలో నమోదు చేసుకున్న పట్టభద్రుల ఓటు స్లిప్స్ అందించడం జరిగినదని, ఓటరు స్లిప్ అందని పట్టభద్రులు హెచ్‌టిటిపిఎస్:// సీఈవోతెలంగాణ.ఎన్ఐసి.ఇన్ వెబ్‌సైట్‌లో తమ ఓటును పరిశీలించుకోవాలని ఆమె సూచించారు. ఈ వెబ్‌సైట్‌లో పోలింగ్ కేంద్రం తదితర వివరాలు అందుబాటులో ఉన్నాయని కలెక్టర్ పేర్కొన్నారు.

### తాగునీటి వసతుల

# పనులు పూర్తి చేయాలి

**- జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ భాషా**

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :

పాఠశాలలో చేపట్టిన తాగునీటి వసతుల పనులు అమ్మ ఆదర్శ పాఠశాల క్రింద త్వరితగతిన పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ భాషా అధికారులను ఆదేశించారు. శుక్రవారం జనగామ మండలం పెంబర్తిలోని పాఠశాలలో తాగునీటి సౌకర్యానికి నిర్మించిన అసంపూర్తిగా నిలిచిన పనులను స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్‌తో కలిసి కలెక్టర్ పరిశీలించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పాఠశాలల్లో విద్యార్థుల మౌలిక వసతుల కల్పనకొరకు చేపడుతున్న పనులు నాణ్యతతో చేపట్టాలన్నారు. కలెక్టర్ వెంట డీఆర్‌డీవో మొగులప్ప, ఎంపీడీఓ సంపత్ తదితరులు పాల్గొన్నారు.

